Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



తిరుపతి TIRUPATHI | సంపుటి : 02 | సంచిక : 80 | బుధవారం | నవంబర్ 4, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 02 | Issue No : 80 | Wednesday | 4 November 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

» అమెరికాలో మొదలైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ » అమెరికాలో కీలకమైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ ప్రారంభం » ప్రతినిధుల సభలోని 435, సెనెట్‌లోని 35 స్థానాలకు ఓటింగ్ » అధ్యక్షుడు ట్రంప్ రెండేళ్ల పాలనకు ప్రజా తీర్పుగా భావిస్తున్న ఎన్నికలు » గెలిస్తే ట్రంప్ నిర్ణయాలను అడ్డుకుంటామంటున్న డెమోక్రాట్లు » భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం నుంచి ఫలితాల వెల్లడి

ట్రంప్‌కు అగ్నిపరీక్ష..

న్యూయార్క్: అమెరికా రాజకీయ భవిష్యత్తును నిర్దేశించనున్న కీలకమైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (రిపబ్లికన్ పార్టీ) రెండేళ్ల పాలనకు ప్రజా తీర్పుగా భావిస్తున్న ఈ ఎన్నికల ప్రక్రియ మంగళవారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) మొదలైంది.

2 పేజీలో..



పలు జిల్లాల్లో భారీ వర్షాలు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: మురసు తుపాను ప్రభావంతో రానున్న 3 గం టల్లో పలు జిల్లా ల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. పోలవరం, కాకినాడ, ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు, మన్యం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కోనసీమ, ఏలూరు, నెల్లూరు, కడప, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రభార్ జైన్ తెలిపారు.

2 పేజీలో..





రాష్ట్రాల ఎస్‌అండ్‌టీ స్కోర్‌బోర్డులో ఇన్నోవేషన్ సూచికలు

2 పేజీలో..

» గ్లోబల్, ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్‌లకు చోటివ్వాలి

» ఆర్‌అండ్‌డీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినన్ని నిధులు కేటాయించాలి

» డాక్టర్ హెచ్. పురుషోత్తం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాష్ట్రాల్లో సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణల రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఇండియా సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్‌అండ్‌టీ) స్కోర్‌బోర్డులో గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జీఐఐ), ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ పనితీరు సూచికలను చేర్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ హెచ్. పురుషోత్తం సూచించారు.

ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేశాం

తుఫాన్ల సహాయక చర్యల్లో టీమ్ స్పిరిట్‌తో పనిచేశాం


» దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను 4-5 రోజుల్లోనే గాడిన పెట్టాం » తుఫాన్లు...కరవుపై ఒకేసారి కేంద్ర బృందాలు ఏపీలో పర్యటిస్తున్నాయి » ప్రకృతి విపత్తులను తట్టుకునేలా శాశ్వత పరిష్కారాలపై అధ్యయనం » అర్నబ్, మురసు తుఫాన్ల సహాయక చర్యలపై ఆర్టీజీఎస్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : వరుసగా విరుచుకుపడిన అర్నబ్, మురసు తుఫాన్లలో ప్రాణనష్టాన్ని నివారిస్తూ, ఆస్తినష్టాన్ని సాధ్యమైనంతగా తగ్గించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం సీఎం చంద్రబాబు సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. వరుస తుఫాన్లపై ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన చర్యలను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... తుఫాన్ల సమయంలో ప్రభుత్వంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది రాత్రిపగలు అలుపు లేకుండా పనిచేశారని ప్రశంసించారు. ముఖ్యంగా ప్రభావిత జిల్లాల కలెక్టర్లు టీమ్ లీడర్లుగా వ్యవహరించి సహాయక చర్యలను సమర్థంగా సమన్వయం చేశారని కొనియాడారు.

ముఖ్యమంత్రి మొదలుకుని స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామ సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ టీమ్ స్పిరిట్‌తో పనిచేశారని పేర్కొన్నారు. అధికార యంత్రాంగం, ప్రజల సహకారంతోనే సహాయక చర్యలను సమర్థంగా నిర్వహించగలిగామని సీఎం చెప్పారు. ప్రజల ప్రాణాలను కాపాడటం, ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను త్వరగా పునరుద్ధరించడమే లక్ష్యంగా అందరం సమష్టిగా కృషి చేశామని తెలిపారు. విపత్తు సమయంలో ప్రజల కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. విపత్తు నిర్వహణలో రక్షణ, సహాయక చర్యలు, పునరావాసం అనే మూడు అంశాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చామని చెప్పారు. తుఫాన్ల గమనాన్ని, గాలుల వేగాన్ని, వర్షపాత అంచనాలను నిరంతరం విశ్లేషిస్తూ ముందస్తు ప్రణాళికతో వ్యవహరించామని వెల్లడించారు. ?

ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయి యంత్రాంగానికి ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని చేరవేశామని, అవేర్ వ్యవస్థ ద్వారా అందిన డేటాను విశ్లేషించి నిర్ణయాలు తీసుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. గాలుల వేగం, వర్షపాతం, వరద నిర్వహణ, నీటి మళ్లింపు తదితర అంశాలపై చేసిన అంచనాలు క్షేత్రస్థాయి వాస్తవాలతో

2 లో





అరాచక రాజకీయాలకు ప్రజలు మరోసారి బుద్ధి చెప్పారు


» పురపాలక ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టి.. కూటమి పాలనకు ప్రజల జైకొట్టిన ఓటర్లు » పులివెందులలో సైతం జగన్ కోటను బద్దలు కొట్టి కూటమికి మద్దతు పలికిన ప్రజలు » ఎన్నికల ఫలితాలతోనైనా జగన్ తన తీరు మార్చుకోవాలి: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,మదనపల్లి : మదనపల్లె మున్సిపల్ చైర్మన్‌గా కూటమి బలపరిచిన టీడీపీ అభ్యర్థి గుండ్లపల్లి శ్రీరామ్ కుమార్ (చినబాబు) ఘన విజయం సాధించిన సందర్భంగా మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజయం ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. మదనపల్లె కౌంటింగ్ కేంద్రంలో శ్రీరామ్ కుమార్‌తో పాటు కూటమి తరపున విజయం సాధించిన కౌన్సిలర్లను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ప్రజల తీర్పు ముందు జగన్ అహంకారం మరోసారి తలవంచక తప్పలేదని వ్యాఖ్యానించారు. పురపాలక ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి, అభివృద్ధి పాలనకు లభించిన మద్దతుకు నిదర్శనమన్నారు. మాటలతో మభ్యపెట్టే రాజకీయాలకు, అరాచకాలకు ప్రజలు కాలం చెల్లిందని స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు.అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను ఇబ్బందులకు గురిచేసి, ప్రతిపక్షంలోకి వచ్చాక ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం వైసీపీ నేతల ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

- మిగతా 2లో..

కూటమి సుపరిపాలనకు ప్రజలు అండగా నిలిచారు

పట్టణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై సీఎం చంద్రబాబు స్పందన



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: కూటమి ప్రభుత్వం అందిస్తోన్న సుపరిపాలనకు స్థానిక ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పు ద్వారా మద్దతు తెలిపారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానిక ఎన్నికల ఫలితాలపై ఈ మేరకు మీడియా సమావేశంలో స్పందించారు. అనునిత్యం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తించే ప్రజలు కూటమికి అండగా నిలిచారని పేర్కొన్నారు.

2 పేజీలో..

మానవ హక్కుల కోసం పరితపించిన వ్యక్తి జస్టిస్ చంద్రయ్య

చీఫ్ జస్టిస్ లీసాగిల్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : మానవ హక్కుల కోసం పరితపించిన వ్యక్తి జస్టిస్ జి.చంద్రయ్య అని ఏపి హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ అన్నారు.జస్టిస్ జి.చంద్రయ్య సంతాప సభ మంగళవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో నిర్వహించారు.

2 పేజీలో..



రానున్న రెండు, మూడు రోజులు అత్యంత కీలకం

» పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి » గ్రామాల్లో చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి » వర్షాలు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ సరఫరాను తక్షణం పునరుద్ధరించాలి » గ్రామాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి » మురసు తుపాను సహాయక చర్యలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా విభాగాల ఉన్నతాధికారుల సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి :

మురసు తుపాను తీరాన్ని దాటే ప్రక్రియ మరికొన్ని గంటలపాటు కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల రక్షణ, మౌలిక వసతుల పునరుద్ధరణ చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.



ఇప్పటికే తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయని, గుం టూరు వంటి ప్రాంతాల్లో గంటల వ్యవధిలో 30 సెంటీమీ టర్లకు పైగా వర్షపాతం నమోదవడం తుపా ను తీవ్రతను తెలియజేస్తోందన్నారు. ఇలాంటి పరిస్థి తుల్లో క్షేత్రస్థాయి సిబ్బంది సేవలు అత్యంత కీలకమని ఉప ముఖ్యమంత్రివర్యులు స్పష్టం చేశారు. భారీ వర్షాలతో గ్రామీణ ప్రాంతాలకు ముంపు ముప్పు పొంచి ఉందని అప్రమత్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

- మిగతా 2లో..

అన్నదాతలకు అవగాహన కల్పించండి

» అన్నదాతలు ముందుకొచ్చేలా వ్యవసాయ శాఖ చొరవ చూపాలి » ఇన్‌పుట్ సబ్సిడీ - బీమాతో పెట్టుబడికి రక్షణ » అధికారులతో టెలికాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: భవిష్యత్ లో ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఏ ఒక్క రైతు, కౌలుదారు నష్టపోకుండా బీమా రక్షణ కవచంలా నిలిచేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. పంటల బీమాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్గదర్శకాలు అందించాలన్నారు. పంటల బీమాపై వ్యవసాయ శాఖ అధికారులతో సచివాలయం నుంచి మంగళవారం ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.



- మిగతా 4లో..

ప్రజాభూమి
బుధవారం, నవంబర్ 4, 2026

ట్రంప్‌కు అగ్నిపరీక్ష..

న్యూయార్క్, న్యూజెర్సీ, వర్జీనియా, కనెక్టికట్ సహా పలు తూర్పు తీర రాష్ట్రాల్లో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు పోలింగ్ మొదలవగా, ఓటు వేసేందుకు ప్రజలు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.ఈ ఎన్నికల్లో ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలతో పాటు, సెనెట్‌లోని 100 స్థానాలకు గాను 35 సీట్లకు పోలింగ్ జరుగుతోంది. వీటితో పాటు 36 రాష్ట్రాల గవర్నర్ పదవులకు కూడా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 21 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రికార్డు స్థాయిలో ఇప్పటికే 5.9 కోట్ల మంది ముందస్తు ఓటింగ్ (జుఖుతీశ్రీఎ ఎశీఅఅస్త్ర) లేదా మెయిల్-ఇన్ బ్యాలెట్ల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఈ ఎన్నికలపై ప్రజల్లో ఉన్న ఆసక్తిని తెలియజేస్తోంది.

అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో, ఆయన పాలనకు ఈ ఎన్నికలను ఒక రెఫరెండంగా పరిగణిస్తున్నారు. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న జీవన వ్యయం, సరిహద్దు భద్రత, అక్రమ వలసలు, వాణిజ్య సుంకాల వంటి అంశాలు ఓటర్లను ప్రధానంగా ప్రభావితం చేస్తున్నాయి. అత్యధిక సర్వేల ప్రకారం ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంచనాలు వెలువడుతున్నాయి.


ప్రస్తుతం కాంగ్రెస్‌లోని రెండు సభల్లో (ప్రతినిధుల సభ, సెనెట్) రిపబ్లికన్లకు స్వల్ప మెజార్టీ ఉంది. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు కనీసం ఒక్క సభలోనైనా ఆధిపత్యం సాధిస్తే, అధ్యక్షుడు ట్రంప్ విధానపరమైన నిర్ణయాలకు, చట్టాల ఆమోదానికి అడ్డంకులు సృష్టించే అవకాశం లభిస్తుంది. అయితే, డెమోక్రాట్లు గెలిస్తే, వారు ప్రతిపాదించే ప్రతి బిల్లును తన వీటో అధికారంతో అడ్డుకుంటానని ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. టెక్సాస్, మిచిగాన్, ఐయోవా వంటి కీలక రాష్ట్రాల్లో సెనెట్ స్థానాలకు తీవ్రమైన పోటీ నెలకొంది.

పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. భారత కాలమానం ప్రకారం బుధవారం (నవంబరు 4) తెల్లవారుజాము 5.30 గంటల నుంచి ప్రాథమిక ఫలితాలు వెలువడనున్నాయి. అయితే, భారీ సంఖ్యలో ఉన్న మెయిల్-ఇన్ బ్యాలెట్ల లెక్కింపు కారణంగా తుది ఫలితాలపై పూర్తి స్పష్టత రావడానికి కొన్ని రోజుల సమయం పట్టవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

అరాచక రాజకీయాలకు ప్రజలు మరోసారి బుద్ధి చెప్పారులి

బెదిరింపులు, దాడులు, రాజకీయ కక్షలతో ప్రజల మనసులను గెలవలేరని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలంటే అభివృద్ధి చేసి చూపించాలని హితవు పలికారు. అరాచక రాజకీయాలకు చిరునామాగా మారిన వైసీపీకి ప్రజలు మరోసారి గట్టి గుణపాఠం చెప్పారని అన్నారు.జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో సైతం కూటమికి ప్రజలు మద్దతు పలకడం వైసీపీ రాజకీయ పరిస్థితికి అద్దం పడుతోందని వ్యాఖ్యానించారు. సొంత ప్రాంతంలోనే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోలేని జగన్, రాష్ట్ర ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఈ ఫలితాలనైనా ఆత్మపరిశీలన చేసుకోవడానికి ఉపయోగించుకోవాలని, ఇప్పటికైనా తన రాజకీయ ధోరణిని మార్చుకోవాలని సూచించారు.ప్రజలకు కావాల్సింది కక్ష సాధింపు రాజకీయాలు కాదని, రోడ్లు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు, సంక్షేమం, సుపరిపాలన అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ఆ పాలనకు ప్రజలు ఎన్నికల ద్వారా తమ మద్దతును తెలియజేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలే తీర్పే అంతిమం, ఆ తీర్పును గౌరవించడం ప్రతిపక్షాల బాధ్యత అని, నిర్మాణాత్మక విమర్శలు చేయాల్సింది పోయి నిరాధార ఆరోపణలు, రాజకీయ విద్వేషాలకు పాల్పడటం సరికాదన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో కూటమికి లభించిన ప్రజా మద్దతు రానున్న పరిషత్, సర్పంచ్ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని, కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. మదనపల్లె చైర్మన్‌గా విజయం సాధించిన గుండ్లపల్లి శ్రీరామ్ కుమార్‌తో పాటు కూటమి తరఫున గెలుపొందిన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

కూటమి సుపరిపాలనకు ప్రజలు అండగా నిలిచారు



కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందనే నమ్మకం, విశ్వాసం ప్రజల్లో ఉందని అందుకే పట్టణ ప్రాంత స్థానిక ఎన్నికల్లో ప్రజల మద్దతు లభించిందని చెప్పారు. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే పాలన సాగిస్తున్నామని స్పష్టం చేశారు. రాజకీయాలా? ప్రజా సమస్యల పరిష్కారమా? అని నిర్ణయించుకోవాల్సి వస్తే తాను సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలకు సేవలందించే క్రమంలో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే వాటిని గుర్తించి సరిదిద్దుకుంటున్నామని, ప్రజలు మెచ్చే పాలన అందించడంతో పాటు వారి ఇబ్బందులను తొలగించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేశామని చంద్రబాబు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులను చేపడుతున్నామని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని అందించామని గుర్తుచేశారు. అమరావతి నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తున్నామని చెప్పారు. గత పాలకులు రోడ్లను ధ్వంసం చేస్తే.. తమ ప్రభుత్వం తిరిగి రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తోందని వివరించారు. రాష్ట్రంలో అన్ని సమస్యలూ పరిష్కారమైపోయాయని తాము చెప్పడం లేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గత పాలకుల నుంచి వారసత్వంగా వచ్చిన అనేక సమస్యలు ఇంకా ఉన్నాయని, వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. రాజకీయ పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రభుత్వం ప్రజలందరికీ సేవలు అందిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. గుడ్ పాలిటిక్స్.. గుడ్ గవర్నెన్స్.. ఇదే తన విధానమని చెప్పారు. ప్రజలకు మంచి చేస్తే.. ప్రజలే తమకు అండగా నిలుస్తారనేది తన నమ్మకం అన్నారు. ఇదే విధంగా కూటమిని ప్రజలు ఆశీర్వదించాలని, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేశాం

పోల్చినప్పుడు 90 శాతం వరకు సరైనవిగా తేలాయని పేర్కొన్నారు. ముంపు గ్రామాలు, తుఫాను ప్రభావిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన సహాయక సిబ్బంది, పరికరాలను అక్కడ మోహరించడంతో సహాయక చర్యలను వేగంగా చేపట్టగలిగామని సీఎం చంద్రబాబు తెలిపారు.

20 రోజులు పట్టే పనిని 4--5 రోజుల్లోనే పూర్తి చేశాం

తుఫాన్ల కారణంగా వివిధ జిల్లాల్లో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టి కేవలం 4--5 రోజుల్లోనే సరఫరాను చాలావరకు పునరుద్ధరించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. సుమారు 31 వేల విద్యుత్ స్తంభాలు కూలిపోగా, 4,095 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, 548 సబ్‌స్టేషన్ల పరిధిలో సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. ఇంత భారీగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పూర్తిస్థాయిలో గాడిలో పెట్టేందుకు సాధారణంగా కనీసం 20 రోజుల సమయం పట్టేదని, అయితే పక్కా ప్రణాళిక, సమన్వయం, సిబ్బంది అంకితభావంతో నాలుగైదు రోజుల్లోనే పునరుద్ధరణ సాధ్యమైందని సీఎం చంద్రబాబు వివరించారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ నిరంతరం పనిచేశారని చెప్పారు. భారీ వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా చెట్లను తొలగిస్తూ, కూలిన స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారని, స్తంభాలు పాతేందుకు పెద్ద సంఖ్యలో డ్రిల్లింగ్ యంత్రాలను వినియోగించామని తెలిపారు. ఆక్వా చెరువుల్లోనూ విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని, వేలాది చెట్లు నేలకొరిగినా సిబ్బంది వర్షంలోనే వాటిని తొలగించి పునరుద్ధరణ పనులు కొనసాగించారని పేర్కొన్నారు. విద్యుత్ సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేసి సరఫరాను త్వరగా పునరుద్ధరించారని ముఖ్యమంత్రి అభినందించారు.

5 వేల మంది గర్భిణుల తరలింపు... 1029 కాన్పులు

తుఫాన్ల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటంతో పాటు, వారికి అవసరమైన నిత్యావసర వస్తువులు, వైద్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన సుమారు 5 వేల మంది గర్భిణులను ముందుగానే గుర్తించి ఆస్పత్రులకు తరలించామని వెల్లడించారు. ఈ వారం రోజుల్లోనే 1,029 మంది గర్భిణులకు ప్రసవాలు జరిగాయని వివరించారు. గర్భిణులు, నవజాత శిశువుల ఆరోగ్య భద్రతకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించామని చెప్పారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్సులు, అత్యవసర మందులు, పాము కాటు నివారణకు అవసరమైన యాంటీ స్నేక్ వెనమ్‌ను అందుబాటులో ఉంచామని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టామని, అంటువ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు



తీసుకోవాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. 17 జిల్లాల్లోని 19,265 రేషన్ దుకాణాల్లో రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందుబాటులో ఉంచినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.

పొరుగు రాష్ట్రాలు, కేంద్రం సహకారం తీసుకున్నాం

విద్యుత్ పునరుద్ధరణతో పాటు ఇతర సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు పొరుగు రాష్ట్రాల సహకారం తీసుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. గతంలో ఒడిశాలో తుఫాను సహాయక చర్యల కోసం మన రాష్ట్రం నుంచి సిబ్బందిని పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో తమిళనాడు, కర్ణాటక ముఖ్యమంత్రులతో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మాట్లాడి అదనపు సిబ్బందిని పంపాలని కోరినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పరిస్థితిని కేంద్రానికి ఎప్పటికప్పుడు వివరించామని, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ మాట్లాడగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని సీఎం చంద్రబాబు తెలిపారు. కేంద్ర బృందాలు రాష్ట్రానికి వచ్చి నష్టాన్ని అంచనా వేశాయని, అర్నబ్ తుఫాను నష్టంపై రూ.4,526 కోట్లతో మధ్యంతర నివేదికను కేంద్రానికి పంపినట్లు చెప్పారు. త్వరలో పూర్తిస్థాయి నివేదికను అందజేస్తామని వెల్లడించారు. అర్నబ్ తుఫాను కారణంగా 3.52 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 23,211 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. మురసు తుఫాను నష్టంపై కూడా ప్రాథమిక అంచనాలు సిద్ధం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

11 టీఎంసీల నీరు రిజర్వాయర్లకు... 25 టీఎంసీలు చెరువుల్లోకి

ఒకవైపు తుఫాన్లు, మరోవైపు ఎల్‌నినో ప్రభావం రాష్ట్రాన్ని ఇబ్బంది పెడుతున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. తుఫాన్ల ద్వారా వచ్చిన నీటిని వృథా కాకుండా భద్రపరిచేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. చెరువులకు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, వచ్చిన నీటిని అవసరమైన ప్రాంతాలకు మళ్లించామని చెప్పారు. ఈ రెండు తుఫాన్ల ద్వారా వచ్చిన నీటిలో 11 టీఎంసీలను రిజర్వాయర్లకు మళ్లించగలిగామని, మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో మరో 25 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. రెండుసార్లు తుఫాన్లు వచ్చినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 28 శాతం లోటు వర్షపాతం ఉందని, ముఖ్యంగా రాయలసీమలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయని తెలిపారు. తీరప్రాంతం తుఫాన్లతో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, రాయలసీమ కరవుతో సతమతం అవుతోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపాలంటే పోలవరం సహా ప్రాధాన్యమున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఏవీఎస్ రెడ్డితో మాన్యువల్ రూపొందించామని, హుద్‌హుద్ తుఫాను సమయంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టక్కర్‌తో విపత్తు నిర్వహణ మాన్యువల్ తయారు చేయించామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. తుఫాన్లపై ఓ మాన్యువల్ ను రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. ఇప్పుడు అర్నబ్ తుఫాను నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం పర్యటిస్తుండగా, ఎల్‌నినో పరిస్థితులను అంచనా వేసేందుకు మరో బృందం క్షేత్రస్థాయిలో పరిశీలనలు జరుపుతోందన్నారు. ఈ బృందాలు పర్యటిస్తున్న సమయంలోనే మురసు తుఫాను ముప్పు రావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందన్నారు. ఒక రాష్ట్రం ఒకేసారి ఇన్ని విపత్తులను ఎదుర్కోవడం ఇదే తొలిసారని, తాను కూడా ఇలాంటి పరిస్థితిని ఎప్పుడూ చూడలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

అధ్యయనం... ప్రత్యామ్నాయం... శాశ్వత పరిష్కారం

తుఫాన్ల సమయంలో ఎదురైన అనుభవాలను సమగ్రంగా విశ్లేషించి భవిష్యత్తులో నష్టాలను తగ్గించే శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈదురుగాలులను తట్టుకునేలా విద్యుత్ స్తంభాల నిర్మాణంలో మార్పులు చేయాలా? లేక ప్రత్యామ్నాయ సాంకేతిక పరిష్కారాలను అనుసరించాలా? అన్నది పరిశీలిస్తున్నామని చెప్పారు. తుఫాన్ల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని పంటల సాగు సీజన్‌లో మార్పులు చేయాలా? ప్రకృతి విపత్తులను తట్టుకోగలిగే ప్రత్యామ్నాయ వంగడాలను ప్రోత్సహించాలా? అన్న అంశాలను వ్యవసాయ నిపుణులతో చర్చిస్తామని తెలిపారు. ఈసారి రైతులందరికీ పంటల బీమా చేయించామని, బీమాతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందుబాటులోకి వస్తే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. తుఫాన్లు సహా ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులు నష్టపోకుండా ఉండేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

మానవ హక్కుల కోసం పరితపించిన వ్యక్తి జస్టిస్ చంద్రయ్య

ముందుగా జస్టిస్ చంద్రయ్య మృతికి సంతాప సూచకంగా ఫుల్ కోర్టు ఒక నిమిషం మౌనం పాటించి ఘన నివాళులు అర్పించింది.జస్టిస్ చంద్రయ్య కుటుంబ సభ్యులకు కోర్టు హాల్లో నిర్వహించే సంతాప సభ కార్యక్రమాన్ని వర్చువల్ గా పాల్గొనేలా అవకాశం కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ మాట్లాడుతూ జస్టిస్ చంద్రయ్య తెలంగాణా రాష్ట్రంలోని అదిలాబాద్ జిల్లాలోని తిమ్మాపూర్ లో జన్మించారన్నారు.నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన ప్రాథమిక,హై స్కూల్ విద్యను తిమ్మాపూర్ తపాలపూర్ లో పూర్తిచేసి అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఇంటర్,డిగ్రీ పూర్తి చేశారని అటుపై ఉస్మానియా యూనివర్సిటీలో లా కోర్సును అభ్యసించారని గుర్తు చేశారు.1980లో హై కోర్టు న్యాయవాదిగా ఎన్రోల్ అయి ఉమ్మడి రాష్ట్ర హై కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా రెండు పర్యాయాలు సేవలు అందించారని తెలిపారు.2005 లో ఉమ్మడి రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తిగా నియామకం అయ్యారన్నారు. పదవీ విరమణ అనంతరం తెలంగాణా రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కు తొలి ఛైర్మన్ గా ఐదు సంవత్సరాలు పనిచేశారని చెప్పారు.జస్టిస్ చంద్రయ్య నెల్సన్ మండేలా అవార్డుతో పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్ నుండి మరో అవార్డు అందుకున్నారన్నారు.పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం జస్టిస్ చంద్రయ్యకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిందని తెలిపారు.జస్టిస్ చంద్రయ్య సామాజిక అసమానతలు,మానవ హక్కుల ఉల్లంఘనల వంటి అంశాలపై అనేక చారిత్రక తీర్పులు వెలువరించారని గుర్తు



చేసుకున్నారు. ఈకార్యక్రమంలో అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,ఏపి అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభునాథ్ జస్టిస్ చంద్రయ్య న్యాయ ప్రస్తానాన్ని స్మరించుకుంటూ ఆయన చూపిన బాట అందరికీ ఆదర్శనీమని కొనియాడారు.

ఇంకా ఈకార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు,రిజిస్ట్రార్లు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ,ఏపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు బాలాజీ,బార్ కౌన్సిల్ ప్రతినిధులు,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రానున్న రెండు, మూడు రోజులు అత్యంత కీలకం

బలహీనంగా ఉన్న చెరువు కట్టలు, కాలువ గట్లను గుర్తించి, వాటిని తక్షణం పటిష్టపరిచేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెరువులకు సమీపంలో నివాసం ఉంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. మురసు తుపాను నేపథ్యంలో మంగళవారం సాయంత్రం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సహాయక చర్యలపై సమీక్షించారు. వర్షాలు తగ్గే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనంతరం చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో అర్నబ్ తుపాను సమయంలో అనుసరించిన విధంగానే – ఇతర జిల్లాల నుంచి సిబ్బందిని తరలించి, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి పారిశుధ్యం, తాగునీటి సరఫరా తదితర పనులకు వినియోగించాలని నిర్దేశించారు. గ్రామాల్లో పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకునే వరకు సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా అనేక గ్రామాలకు ముంపు ముప్పు పొంచి ఉందని, పెద్ద ఎత్తున వర్షపు నీటి నిల్వలు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. నివాస ప్రాంతాలకు సమీపంలో



వర్షపు నీరు నిల్వ ఉండకుండా మళ్లింపు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థకు అడ్డంకులు ఏర్పడకుండా చూడాలని స్పష్ట చేశారు. నీటిని తొలగించిన ప్రాంతాల్లో దుర్వాసన, దోమల వ్యాప్తి నివారణకు చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.

తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు : తాగునీరు కలుషితం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలకు సరఫరా చేసే తాగునీటి నాణ్యతను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడైనా పైప్‌లైన్లు దెబ్బతింటే తక్షణమే పునరుద్ధరించాలని ఆదేశించారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో బ్లీచింగ్, క్లోరినేషన్, అవసరమైన చోట సూపర్ క్లోరినేషన్ చేపట్టి అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారు.

దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ.. నష్టం అంచనాలు : వర్షపు నీటి ప్రవాహాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను తక్షణం పునరుద్ధరించి, గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని తెలిపారు. వ్యవసాయ, విద్యుత్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టం, ఆస్తి నష్టం సంభవించిన ప్రాంతాల్లో తక్షణమే అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదికలు అందించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అవసరమైతే కమిషనరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మురసు తుపాను సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

పలు జిల్లాల్లో భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

ప్రజలు సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. వాగులు పొంగిపొర్లే అవకాశముందని, దాటే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించారు. దక్షిణకోస్తాంధ్రపై మురసు తుపాను ప్రభావం అధికంగా ఉందన్నారు. గడిచిన 6 గంటల్లో గంటకు 6 కిమీ వేగంతో కదులుతోందని, ప్రస్తుతం బాపట్లకు 40కి.మీ, ఒంగోలుకు 50, విజయవాడకు 90, కావలికి 110, మచిలీపట్నంకు 120కి.మీ దూరంలో ఉందన్నారు. మురసు క్రమంగా తుపాను, ఆ తర్వాత తీవ్ర వాయుగుండంగా బలహీనపడే అవకాశముందన్నారు. మంగళవారం రాత్రి నుండి ఈదురుగాలులు తగ్గే అవకాశముందని తెలిపారు.

రాష్ట్రాల ఎస్‌అండ్‌టీ స్కోర్‌బోర్డులో ఇన్నోవేషన్ సూచికలు

మొదటి పేజీ తరువాయి

దీనివల్ల రాష్ట్రాల ఆవిష్కరణ సామర్థ్యాన్ని సమగ్రంగా అంచనా వేయడంతోపాటు వాటి పనితీరును పోల్చి విశ్లేషించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.న్యూఢిల్లీలో నీతి ఆయోగ్ నిర్వహించిన ఇండియా సైన్స్ అండ్ టెక్నాలజీ స్కోర్‌బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశోధన, అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ) కార్యకలాపాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినన్ని నిధులు కేటాయించాలని అభిప్రాయపడ్డారు. కేంద్రం రాష్ట్రాలకు సైన్స్ అండ్ టెక్నాలజీ బడ్జెట్ కింద అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వార్షిక బడ్జెట్లలో పరిశోధనలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పరిశోధనా సంస్థలను బలోపేతం చేయడం, పరిశ్రమలు-విద్యాసంస్థల మధ్య సమన్వయం పెంచడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడం అవసరమన్నారు. పరిశోధనల్లో సాధించిన ఫలితాలను ఆచరణాత్మక అనువర్తనాలుగా మార్చినప్పుడే సాంకేతిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ అశోక్ కుమార్ లహిరి, సభ్యుడు ప్రొఫెసర్ అభయ్ కరంధికర్, సీనియర్ సలహాదారు ప్రొఫెసర్ వివేక్ కుమార్ సింగ్, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి ప్రొఫెసర్ ఉమేష్ వి. వాఘ్మారే, భూ విజ్ఞాన శాస్త్రాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ టి. శ్రీనివాస కుమార్‌తోపాటు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు. నీతి ఆయోగ్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పురుషోత్తం అభినందించారు. పరిశోధన, ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధి ద్వారా రాష్ట్రంలో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాన్ని మరింత పటిష్ఠం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
బుధవారం, నవంబర్ 03, 2026

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎన్నికల విధులు..

అధికారుల అంకితభావానికి కలెక్టర్ డీకే బాలాజీ ప్రశంసలు!

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

ప్రతికూల వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా, అంకితభావంతో ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులను, సిబ్బందిని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అభినందించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగు ణంగా మచిలీపట్నం నగరపాలక సంస్థతో పాటు పెడన, ఉయ్యూరు మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది విశేష కృషి చేశారని ఆయన ప్రశంసించారు.పెడన, ఉయ్యూరు మున్సిపాలిటీల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తికాగా, మచిలీపట్నం నగరపాలక సంస్థలో కొన్ని వార్డులకు సంబంధించిన ఫలితాలు తుది దశకు చేరుకున్నాయని కలెక్టర్ వెల్లడించారు.భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ అధికారులు, సిబ్బంది తమ విధుల పట్ల చూపిన నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి 4.30 గంటల మధ్యే నిద్రలేచి, నిర్ణీత సమయానికి కౌంటింగ్ కేంద్రాలకు చేరుకుని ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా కృషి చేయడం వారి అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు.ఈ సందర్భంగా కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, రిటర్నింగ్ అధికారులు (ROలు), ఎలక్షన్ అధికారులు (EOలు), AEOలు, AROలు సహా ఎన్నికల నిర్వహణలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సేవలందించిన ప్రతి ఒక్కరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ఎన్ని అవరోధాలు ఎదురైనా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి,



ఎన్నికల ప్రక్రియ విజయవంతానికి సహకరించిన ప్రతి అధికారి, సిబ్బంది సేవలు ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. సమన్వయం, సమయపాలన, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

మొదటిసారిగా రాజకీయాల్లోకి వచ్చి కార్పొరేటర్‌గా విజయం

ఒకటవ డివిజన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా : చరణ్

ప్రజాభూమి మచిలీపట్నం ప్రతినిధిః

మచిలీపట్నం నగర పాలక సంస్థ ఎన్నికల ఫలితాలు ఊహించిన విధంగానే కూటమి బలపరచిన మేయర్ తోపాటు అత్యధికంగా కార్పొరేటర్లు విజయం సాధించారు. ఒకటవ డివిజన్ జనసేనపార్టీ అభ్యర్థి వంపుగడవల గీత్ చరణ్ అత్యధికంగా 464 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. తన సమీప వైసీపీ అభ్యర్థి మాజీ కార్పొరేటర్ జోగి చిరంజీవిపై గెలుపొందారు. విద్యావంతుడైన గీత్ చరణ్ (బీటెక్)మొదటిసారిగా రాజకీయాల్లోకి ప్రవేశించి జనసేన అభ్యర్థిగా నిలబడి గెలుపొందారు. ఎన్నో ఆశలతో, ఆశయాలతో ఒక డివిజన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి అందరి సహ కారంతో పోటీ చేసి గెలుపొందారు. చురుకైన యువకుడైన చరణ్ ఎన్నికల సమయంలో ఇంటింటికీ తిరిగి అందర్నీ ఆకట్టుకున్నారు. ఒకసారి గతంలోకి వెడితే ఇప్పుడు కార్పొ



రేటర్‌గా ఒకటవ డివిజన్ నుంచి ఎన్నికైన వంపు గడవల గీత్ చరణ్ తండ్రి వంపుగడవల చౌదరి జనసేన పార్టీ అభ్యర్థిగా ఒకటవ డివిజన్ నుంచి పోటీచేసి ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో ముగ్గురు మూడు పార్టీల నుంచి పోటీ చేయగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన జోగి చిరంజీవి కార్పొరేటర్ గా గెలుపొందారు.



ఈ ఎన్నికల్లో చౌదరి తన కుమారుడు గీత్ చరణ్‌ను తన వారసునిగా పోటీ చేయించి గెలిపించారు. చౌదరి జనసేన అభ్యర్థిగా పోటీ చేసి చిరంజీవిపై ఓడిపోయారు. ఇప్పుడు అదే చిరంజీ విపై చౌదరి కుమారుడు చరణ్ చిరంజీవిపై పోటీచేసి విజయం సాధించారు! కాగా, ఒకటవ డివిజన్ కార్పొరేటర్‌గా విజయం సాధించిన గీత్‌చరణ్ మాట్లాడుతూ వర్షం నీరు నిలవకుండా డ్రైన్లలో ఎప్పటికప్పుడు పూడిక తీయించి, మురుగునీరు పారుడు చేయిస్తాను అని, గుంతల రోడ్లు లేకుండా చేస్తాను అన్నారు. చీకటి రాత్రులు వుండకుండా ప్రతి స్తంభానికి లైట్లు వేయిస్తానని, తాగునీరు సకాలంలో ప్రతి ఇంటికీ అందిస్తానని, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతనిస్తానన్నారు. పార్కులో సదుపాయాలు కల్పిస్తానని, మహిళల భద్రత దృష్ట్యా సిసి టివిలు ఏర్పాటు, వీధి లైట్లు వెలిగేలా చూస్తానన్నారు. మహిళా సంఘాలకు పూర్తి మద్దతునిస్తానని, పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. పెన్షన్‌దారులకు ఇబ్బందులు లేకుండా చూస్తానని, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా ఒకటవ డివిజన్‌లో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి విజయోత్సవం జరిపారు.

అవనిగడ్డలో జెడ్పీటీసీ అభ్యర్థిని విక్కుర్తి జయలక్ష్మి ఆధ్వర్యంలో

జోరు వర్షంలో సైతం ప్రచారం
ఆవని కూటమి అభ్యర్థులు
గ్రామాలు అభివృద్ధి పదంలో
నడవాలంటే కూటమి అభ్యర్థులను
గెలిపించాలి : విక్కుర్తి

కూటమి పార్టీల అభ్యర్థులు భారీ ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ

కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ జెడ్పీటీసీ అభ్యర్థిని విక్కుర్తి జయలక్ష్మి ఆధ్వర్యంలో కూటమి పార్టీల అవనిగడ్డ మండల పరిధిలోని అన్ని సెగ్మెంట్ ల ఎంపీటీసీ అభ్యర్థులతో అవనిగడ్డ ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు.ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రంతో ముగియ నుండడంతో అవనిగడ్డ ప్రధాన వీధులలో అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావుతో కలిసి జయలక్ష్మి జోరు వర్షాన్ని సైతం లెక్కచేయ కుండా ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.ఒకటవ వార్డులోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి నాగాయ లంక ప్రధాన రహదారి వెంబడి భారీగా తరలివచ్చిన కూటమి పార్టీల శ్రేణులతో కలిసి జయలక్ష్మి ర్యాలీ నిర్వహించారు. అవనిగడ్డ ఏడవ వార్డులో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాజీ దివంగత ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు.అనంతరం అవనిగడ్డ పుర వీధులలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి జయలక్ష్మి ప్రజలకు అభివాదం చేస్తూ, ముందుకు కది లారు. రాజీవ్ గాంధీ వంతెన సెంటర్లో నిర్వహించిన సమావేశంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నేతలు ప్రసంగించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో అవనిగడ్డ నియోజకవర్గాన్ని కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందామంటూ విక్కుర్తి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు.వైయస్ జగన్ హయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేశారంటూ జనసేన పార్టీ యువ నేత మండలి వెంకట్రామ్ దుయ్యబట్టారు. అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిపక్ష హోదా లేకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించిన ప్రజలు మరోమారు స్థానిక సంస్థల ఎన్నికలలో సైతం ఓడించి, కూటమి అభ్యర్థులకు పట్టం కట్టవలసిన ఆవశ్యకత ఏర్పడింది ఉందన్నారు .





కూటమి అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలి



-జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్త మండలి వెంకట్రామ్

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

అవనిగడ్డ నియోజకవర్గంలో కూటమి తరపున పోటీ చేస్తున్న ప్రతి ఒక్క అభ్యర్థిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని జనసేన పార్టీ మచిలీ పట్నం పార్లమెంటు నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్త మండలి వెంకట్రామ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మధ్యాహ్నం అవనిగడ్డలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి విక్కుర్తి శ్రీనివాసరావు, కూటమి బలపరిచిన టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి విక్కుర్తి జయలక్ష్మి ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ సెంటర్లో మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో కీలకమైన అభివృద్ధి పనులు సాకారం చేసిందన్నారు. పింఛన్ ₹3,000 చేస్తానని జగన్ ఇచ్చిన హామీ పూర్తి చేసేందుకు ఐదేళ్లు సమయం తీసుకుంటే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4,000 ఒకేసారి చేసినట్లు తెలిపారు. రైతులకు ధాన్యం సొమ్ము కేవలం 24 గంటల్లో చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కింది అన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మచిలీ పట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రత్యేక శ్రద్ధతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జెట్ ఫాల్ స్లూయిజుల నిర్మాణానికి, పులిగడ్డ - విజయవాడ కృష్ణానది కరకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేశార న్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గమనించి ప్రజలు టీడీపీ, జనసేన, బీజేపీ తరపున పోటీ చేస్తున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు ప్రతి ఒక్కరిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

కౌంటింగ్ ఏర్పాట్లలో అలసత్వంపై మాజీ మంత్రి పేర్ని నాని ఆగ్రహం



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంః

కృష్ణా యూనివర్సిటీలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లలో తీవ్ర అలసత్వం వహించారని, అరకొర ఏర్పాట్లతో అధికారులు చేతులు దులిపేసుకున్నారని మాజీమంత్రి పేర్నినాని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్ద సిబ్బందికి సరైన సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించిందన్నారు. ఉదయం 6 గం.లకే కౌంటింగ్ కేంద్రం వద్దకు చేరుకున్న సిబ్బందికి టీ, అల్పాహారం అందించకపోవడంతో వారు ఆకలితో అలమటిస్తు న్నార న్నారు. ఎన్నికల అధికారులు ఏసి రూముల్లో కూర్చున్నారని, కౌంటింగ్ సిబ్బంది మాత్రం వర్షానికి తడుస్తూ తిండి కూడా లేక ఇబ్బంది పడుతున్నారని, దీనికితోడు గాలి వాన బీభత్సం సృష్టిస్తోందన్నారు. మురసు తుపాను నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాలకు వచ్చే సమయంలో ఎవరికైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులను ప్రశ్నిం చారు. ప్రకృతి ప్రకోపంతో ఉన్న సమయంలో భారీ వర్షం కురుస్తున్నప్పుడు కౌంటింగ్ వాయిదా వేస్తే వచ్చిన నష్టం ఏంటని, ఎన్నికల కమిషన్ కు కనీసం విచక్షణ లేదా అని ఆయన ప్రశ్నించారు. తుఫాను ప్రభావం ఉన్న జిల్లాల్లో కౌంటింగ్ పోస్ట్ పోన్ చేస్తే కొంప మునిగిపోదు కదా అని అన్నారు. మీడియా సిబ్బందికి మీడియా పాయింట్ కూడా ఏర్పాటు చేయలేదని, మీడియా వారు వానలోనే వరండాలో వేచి ఉండాల్సి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.





ప్రమాదం చెప్పిరాదు! అప్రమత్తత అవసరం!

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంఃదా

ది. 02-11-26 to 05-11-26 వరకు "మురసు" తుఫాన్ వలన, దాని యొక్క ప్రభావం వలన, గంటకు సుమారుగా 110 నుండి 120 కి.మీ వరకు గాలులు, మరియు ఎడతెరపలేని, వర్షలూ ఉండవచ్చును. కావున విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా ప్రజలు తీసుకోవలసిన అత్యవసర జాగ్రత్తలు తీసుకోవాలని ఏపిసిపిడిసిఎల్ వారు కోరారు.తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదని, తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ, మోటార్లు కానీ, ఆక్వా రెడీయేటర్స్ ను కానీ ముట్టుకోరాదన్నారు. విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు. విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత, మీ ఊరు లో వున్న లోకల్ లైనమన్ కి లేదా కరెంటు ఆఫీసుకి తెలియచేయవలెను. పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు.. బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి. కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదని, చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలన్నారు. మీ ఇంటిలో ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదని తెలిపారు. గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు. ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను. ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు, డిష్ కనెక్షన్ తీసివేయవలెను. వర్షం పడుచున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను,లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుందన్నారు. కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు. *ఉరుములు, మెరుపులు పిడుగులు వలన ప్రమాదాలు జరగవచ్చును.ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్స్ కానీ, ఏమైన డ్యామేజ్ అయినచో, మీ ఊరికి సంబంధించిన, లేదా మీ ఊరులో ఉన్న, లేదా మీ దగ్గర లో ఉన్న, లేదా సబ్ స్టేషన్ లేదా, మీ లోకల్ ఏఈ కి లేదా, మీ ఊరు లో ఉన్న అధికారి అయిన జేఎల్ ఎం, ఏఎల్ఎం, ఎల్ ఎం, ఎల్ ఐ, ఎస్ ఎల్ ఐ, ఎఫ్ ఎం లేదా, కంట్రోల్ రూమ్ కి, లేదా 24/7 టోల్ ఫ్రీ నం. 1912 దృష్టికి తీసుకెళ్లాలి, ఎప్పటికప్పుడు గవర్నమెంట్ వారివి, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించండి .*విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపిసిపిడిసిఎల్, విజయవాడ వారు కోరారు.<

ఎక్కడ చూసినా వర్షపు నీరే... నీరే.. నీరే!

నగరమంతా జలమయం
'ఆర్నాబ్' కష్టం నుంచి బయటపడుతున్న తరుణంలో 'మురసు' ప్రమాదం



ప్రజాభూమి రీజనల్ రిపోర్టర్, మచిలీపట్నం:

నగరంలో ఎక్కడ చూసినా మోకాలిలోతు వర్షపు నీరు నిలిచి ఉంది. ముఖ్యంగా ప్రధాన రహదారి అయిన కోనేరు సెంటర్ నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు మోకాలి లోతు వర్షపు, బురద నీటితో రోడ్లు దర్శనమిస్తున్నాయి. గత ఐదారు రోజుల క్రితం ఆర్నాబ్ తుపాను నగర ప్రజలను వెంటాడింది. ఆ ప్రభావం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న నగర ప్రజల ముందుకు మురసు తుపాను ముంచుకొచ్చింది. గత రాత్రి నుండి మురసు తుపాను ప్రభావంవల్ల నిరంతరాయంగా గాలులతో కూడిన వర్షం నగర ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఆర్నాబ్ తుపాను ప్రభావంవల్ల విద్యుత్ పునరుద్ధరణకు మూడు రోజులు పట్టింది. మురసు తుపాను ప్రభావం వల్ల విద్యుత్ కు అంతరాయం లేనప్పటికీ నగర ప్రజలు ఇండ్లలోనుంచి కాలు బయట పెట్టడానికి వీలు లేనట్టుగా వర్షం ముంచెత్తింది. ప్రధాన రహదారులే ఇలా వుంటే ఈడేపల్లి, నారాయణపురం, యానాది కాలనీ, బైపాస్ రోడ్, శక్తిగుడి సెంటర్, నిజాంపేట, డీమార్టు రోడ్, హౌసింగ్ బోర్డు కాలనీ, రుస్తుంబాద తదితర ప్రాంతాలన్నీ పూర్తిగా జలదిగ్బంధంలో మునిగిపోయాయి. ద్విచక్రవాహనదారులు, ఆటోలు సైతం సైలెన్సర్లలోకి నీరు ప్రవేశించి మొరాయించాయి. నగర ప్రజలకు వెంట వెంటనే వచ్చిన రెండు తుపానులవల్ల తీరని వేదన మిగిలింది. చిరువ్యాపారులు తమ వ్యాపారాలు సాగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వ్యాపారాలన్నీ మందగమనంలో సాగాయి.చాలా వరకు వర్షప్రభావం వల్ల షాపులు మూసిఉంచడం గమనార్హం. తీవ్ర వర్షాలతో జిల్లా అంతటా పలు ఆర్టీసీ సర్వీసులు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంతాల్లో పంట పొలాలు నీట మునిగాయి. మొన్నటి వరకూ ఎల్ నినో ప్రభావంవల్ల జనం సతమతమైతే, నేడు ఆర్నాబ్, మురసు తుపానుల ప్రభావంవల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అతివృష్టి, అనావృష్టివల్ల నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు అందని ద్రాక్ష అయినాయి. ముఖ్యంగా బియ్యం, కంది పప్పు, చింతపండు, ఉల్లిపాయలు, కూరగాయల ధరలు సైతం భగ్గుమంటున్నాయి.

మొన్ననే కార్పొరేషన్ ఎన్నికల ఓటింగ్ పూర్తయ్యాయి. మంగళవారం ఓట్ల లెక్కింపు జరిగింది. తీవ్రంగా కురుస్తున్న వర్షాల వల్ల ఓట్ల లెక్కింపునకు కూడా అంతరాయం ఏర్పడింది. ఓట్ల లెక్కింపులో పాల్గొన్న ఉద్యోగస్తులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెంట వెంటనే ఆర్నాబ్, మురసు తుపానులతో నగర ప్రాంతాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఎక్కడ వ్యాధులు ముంచుకొస్తాయో అని (సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా తదితరులు) నగర ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వర్ష ప్రభావం కుదుట పడ్డాక యుద్ధప్రాతిపదికన నగరంలోని పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేసి డ్రైనేజీల్లో పూడికలు తీసి ఎక్కడికక్కడ బ్లీచింగ్ చల్లించి, దోమల మందు పిచికారీ చేయించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అలాగే పడిపోవడానికి సిద్ధంగా ఉన్న చెట్లను గుర్తించి వాటి రక్షణకు తగు చర్యలు చేపట్టాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. ముఖ్యంగా జిల్లా పరిషత్ ఆవరణలోనూ, కలెక్టరేట్ ఆవరణలోనూ ఇటీవల ఆర్నాబ్ తుపాను ప్రభావంవల్ల చాలా చెట్లు నేలకొరిగాయి. పడిపోయినచెట్లను సిబ్బంది తొలగించినప్పటికీ, పడిపోవడానికి సిద్ధంగా ఉన్న చెట్లను గుర్తించి ముందు జాగ్రత్త చర్యగా వాటికి రక్షణవలయం ఏర్పాటుచేయాలని, వాటి రక్షణకు తగు ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతు న్నారు. వరుస తుపానుల వ ల్ల పంటలు కోల్పోయిన రైతులు, చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారు. వారికి ఆర్థిక చేయూత కల్పించవ లసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి **4**

బుధవారం 4 నవంబర్ 2026

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా

నవంబర్ 5న వేతనంతో కూడిన సెలవు

ప్రజాభూమి – కైకలూరు

ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో విడత ఎన్నికల నేపథ్యంలో నవంబర్ 5వ తేదీ గురువారం వేతనంతో కూడిన సెలవు ప్రకటించినట్లు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి. సత్యనారాయణ తెలిపారు.గతంలో ప్రకటించిన నవంబర్ 3వ తేదీ స్థానంలో నవంబర్ 5వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు.ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోని పరిశ్రమలు, సంస్థలు, వాణిజ్య సంస్థలు,ఇతర యాజమాన్యాల వద్ద పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ఈ వేతనంతో కూడిన సెలవు వర్తిస్తుందని తెలిపారు.జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్, జోన్ – 2 ,ఏలూరు ఎ.గణేషన్ ఆదేశాల మేరకు ఈ పత్రికా ప్రకటన విడుదల చేసినట్లు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి. సత్యనారాయణ వెల్లడించారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- నాలుగు మార్గాల్లో 12 ఆర్టీసీ బస్సుల ద్వారా ఎన్నికల సామగ్రి తరలింపు
- తొమ్మిది ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు
- పటిష్ఠ పోలీసు భద్రత



ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలో గురువారం జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల ప్రత్యేక అధికారి ఈ.బి. విలియమ్స్ తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి నాలుగు మార్గాల్లో 12 ఆర్టీసీ బస్సుల ద్వారా ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పెట్టెలను 63 పోలింగ్ కేంద్రాలకు తరలించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియలో 27 మంది కార్యాలయ సిబ్బంది, 400 మంది పోలింగ్ సిబ్బంది పాల్గొననున్నట్లు తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కోసం ఆగిరిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో తొమ్మిది ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సామగ్రి తరలింపును రూట్ అధికారులు, జోనల్ అధికారులు పర్యవేక్షిస్తారని వివరించారు. పోలింగ్ సిబ్బందికి మంచినీటి వసతి భోజన ఏర్పాట్లు కూడా పూర్తి చేశామని, ఎన్నికల సామగ్రి పంపిణీ, తరలింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ పోలీసు భద్రత కల్పించినట్లు తెలిపారు. ఎంపీడీవో షేక్ అబ్దుల్ సలాం, తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ పర్యవేక్షణలో ఎన్నికల ఏర్పాట్లు కొనసాగుతున్నాయని, ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని విలియమ్స్ స్పష్టం చేశారు.

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా

టీడీపీ అభ్యర్థుల ప్రచారం

- ఆఖరి రోజు ఇంటింటికీ నమూనా బ్యాలెట్ పత్రాల పంపిణీ
- సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన



ప్రజాభూమి ప్రతినిధి, ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలో గురువారం జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం ముగింపు రోజున వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ప్రచారాన్ని నిర్వహించారు. ఆగిరిపల్లి గ్రామంలో టీడీపీ అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి నమూనా బ్యాలెట్ పత్రాలను పంపిణీ చేస్తూ, ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమకు మద్దతు తెలపాలని ఓటర్లను అభ్యర్థించారు. ముఖ్యంగా ఆగిరిపల్లి–1 ఎంపీటీసీ అభ్యర్థి చాంద్ భాషా గ్రామంలోని వివిధ వీధుల్లో పర్యటిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. వర్షం కారణంగా వాతావరణం అనుకూలించకపోయినా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఓటర్లను నేరుగా కలుసుకుని తమ అభ్యర్థిత్వాన్ని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆగిరిపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షుడు పామర్తి నరసింహారావు, జిల్లా తెలుగుదేశం పార్టీ సమన్వయ నాయకుడు, ఆర్యవైశ్య సంఘం నాయకుడు మడుపల్లి గోపాల్, బంగారం వ్యాపారి ఎండూరు ప్రణీత్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చలవాది వెంకటరత్నం, సగ్గర్తి రమేష్, ఖాదర్, సయ్యద్ బాబు, మల్లవల్లి వెంకటేశ్వరరావు, అన్నే బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై

శ్రీకృష్ణ అలంకరణలో వాడపల్లి వెంకన్న



ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట


కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి 14వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం ప్రత్యేక పూజలు, వాహన సేవలు వైభవంగా నిర్వహించారు. ఆశ్వయుజ బహుళ నవమి సందర్భంగా ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, సప్తకలశారాధన, మహాస్నపనం, వసంతోత్సవం, అష్టదళ పాదపద్మారాధన, ప్రధాన హోమాలు, దిగ్దేవతా బలిహరణం తదితర వైదిక కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తదుపరి శ్రీ స్వామివారిని శ్రీకృష్ణ అలంకరణలో సూర్యప్రభ వాహనంపై కొలువుదీర్చి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి వాహన సేవను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

నూజివీడు మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం

- 4,015 ఓట్ల భారీ మెజారిటీతో చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజా గెలుపు

ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు

నూజివీడు మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. టీడీపీ చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజా తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంచర్ల లవకుమార్‌పై 4,015 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు.నవంబర్ 3న నిర్వహించిన ఓట్ల లెక్కింపులో బర్రె ఇళయరాజాకు మొత్తం 16,701 ఓట్లు పోలయ్యాయి. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంచర్ల లవకుమార్‌కు 12,686 ఓట్లు లభించాయి. దీంతో ఇళయరాజా 4,015 ఓట్ల ఆధిక్యంతో విజయకేతనం ఎగురవేశారు.ఇతర అభ్యర్థుల్లో స్వతంత్ర అభ్యర్థి ఇందుపల్లి సత్యప్రకాష్‌కు 421 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మీ బాల కోటేశ్వరికి 323 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి తోమ్మండ్రు విజయ సారధికి 166 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి చలిగంటి వెంకటేష్‌కు 22 ఓట్లు వచ్చాయి. నోటాకు 201 ఓట్లు నమోదయ్యాయి. మొత్తం 31,251 ఓట్లు పోలవగా, అందులో 30,520 ఓట్లు చెల్లుబాటయ్యాయి. 731 ఓట్లు చెల్లనివిగా తేలాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి తుది ఫలితాలను ప్రకటించారు.ఈ విజయంతో నూజివీడు మున్సిపాలిటీలో టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు



వెల్లివిరిశాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

అన్నదాతలకు అవగాహన కల్పించండి

- అన్నదాతలు ముందుకొచ్చేలా వ్యవసాయ శాఖ చొరవ చూపాలి
- ఇన్‌పుట్ సబ్సిడీ – బీమాతో పెట్టుబడికి రక్షణ
- అధికారులతో టెలికాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి



భవిష్యత్ లో ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఏ ఒక్క రైతు, కౌలుదారు నష్టపోకుండా బీమా రక్షణ కవచంలా నిలిచేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. పంటల బీమాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్గదర్శకాలు అందించాలన్నారు. పంటల బీమాపై వ్యవసాయ శాఖ అధికారులతో సచివాలయం నుంచి మంగళవారం ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'ఈ సీజన్‌లో అర్నబ్, మురసు తుఫాన్లు వెంటవెంటనే ప్రభావం చూపినప్పటికీ ఎదుర్కొనేందుకు అన్ని విధాలా చర్యలు చేపట్టాం. అయితే వ్యవసాయరంగానికి ఈ తుఫాన్ల వల్ల ఎక్కువ నష్టం వాటిల్లింది. ఈ ఏడాది ఖరీఫ్‌కు సంబంధించి 22 రకాల పంటలను బీమాకు నోటిఫై చేశాం. ఇందులో 15 పంటలకు దిగుబడి ఆధారిత బీమా, మరో 7 పంటలకు వాతావరణ ఆధారిత బీమా అమలు చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా తీసుకున్న చర్యల ఫలితంగా పంటల బీమాలో రైతుల నమోదు గణనీయంగా పెరిగింది. పంటల బీమా కల్పించడంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ 6వ స్థానంలో ఉంది. ఈసారి 17.07 లక్షల మంది రైతులు సాగు చేసిన పంటలకు బీమా కల్పించాం. బీమా చేయించిన మొత్తం విస్తీర్ణంలో వరి, కందులు, వేరుశనగ, పత్తి, మిరప, మొక్కజొన్న పంటల వాటా 90 శాతంగా ఉంది. వరి పంట సాగు విస్తీర్ణంలో అధిక భాగం తుపాను ప్రభావిత 16 జిల్లాల్లోనే ఉంది. క్లస్టర్ల వారీగా వివిధ బీమా కంపెనీలకు పంటల బీమా బాధ్యతలను అప్పగిస్తున్నాం. పంటల దిగుబడి ఆధారంగా బీమా పరిహారం నిర్ణయించే విధానాన్ని ఏర్పాటు చేస్తున్నాం. తుఫాన్ల సమయంలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం. పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ రెండూ అందితే రైతుకు పెట్టుబడి తిరిగి రావడంతో పాటు, ఆర్థిక భద్రత కలుగుతుంది. బీమా ప్రీమియం చెల్లించిన వారికి పరిహారం అందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. ఏ ఒక్కరికీ నష్టం జరగకూడదు. బీమా కంపెనీలు కూడా పారదర్శకంగా, నిజాయితీగా పనిచేయాలి.' అని సీఎం అన్నారు.

నెలాఖరు కల్లా సీసీఈల ఏర్పాటు

'పంటల బీమా అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. మొత్తం 30,286 సీసీఈ (జతీశీజూ జబ్ఱఅస్త్ర జుఱజూవతీఱఎవత్ం -- జజజుం) లు ఏర్పాటు చేయాల్సి ఉంది. వీటిని నవంబర్ నాటికి అందుబాటులోకి తీసుకురావాలి. రాష్ట్రంలో రెండేళ్లకోసారి, కొన్నిసార్లు ఐదేళ్లకోసారి తుఫాన్లు సంభవిస్తున్నాయి. వీటి కారణంగా రైతులు పెట్టిన పెట్టుబడిని కూడా తిరిగి పొందలేకపోతున్నారు. రైతులకు పెట్టుబడి తిరిగి వచ్చేలా భరోసా కల్పిస్తే నష్టాల నుంచి బయటపడగలుగుతారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమాను సమన్వయం చేస్తే రైతులకు పూర్తిస్థాయిలో మేలు జరుగుతుంది. రైతుల్లో పంటల బీమాపై అవగాహన, ఆమోదం కల్పించగలిగితే వారు బీమా ప్రీమియం చెల్లించేందుకు ముందుకొస్తారు. తద్వారా వారికి ఆర్థిక భద్రత కలుగుతుంది. ఈ నెలలోనే అన్ని అవగాహన కార్యక్రమాలను పూర్తి చేయాలి. అన్నదాత సుఖీభవ పథకం కింద ఇస్తున్న రూ.20,000 ఎంతలా ఉపయోగపడుతుందో... బీమా కూడా రైతును ఆదుకోవడంలో దోహద పడుతుంది.' అని ముఖ్యమంత్రి చెప్పారు.

అగ్రి యాప్‌తో విస్తృత ప్రయోజనాలు

'రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులు ఉంటే.. 20 లక్షల మంది అగ్రి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. 10 లక్షల మంది నిత్యం వినియోగిస్తున్నారు. యాప్ ద్వారా అన్నిరకాల సేవలు అందుతున్నాయి. దీనిని మరింత వినియోగించుకోవాలి. యాప్ ఆధారంగానే పంటల రుణాలు అందించే విధానం ఉండాలి. పంట నష్టానికి సంబంధించిన వివరాలన్నింటినీ అగ్రి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. వ్యవసాయ అధికారులపై గురుతర బాధ్యత ఉంది. ఎన్నికలు ఉన్నప్పటికీ రైతులకు సంబంధించిన ఈ పనులపైనే దృష్టి సారిస్తున్నాం. నమ్ముకున్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగులు అద్భుతంగా పనిచేస్తున్నారు...వారిని అభినందిస్తున్నాను. బీమా విషయంలోనూ సమర్థత చాటుకోవాలి.' అని సీఎం సూచించారు.స్తున్నారు...వారిని అభినందిస్తున్నాను. బీమా విషయంలోనూ సమర్థత చాటుకోవాలి.' అని సీఎం సూచించారు.

తుఫాన్ బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది

- వరి పంట నష్టపరిహారంగా హెక్టారుకు రూ.16 వేల నుంచి రూ.25 వేలకు పెంపు
- తుఫాన్ ప్రభావిత గ్రామాల్లో పర్యటించిన మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరినీ కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు భరోసా ఇచ్చారు. తుఫాన్ ప్రభావిత గ్రామ చించినాడలో భారీ వర్షం లో ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించారు. గ్రామంలో అభివృద్ధి కొనసాగాలంటే కూటమి జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని, పనిచేయలేని వారికి ఓటు వేసిన వృధానేనని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో గ్రామంలో అభివృద్ధి జరిగిందని, మళ్లీ నేడు కూటమి ప్రభుత్వంలో జరుగుతుందని తెలిపారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో రూపాయి అభివృద్ధి నోచుకోలేద న్నారు. తుఫాన్‌లో నష్టపోయిన రైతులు, ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో మద్దతు తెలిపి కూటమి పార్టీలకు పట్టం కట్టారని పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వానికి, ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకులకు ప్రజలు అండగా నిలిచినప్పుడే అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. తుఫాన్ కారణంగా అమలాపురం, నర్సాపురం నియోజకవర్గాల్లో తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిశీలించి రైతుల కష్టాలను తెలుసుకున్నారని తెలిపారు. రైతులను ఆదుకునే ఉద్దేశంతో వరి పంట నష్టపరిహారాన్ని హెక్టారుకు రూ.16 వేల నుంచి రూ.25 వేలకు పెంచి అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వరి పంటతో పాటు కొబ్బరి, అరటి పంటలు, ఇళ్లకు జరిగిన నష్టాన్ని కూడా సమగ్రంగా అంచనా వేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. పంట నష్టాల అంచనాలో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ఎలాంటి అలసత్వం వహించకూడదని మంత్రి హెచ్చరించారు. బాధితులందరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా నష్టాలను నమోదు చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మత్స్యకారులు, చేనేత కార్మిక కుటుంబాలకు 50 కేజీల బియ్యంతో పాటు కేజీ చొప్పు ఆయిల్, కందిపప్పు, పంచదార, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు వంటి నిత్యావసర సరుకులను అందిస్తున్నట్లు తెలిపారు. వరదలు, తుఫాన్ చరిత్రలో మొదటిసారిగా నష్టపోయిన తెల్ల రేషన్ కార్డు కలిగిన అన్ని వర్గాల కుటుంబాలకు కూడా 10 కేజీల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. బాధితులు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తుఫాన్లు, వరదలు సంభవించినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి జగన్ హెలికాప్టర్లలో వచ్చి గాలిలోనే పరిస్థితులను పరిశీలించి వెళ్లిపోయేవారని మంత్రి విమర్శించారు. పంట పొలాలను పరిశీలించేందుకు వెళ్లే మార్గాల్లో హైవేల వెంట టెంఎ పెండల్స్, గ్రీన్ కార్పెట్లు, భారీ కేడ్లు, పరదాలు ఏర్పాటు చేసుకుని రైతులను పరామర్శించేవాడు అన్నారు. అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులు, బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార చర్యలు చేపడుతున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి విపత్తులు ఎదురైనప్పటికీ ప్రజలకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, నష్టం జరిగిన ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు అమలు చేస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

ప్రజాభూమి
కోనసీమ
5
బుధవారం 4 నవంబర్ 2026

రామచంద్రపురం మున్సిపల్ ఓట్లు లెక్కింపు కేంద్రాన్ని తనిఖీ చేసిన జేసీ

- ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలి

ప్రజాబభూమి ప్రతినిధి,రామచంద్రపురం





డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి రామచంద్రపురం మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ వై.ఖోమ్. నైడియా దేవి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఇందిరాగాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపునకు చేపట్టిన ఏర్పాట్లు, కౌంటింగ్ హాళ్లలో టేబుళ్ల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, కౌంటింగ్ సిబ్బందికి కల్పించిన సదుపాయాలు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓట్ల లెక్కింపు నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ విధులకు నియమితులైన సిబ్బందికి వారి బాధ్యతలు, విధుల నిర్వహణపై స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని, అనుమతి పొందిన వ్యక్తులను మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత విషయంలో ప్రత్యేక అప్రమత్తత పాటించాలని, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం నిర్వహిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వై.ఖోమ్ నైడియా దేవి సూచించారు. జేసీ వెంట రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ వి ఆర్ ఆర్ రాజు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఛాంబర్స్ అధ్యక్షుడు
కారుమూరి జన్మ దినోత్సవ వేడుకలు

- హాజరై అభినందించిన మంత్రి నిమ్మల

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఛాంబర్స్ కళాశాల కమిటీ చైర్మన్ కారుమూరి వెంకట నరసింహారావు70వ పుట్టినరోజు వేడుకలు స్థానిక అడబాల గార్డెన్స్ భవనం లో ఘనంగా జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకలకు ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా హాజరై నరసింహారావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపి దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కారుమూరి సేవలను మంత్రి నిమ్మల కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, జీవి, పెచ్చటి బాబు, యూ కబర్ది, జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, మెడిది జాన్ డేవిడ్ రాజు,రేపాక ప్రవీణ్ భాను,కోటి రామ చంద్రరాజు,తట వర్తి కృష్ణ మూర్తి, ఛాంబర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు, కళాశాల సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.



వర్షంలో కూడా
ఎన్నికల ప్రచారం

ప్రజాభూమిప్రతినిధి – చాట్రాయి

ఈనెల 5వ తేదీ గురువారం నాడు జరిగే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో చిన్నంపేట ఎంపీటీసీగా పోటీ చేస్తున్న అభ్యర్థి కొమ్ము సుజనారావు, జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తేలూరి శేఖర్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మంగళవారంతన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఇంటింటా తన కార్యకర్తలతో ప్రచారం నిర్వహిస్తూ సైకిల్ గుర్తుకే తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ విజయాన్ని ఇస్తారని ప్రజలను కోరుతున్నారు. ప్రజలు మంచి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు సుజనరావు, శేఖర్ మాట్లాడుతూ చిన్నంపేట అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రతి నిరుపేదకు న్యాయం జరగాలంటే సైకిల్ గుర్తుకే మీ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు కొమ్ము ప్రతాప్, కొమ్ము పుల్లయ్య, మారేషు తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు మున్సిపాలిటీలో
టీడీపీకి స్పష్టమైన ఆధిక్యం

- 36 వార్డులకు గాను 21 స్థానాల్లో టీడీపీ అభ్యర్థుల విజయం
- వైసీపీకి 12, జనసేనకు 2, స్వతంత్ర అభ్యర్థికి ఒక స్థానం

ప్రజాబభూమి ప్రతినిధి, నూజివీడు



నూజివీడు మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ స్పష్టమైన ఆధిక్యత సాధించింది. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధీనంలో ఉన్న నూజివీడు మున్సిపాలిటీలో ఈసారి జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని మున్సిపల్ కౌన్సిల్‌పై పట్టు సాధించింది. మొత్తం 36 వార్డులకు గాను తెలుగుదేశం పార్టీ 21 స్థానాల్లో విజయం సాధించగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 12 స్థానాలను దక్కించుకుంది. జనసేన పార్టీ రెండు వార్డుల్లో విజయం సాధించగా, ఒక వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. దీంతో నూజివీడు మున్సిపాలిటీలో టీడీపీ స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించింది. మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో టీడీపీ అభ్యర్థి బర్రె ఇళయరాజా 16,701 ఓట్లు సాధించి, తన సమీప ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి కంచర్ల లవకుమార్‌పై 4,015 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన విషయం తెలిసిందే. తాజాగా కౌన్సిలర్ స్థానాల ఫలితాలు కూడా టీడీపీకి అనుకూలంగా రావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

విజయం సాధించిన వార్డు కౌన్సిలర్లు వీరే:

1వ వార్డు -- గోపిశెట్టి నారాయణ (జనసేన)2వ వార్డు -- తలపంటి శివకుమారి (టీడీపీ)3వ వార్డు -- పల్లి నాగరాజు (టీడీపీ)4వ వార్డు -- షేక్ రెహనా బేగం (వైసీపీ)5వ వార్డు -- బొబ్బిలి ఉషారాణి (జనసేన)6వ వార్డు -- పగడాల సత్యనారాయణ (టీడీపీ)7వ వార్డు -- కందుల సత్యనారాయణ (టీడీపీ)8వ వార్డు -- వైఎస్ఆర్ కె. ప్రసాద్ (టీడీపీ)9వ వార్డు -- చెరుకూరి దుర్గాప్రసాద్ (టీడీపీ)10వ వార్డు -- వేముల రంగబాబు (టీడీపీ)11వ వార్డు -- బాణావతి చిన్ని (టీడీపీ)12వ వార్డు -- కోడూరి ప్రియ స్వప్న (టీడీపీ)13వ వార్డు -- మేకల అనిల్ కుమార్ (టీడీపీ)14వ వార్డు -- తిరుమల శెట్టి సాధన లక్ష్మీ స్రవంతి (టీడీపీ)15వ వార్డు -- తల్లూరి సతీష్ (వైసీపీ)16వ వార్డు -- కొడవటి జ్యోతి (వైసీపీ)17వ వార్డు -- రామకృష్ణ ఫణి కాంత్ బసవ (వైసీపీ)18వ వార్డు -- శీలం అనిత (వైసీపీ) 19వ వార్డు -- శీలం రామయ్య రావు (వైసీపీ)20వ వార్డు -- దాసరి స్వాతి (టీడీపీ)21వ వార్డు -- పడాల రూప లక్ష్మి (వైసీపీ)22వ వార్డు -- తుమ్మలపల్లి విజయలక్ష్మి (టీడీపీ)23వ వార్డు -- తురక ఝాన్సీ రాణి (టీడీపీ)24వ వార్డు -- కలపాల నాగమణి (వైసీపీ)25వ వార్డు -- ముల్లంగి మోహనరావు (టీడీపీ)26వ వార్డు -- షేక్ యూనిస్ భాష (వైసీపీ)27వ వార్డు -- కొలుసు విజయ గౌరీ (టీడీపీ)28వ వార్డు -- కొమరగిరి వాసు (వైసీపీ)29వ వార్డు -- కొమ్ము వెంకటేశ్వరరావు (వైసీపీ)30వ వార్డు -- మల్లీ శెట్టి ప్రియదర్శిని (టీడీపీ)31వ వార్డు -- పాదం సత్యనారాయణ (టీడీపీ)32వ వార్డు -- రామిశెట్టి ప్రసన్నలక్ష్మి (టీడీపీ)33వ వార్డు -- కటారి సావిత్రి (వైసీపీ)34వ వార్డు -- రాయి రంగారావు (టీడీపీ)35వ వార్డు -- మేకల రమాదేవి (టీడీపీ)36వ వార్డు -- గొల్లు దుర్గాదేవి (స్వతంత్ర)మొత్తంగా నూజివీడు మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ 21 వార్డులను కైవసం చేసుకోవడంతో మున్సిపల్ కౌన్సిల్‌లో పార్టీకి స్పష్టమైన మెజారిటీ లభించింది. చైర్మన్ స్థానంతో పాటు అత్యధిక కౌన్సిలర్ స్థానాలను సాధించడం ద్వారా నూజివీడు మున్సిపాలిటీలో టీడీపీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

భారీ వర్షానికి రోడ్డుపై కూలిన భారీ వృక్షం
తప్పిన పెను ప్రమాదం



ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. ఈ నేపథ్యంలో ఆగిరిపల్లి నుంచి వడ్లమాను వెళ్లే మార్గంలో కోళ్ల ఫారాల సమీపంలో భారీ వృక్షం రోడ్డుపై కూలిపోయింది. సమాచారం అందుకున్న ఎస్సై వి. సురేష్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని జేసీబీ సహాయంతో రోడ్డుపై పడిన వృక్షాన్ని తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. వృక్షం కూలిన సమయంలో అటుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ముఖ్యంగా చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడకూడదని, వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రాంతాల్లో ప్రయాణించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సురేష్ సూచించారు.

గ్రామాభివృద్ధే విజయానికి పునాదిసమన్వయంతో ముందుకు సాగాలి



ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి

పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యల పరిష్కారమే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయానికి పునాది అని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు మండలంలోని యనమదల, రేగుంట, బత్తులవారిగూడెం, సుంకొల్లు, లైన్ తండా గ్రామాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులతో సమావేశమై ఎన్నికల విజయంపై దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో రూ.90 లక్షల నుంచి రూ.1.10 కోట్ల వరకు అభివృద్ధి పనులు చేపట్టామని, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేర్చామని తెలిపారు. పంతాలు, పట్టింపులు పక్కనపెట్టి సమన్వయంతో పనిచేసి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. లైన్ తండాలో అంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి కూటమి అభ్యర్థుల విజయమే కీలకమని స్పష్టం చేశారు. ఈ సమావేశాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, మహిళలు పాల్గొన్నారు.

పెదపాడు మండలంలో కూటమి అభ్యర్థుల
ఎన్నికల ప్రచారంపై సమీక్ష సమావేశం

- స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కార్యాచరణ

ప్రజాభూమి దెందులూరు



ఈ నెల 5వ తేదీన జరగనున్న స్థానిక జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో పెదపాడు మండల కూటమి అభ్యర్థులు,నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పెదపాడు మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి విక్రమ్ కిషోర్ తో పాటు కొక్కిరపాడు,కలపర్రు, అప్పనవీడు,ఏపూరు గ్రామాల ఎంపీటీసీ అభ్యర్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పెదవేగి మండల జడ్పీటీసీ సభ్యురాలు చింతమనేని సాయి నవ్య శ్రీ ముఖ్యంగా పాల్గొని,ఎన్నికల ప్రచారానికి సంబంధించిన అంశాలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు.ఆయా గ్రామాల్లో కూటమి అభ్యర్థుల ప్రచార తీరు, ప్రజల నుంచి లభిస్తున్న స్పందన,ఎన్నికల కార్యాచరణ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా గ్రామాల వారీగా ఎన్నికల ప్రచారాన్ని మరింత విస్తృతంగా నిర్వహించాలని, కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజలతో మమేకమై కూటమి అభ్యర్థులకు మద్దతు కూడగట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ గారపాటి రామ సీత కూడా పాల్గొన్నారు.ఆయా గ్రామాలకు చెందిన కూటమి నాయకులు,కార్యకర్తలు సమావేశంలో పాల్గొని ఎన్నికల ప్రచారానికి సంబంధించిన విషయాలను చర్చించారు.స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమిష్టిగా ముందుకు సాగాలని ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు నిర్ణయించారు.



కూటమి అభివృద్ధికి ఆకర్షితులై టీడీపీలోకి నాలుగు కుటుంబాలు

ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి

నూజివీడు మండలం సుంకొల్లు గ్రామంలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గవరపేటకు చెందిన రొక్కా వెంకటేశ్వరరావు, ఆరేపల్లి గంగాధరరావు ఆధ్వర్యంలో నాలుగు కుటుంబాలకు చెందిన 50 మంది వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసి మంత్రి కొలుసు పార్థసారథి సమక్షంలో టీడీపీలో చేరారు.

ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించడంతో పాటు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి కూటమి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

ప్రజా తీర్పుకు అభివృద్ధితో ప్రతిఫలం

విజయం పట్టణ ప్రజలకు అంకితం : మంత్రి పార్థసారథి





ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి

నూజివీడు మున్సిపాలిటీలో కూటమి బలపరిచిన చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజాతో పాటు 23 మంది కౌన్సిలర్లు విజయం సాధించడంపై రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం తన నివాసంలో నూతనంగా ఎన్నికైన అభ్యర్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ విజయాన్ని పట్టణ ప్రజలకు అంకితం చేస్తున్నామని, అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజలు ఇచ్చిన తీర్పుగా భావిస్తున్నామని అన్నారు. చెప్పిన హామీలను నెరవేరుస్తూ, ప్రజల ఆశీర్వాదం ఉన్నంతకాలం పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. నూతన ప్రజాప్రతినిధులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నూజివీడును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

బుధవారం 04 నవంబరు 2026

నార్పలలో పసుపు జెండాల రెపరెపలు.. భారీ ర్యాలీతో టీడీపీ శ్రేణుల సందడి!





ప్రజా భూమి నార్పల మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తల ఐక్యతను చాటుతూ పసుపు సైన్యం భారీ ర్యాలీ నిర్వహించింది. ద్విచక్ర వాహనాలతో యువత ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయం (ఆలం ఫ్యాక్టరీ) నుంచి దుగుమర్రి రోడ్డు మీదుగా పాత పోలీస్ స్టేషన్, సంత బజార్, తిక్కయ్య స్వామి వీధి, చైతన్య కాలనీ, ఉయ్యాలకుంట మీదుగా తిరిగి పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీ మార్గమంతా పసుపు జెండాలు రెపరెపలాడగా, యువత కేరింతలు, కార్యకర్తల నినాదాలతో మండల కేంద్రంలో సందడి నెలకొంది. 'తెలుగుదేశం జిందాబాద్', 'చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ కార్యకర్తలు నినాదాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు, ఆకుల ఆంజనేయులు, జడ్పీటీసీ టీడీపీ అభ్యర్థి ఆకుల అరుణ, ఎంపీటీసీ అభ్యర్థి ఆలం శిరీషతో పాటు నార్పల మండల కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు పాల్గొన్నారు. అలాగే కూటమి పార్టీల మండల అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ ఇన్‌చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మండలంలోని సీనియర్ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

31 వార్డ్ అభ్యర్థి శివశంకర్ నాయుడుని అభినందిస్తున్న బంధుకు రాజా


ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరంలోనీ శివశంకర్ నాయుడు (బొమ్మినేని శివ) అభినందిస్తున్న బంధువుకు రాజా 31 వ వార్డు కార్పొరేటర్ గా 201తో సమీప వైయస్సార్సీపి అభ్యర్థిపై ఘన విజయం సాధించారు. శివ శంకర్ నాయుడు ని గెలుపు 31 వార్డుకు శుభసూచికగా అభినందిస్తూ పూలమాలతో బంధువుకు రాజా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మహిళలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



వెంకట శివమ్మతో కలిసి వైసీపీ నేతల ఇంటింటి ప్రచారం

- ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి



ప్రజాభూమి, వేంపల్లె

వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి వెంకట శివమ్మతో కలిసి వైసీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, ఇతర నాయకులు మంగళవారం వేంపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక చింతలమడుగుపల్లి తదితర ప్రాంతాల్లో పర్యటిస్తూ ఓటర్లను కలిశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వెంకట శివమ్మను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రఓబుల్ రెడ్డి మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేంపల్లె మండలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వాటిని దృష్టిలో ఉంచుకుని వెంకట శివమ్మకు ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ షబ్బీర్ వలి, వైసీపీ నాయకులు సింగారెడ్డి తుషార్ నాగిరెడ్డి, కటిక చంద్ర, గంగరాజు, చంద్రశేఖర్ రెడ్డి, కొండయ్య, మదార్ షావలి, నాగేంద్ర, దర్బార్ తదితరులు పాల్గొన్నారు.

9వ వార్డులో జనసేన కూటమి అభ్యర్థి విజయం హర్షణీయం

- 877 ఓట్ల మెజార్టీతో ఆలూరు ముని సుభాషిణి విజయం

- జనసేన పార్టీ సమన్వయకర్త దాసరి రవిశంకర్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 9వ వార్డు నుంచి ఎన్డీఏ కూటమి తరపున జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆలూరు ముని సుభాషిణి, వైసీపీ అభ్యర్థి నీరజమ్మపై 877 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం హర్షణీయమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్త దాసరి రవిశంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ ఓటు వేసి ఆదరించిన ప్రజలకు, కూటమి నాయకులకు, జనసేన పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వేంపల్లె జడ్పీటీసీ స్థానానికి పోటీ చేస్తున్న ఎన్డీఏ కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి బెస్త లక్ష్మీదేవికి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని దాసరి రవిశంకర్ ప్రజలను కోరారు.

నార్పల మండల అభివృద్ధే తమ ప్రధాన ధ్యేయం

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి

ప్రజా భూమి నార్పల



నార్పల మండలంజలో గతంలో ఎంతో అభివృద్ధి చేశామని నార్పల సత్యనారాయణ రెడ్డి అన్నారు. నార్పల మండల కేంద్రలోని ఆయన నివాసంలో జేడీపీటిసి అభ్యర్థి శివానందరెడ్డి, ఎంపీపి అభ్యర్థి ఎన్. స్వాతి లత మీడియా సమావేశం నిర్వహించారు. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండున్నరేళ్లలో మండలంలో చెప్పుకోదగ్గ ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని ఆరోపించారు. మండలంలోని యువతలో కొందరు చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తుపై పాలకులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలో అభివృద్ధి, యువతకు మెరుగైన భవిష్యత్తు కల్పించాలంటే ప్రజలు తమ ఓటుతో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. జెడ్పిటిసి అభ్యర్థి శివానందరెడ్డి మాట్లాడుతూ... నార్పల మండల అభివృద్ధే మా లక్ష్యం. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యం. ప్రజల ఆశీర్వాదంతో గెలిపిస్తే మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను అని తెలిపారు. ఎంపీపీ అభ్యర్థి ఎన్.స్వాతిలత మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా మహిళలు, యువత, పేద కుటుంబాల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తాను. గ్రామంలో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాను. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. ప్రజలందరూ ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. మండలంలోని జెడ్పిటిసి,అన్ని ఎంపీటీసీ స్థానాల వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

దౌర్జన్యంతో గెలుపొందడం తగదు

-ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదు --కౌంటింగ్ సరళి పై వైకాపా నేత వేణురెడ్డి ఆరోపణలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అధికారం ఉందన్న అహంభావంతో కూటమినేతలు దౌర్జన్యాలకు పాల్పడి వైకాపా గెలుపొందిన వార్డుల్లో సైతం టిడిపి అభ్యర్థులు గెలుపొందినట్లు అధికారులను మభ్యపెట్టి డిక్లరేషన్ ఫారాలు పొందాలని వైకాపా నేత గుడంపల్లి వేణురెడ్డి ఆరోపించారు. మంగళవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పై వేణు రెడ్డి తీవ్రంగా స్పందించారు. అధికారులు, పోలీసులు కుమ్మక్కై వైకాపా అభ్యర్థులు గెలుపొందిన వార్డుల్లో సైతం తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుపొందినట్లు ప్రకటించి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం తగదన్నారు. మున్సిపల్ పరిధిలోని 12, 29, 44 వ వార్డుల్లో వైకాపా అభ్యర్థులు స్వల్ప మెజార్టీతో గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారన్నారు. అయితే దౌర్జన్యంతో అధికార పార్టీ నాయకులు అధికారులపై తీవ్రస్థాయిలో ఒత్తిళ్లు చేసి రెండు, మూడుసార్లు రీకౌంటింగ్ నిర్వహింప చేశారన్నారు. అందులో కూడా వైకాపా అభ్యర్థులే గెలుపొందినట్లు స్పష్టమైనప్పటికీ అధికారులపై ఒత్తిళ్లు చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుపొందినట్లు ప్రకటింప చేసి ఆ పార్టీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. వైకాపాకు చెందిన మొత్తం నాయకులు, పోటీ చేసిన అభ్యర్థులను పోలీస్ అధికారులు కౌంటింగ్ కేంద్రానికి బయటి వైపున పెట్టి కూటమినేతలను మాత్రం కౌంటింగ్ కేంద్రంలోనికి అనుమతించారని ఆరోపించారు. ప్రస్తుతం అధికారం ఉందని అధికార పార్టీ నేతలు అహంభావంతో వ్యవహరిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే ఆ నాయకుల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, ప్రజాక్షేత్రంలో కూటమి నాయకులకు సరైన సమయంలో ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని వేణు రెడ్డి పేర్కొన్నారు.

హిందూపురం మున్సిపల్ చైర్మన్ గా మంజునాథ్

-మెజార్టీ వార్డుల్లో కూటమి అభ్యర్థుల గెలుపు -స్వతంత్ర అభ్యర్థులుగా ఇద్దరి విజయం





ప్రజాభూమి, హిందూపురం టౌన్

తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి హిందూపురం నియోజకవర్గం ఆ పార్టీకి పట్టుకొమ్మగా ఉంటోంది. అప్పటినుండి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తూ వస్తున్నారు. దీనికి తోడు స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో సైతం మెజార్టీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తున్నారు. తాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఊహించినట్లుగానే ముద్దిరెడ్డిపల్లికి చెందిన కూటమి అభ్యర్థి పిఎస్ మంజునాథ్ మున్సిపల్ చైర్మన్ గా ఘనవిజయం సాధించారు. తెలుగుదేశం పార్టీ నుండి చైర్మన్ స్థానం కోసం నలుగురు పోటీ పడ్డప్పటికీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మంజునాథ్ వైపే మొగ్గుచూపి ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. దీనికి తోడు వైకాపా మైనార్టీ ఓట్ల ద్వారా లబ్ధి పొందవచ్చు అన్న ఉద్దేశంతో ఆ వర్గానికి చెందిన షాజీయాను మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బరిలో నిలిపింది. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తో పాటు ఆయన సతీమణి వసుంధర దేవి స్థానిక ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, పావులూరి శ్రీనివాసరావు, బాలాజీ తదితర టిడిపి నేతలు మంజునాథ్ విజయం కోసం తీవ్రస్థాయిలో వ్యూహాలు రచిస్తూ తమదైన శైలిలో ప్రచారం సాగించారు. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగిన కోట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన పీఎస్ మంజునాథ్ ఘన విజయం సాధించగా ఆయనకు మున్సిపల్ ఎన్నికల అధికారి మల్లికార్జున ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. మెజారిటీ వార్డుల్లో సైతం కూటమి అభ్యర్థులే విజయం సాధించగా రెండు వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. హిందూపురం మున్సిపాలిటీలోని 52 వార్డుల్లో వారీగా గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

1వ వార్డు -- జనసేన పార్టీ
2వ వార్డు -- తెలుగుదేశం,
3వ వార్డు -- తెలుగుదేశం,
4వ వార్డు -- తెలుగుదేశం,
5వ వార్డు -- తెలుగుదేశం,
6వ వార్డు -- వైఎస్సార్ కాంగ్రెస్, 7వ వార్డు -- టిడిపి ఏకగ్రీవం, 8వ వార్డు -- తెలుగుదేశం,
9వ వార్డు -- వైఎస్సార్ కాంగ్రెస్, 10వ వార్డు -- తెలుగుదేశం,
11వ వార్డు -- టిడిపి, ఏకగ్రీవం, 12వ వార్డు --వైయస్సార్ కాంగ్రెస్,
13వ వార్డు -- భారతీయ జనతా పార్టీ, 14వ వార్డు -- తెలుగుదేశం, 15వ వార్డు -- తెలుగుదేశం పార్టీ, 16వ వార్డు -- భారతీయ జనతా పార్టీ, 17వ వార్డు -- భారతీయ జనతా పార్టీ, 18వ వార్డు -- స్వతంత్ర అభ్యర్థి, 19వ వార్డు -- వైఎస్సార్ కాంగ్రెస్, 20వ వార్డు -- తెలుగుదేశం, 21వ వార్డు -- వైఎస్సార్ కాంగ్రెస్, 22వ వార్డు -- వైఎస్సార్ కాంగ్రెస్, 23వ వార్డు -- వైఎస్సార్ కాంగ్రెస్,
24వ వార్డు -- జనసేన, 25వ వార్డు -- తెలుగుదేశం, 26వ వార్డు -- తెలుగుదేశం, 27వ వార్డు -- తెలుగుదేశం, 28వ వార్డు -- తెలుగుదేశం,
29వ వార్డు -- తెలుగుదేశం, 30వ వార్డు -- తెలుగుదేశం, 31వ వార్డు -- జనసేన, 32వ వార్డు -- తెలుగుదేశం, 33వ వార్డు -- తెలుగుదేశం, 34వ వార్డు -- వైఎస్సార్ కాంగ్రెస్, 35వ వార్డు -- తెలుగుదేశం, 36వ వార్డు -- వైఎస్సార్ కాంగ్రెస్,
37వ వార్డు -- తెలుగుదేశం, 38వ వార్డు -- తెలుగుదేశం పార్టీ, 39వ వార్డు -- భారతీయ జనతా పార్టీ, 40వ వార్డు -- స్వతంత్ర అభ్యర్థి, 41వ వార్డు -- వైఎస్సార్ కాంగ్రెస్, 42వ వార్డు -- తెలుగుదేశం, 43వ వార్డు -- వైఎస్సార్ కాంగ్రెస్,
44వ వార్డు -- తెలుగుదేశం , 45వ వార్డు -- తెలుగుదేశం, 46వ వార్డు -- తెలుగుదేశం,
47వ వార్డు -- జనసేన, 48వ వార్డు -- తెలుగుదేశం, 49వ వార్డు -- తెలుగుదేశం,
50వ వార్డు -- తెలుగుదేశం,
51వ వార్డు -- తెలుగుదేశం, 52వ వార్డు -- జనసేన పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు.

రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్‌లో చంద్రగిరి ప్రభుత్వ బాలుర కళాశాల విద్యార్థుల సత్తా..! - రెండు స్వర్ణాలు, ఒక రజతం కైవసం..

కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ.. జాతీయ స్థాయికి ఇద్దరు విద్యార్థులు ఎంపిక..

అండర్-17 విభాగంలో బంగారు పతకాలు సాధించిన కే. సంతోష్, పి. చైతన్య..

అండర్-19 విభాగంలో రజత పతకం కైవసం చేసుకున్న భువనేశ్వర్..

విజేతలను, శిక్షణనిచ్చిన పీడీ వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుమ్మడి శ్రీప్రకాష్..





ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

తిరుపతి జిల్లా చంద్రగిరిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో తమ ప్రతిభను చాటి కళాశాల కీర్తి ప్రతిష్టలను సమున్నతంగా నిలిపారు. కాకినాడ వేదికగా అక్టోబర్ 9, 10, 11 తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-17, అండర్-19 వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో చంద్రగిరి విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి బంగారు, రజత పతకాలను కైవసం చేసుకున్నారు.

బంగారు పతకాలతో జాతీయ స్థాయికి:

అండర్-17 విభాగంలో కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం హెచ్.ఇ.సి విద్యార్థి కే. సంతోష్, ప్రథమ సంవత్సరం హెచ్.ఇ.సి విద్యార్థి పి. చైతన్యలు అద్భుతమైన ప్రదర్శనతో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలను (గోల్డ్ మెడల్స్) సాధించారు. రాష్ట్రస్థాయిలో స్వర్ణ పతకాలు కైవసం చేసుకోవడమే కాకుండా, వీరు జాతీయ స్థాయి (నేషనల్స్) వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు ఎంపికై సత్తా చాటారు.

అలాగే అండర్-19 విభాగంలో ద్వితీయ సంవత్సరం ఎం.పి.సి విద్యార్థి భువనేశ్వర్ తీవ్రమైన పోటీని తట్టుకుని ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకాన్ని (సిల్వర్ మెడల్) సొంతం చేసుకున్నారు.

విజేతలకు, పీడీకి ఘన సన్మానం:

రాష్ట్రస్థాయిలో బంగారు, రజత పతకాలు సాధించి కళాశాలకు విశేష ఖ్యాతిని తెచ్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుమ్మడి శ్రీప్రకాష్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ, వారికి పటిష్ఠ శిక్షణ అందించి పతకాల సాధనలో కీలకపాత్ర పోషించిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) వెంకటేశ్వర్లు గారిని ప్రిన్సిపాల్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

గ్రామీణ నేపథ్యం ఉన్న ప్రభుత్వ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని, రాబోయే నేషనల్స్ పోటీలలో కూడా రాణించి దేశస్థాయిలో విజేతలుగా నిలవాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
బుధవారం 04 నవంబరు 2026

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలనేపథ్యంలో.. స్థానిక సెలవులు..!

-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి



ప్రజాభూమి ప్రతినిధి,కడప : వైఎస్ఆర్ కడప జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో నవంబర్ 4, 5 తేదీల్లో స్థానిక సెలవులు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి మంగళవారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సవరించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 5న పోలింగ్, అవసరమైతే నవంబర్ 6న రీ-పోలింగ్, నవంబర్ 7న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు నవంబర్ 5న స్థానిక సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ నిర్వహణకు వినియోగించే ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలు, ఇతర భవనాలకు నవంబర్ 4, 5 తేదీల్లో సెలవులు వర్తిస్తాయన్నారు. అదేవిధంగా ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలకు నవంబర్ 5న సెలవు వర్తిస్తుందని తెలిపారు. ఎన్నికల పోలింగ్ కోసం నోటిఫై చేసిన ప్రాంతాల్లో నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం-1881 ప్రకారం కూడా స్థానిక సెలవు అమలులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, అన్ని శాఖల అధికారులు, రాజంపేట సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, విద్యాశాఖ, కార్మిక శాఖ సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఓటర్ల జాబితాలో పేర్ల జంపింగ్ పై జనసేన నాయకుడు శ్రీకాంత్ ఆందోళన

మాధవరం-1 ఓటర్ల జాబితాలో తప్పిదాలు.. కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం



ప్రజాభూమి, సిద్ధవటం: మాధవరం-1 మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఓటు హక్కు కలిగిన పలువురు ఓటర్ల పేర్లు ఓటర్ల జాబితాలో ఒకబూతునుండి మరొకబూతులోకి సంబంధం లేని ఇతర పోలింగ్ కేంద్రాలకు మారడం పట్ల సిద్ధవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీలేఖ భర్త, జనసేన నాయకుడు దేరంగుల శ్రీకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం మాధవరం-1 గ్రామంలో ఆయన మాట్లాడుతూ, ఏళ్లుగా అదే గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న వారి పేర్లు సైతం స్థానిక పోలింగ్ బూత్‌లో కాకుండా ఇతర ప్రాంతాల జాబితాల్లో నమోదయ్యాయని తెలిపారు. దీంతో ఓటర్లు తమ ఓటు ఎక్కడ ఉందో తెలియక అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఓటర్ల గుర్తింపు, ఇంటింటి సర్వే నిర్వహణలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్లే ఇలాంటి తప్పిదాలు చోటుచేసుకున్నాయని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరికీ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ఓటర్ల జాబితాలో జరిగిన తప్పిదాలను సరిచేసి అర్హులైన ప్రతి ఓటరుకు న్యాయం చేయాలని కోరుతూ లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించనున్నట్లు దేరంగుల శ్రీకాంత్ తెలిపారు.

రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఆర్కే వ్యాలీ జట్టు ఘన విజయం

- 22 పతకాలు కైవసం.. జూనియర్ బాలికల విభాగంలో టీమ్ ఛాంపియన్‌షిప్



ప్రజాభూమి, వేంపల్లె

ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో అక్టోబర్ 3, 4 తేదీల్లో నిర్వహించిన 13వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి క్లాసిక్, ఎక్విప్డ్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్ క్రీడాకారులు ఘన విజయం సాధించారని విశ్వవిద్యాలయ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ్ ప్రకాష్ తెలిపారు. పవర్ లిఫ్టింగ్‌లో భాగమైన బెంచ్ ప్రెస్ పోటీల్లో క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతూ 13 బంగారు, 4 వెండి, 5 కాంస్య పతకాలతో కలిపి మొత్తం 22 పతకాలు కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. జూనియర్ బాలికల విభాగంలో టీమ్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోగా, సబ్ జూనియర్ బాలికల విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. ఎం. రాఘవేంద్ర జూనియర్ స్ట్రాంగ్‌మన్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం పొందారు. వ్యక్తిగత విభాగాల్లో సంధ్య పంచేటి, గర్విత తివారీ, మేఘన రెండేసి బంగారు పతకాలు సాధించగా, సువర్ణ బెంగళూరు ఒక బంగారు, ఒక వెండి పతకం కైవసం చేసుకున్నారు. జి.వి.ఎల్. సుప్రజ, పి. వైష్ణవి వెండి పతకాలు సాధించగా, వై. జశ్వంత్, సన్నీ మెడబాల, వెన్నెల కాంస్య పతకాలు గెలుచుకున్నారు. ఈ విజయాలకు కోచ్ బాల గోవింద్ తివారీ అందించిన శిక్షణ, మార్గదర్శకత్వం ఎంతగానో దోహదపడిందని డైరెక్టర్ తెలిపారు. విజేతలైన విద్యార్థులు, కోచ్‌తో పాటు సహకరించిన సిబ్బందిని విశ్వవిద్యాలయ యాజమాన్యం అభినందించింది.

పులివెందుల మున్సిపల్ పోరులో వైకాపాకు మూడు వార్డులే దక్కాయి

మిగిలిన చోట కూటమి జోరు

20 వార్డుల్లో పోలింగ్.. 17 చోట్ల కూటమి గెలుపు, 3 చోట్ల మాత్రమే వైకాపా విజయం

ప్రజలు మా వెంటే ఉన్నారు.. సజావుగా ఎన్నికలు జరిగి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్న వైకాపా నేతలు





ప్రజాభూమి, పులివెందుల:

పులివెందుల పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ రేపాయి. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో ఈ ఎన్నికలపై అందరి దృష్టి పడింది. అయితే ఫలితాల్లో వైకాపా కేవలం మూడు వార్డులతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.మొత్తం 40 వార్డులకు గాను 20 వార్డులు ఏకగ్రీవం కావడంతో మిగిలిన 20 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించారు. ఈ 20 వార్డుల్లో పోటీ హోరాహోరీగా సాగింది. చివరకు 17 వార్డుల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించగా, కేవలం 3 వార్డుల్లో మాత్రమే వైకాపా అభ్యర్థులు గెలుపొందారు.పట్టణంలోని భాకరాపురం 15వ వార్డులో మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్ టీడీపీ అభ్యర్థి పెద్దింటి శివపై 357 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ వార్డులో మొదటి నుంచి వరప్రసాద్ కు మంచి ఆదరణ కనిపించింది.21వ వార్డులో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి టీడీపీ అభ్యర్థి ఆర్. అంకిరెడ్డిపై 346 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తనకు అండగా నిలిచిన ప్రతి ఓటరుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పట్టణం లోని 6వ వార్డులో పార్నపల్లి ఝాన్సీ టీడీపీ అభ్యర్థి బాలుడుపై 456 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొం దారు. ఈ ఎన్నికల్లో ఇదే అత్యధిక మెజార్టీగా నిలిచింది. ఈ సందర్భంగా విజయం సాధించిన ముగ్గురు వైకాపా అభ్యర్థులు మాట్లాడుతూ వార్డులో ప్రజలు తమపై నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. పులివెందుల పట్టణంలో సజావుగా ఓట్లు జరిగి ఉంటే మొత్తం వైకాపానే కైవసం చేసుకు నేదని, ప్రజలు వైకాపా వైపే ఉన్నారని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో వార్డుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

మద్యం మత్తులో అదుపుతప్పి కిందపడిన యువకుడు

- ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు.. కడప రిమ్స్‌కు తరలింపు



ప్రజాభూమి, సిద్ధవటం: మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతూ అదుపుతప్పి కిందపడటంతో ఓ యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన సిద్ధవటం మండలంలో చోటుచేసుకుంది. వివరా ల్లోకి వెళితే.. కడప నుంచి బద్వేల్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మున్నంగి శివ అనే యువకుడు సిద్ధవటం--బద్వేల్ ప్రధాన రహదారిలోని సాహెబ్ బావి కొత్త బ్రిడ్జి నమీవంలో వాహనంపై నియం త్రణ కోల్పోయి కిందప డిపోయాడు. ఈ ప్రమా దంలో అతడికి బలమైన రక్తపు గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రుడిని ఆటోలో సిద్ధవటం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్‌లో కడప రిమ్స్‌కు తరలించారు. ఈ ఘటనపై సిద్ధవటం పోలీసులు విచారణ చేపట్టారు.

సాక్షి మ్యాథ్ బీ పోటీల్లో చైతన్య విద్యార్థుల ప్రతిభ

- జిల్లా స్థాయి క్వార్టర్ ఫైనల్స్‌కు 30 మంది ఎంపిక



ప్రజాభూమి, వేంపల్లె

సాక్షి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాక్షి మ్యాథ్ బీ గణిత పోటీల్లో వేంపల్లె శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన ప్రాథమిక రౌండ్‌లో 30 మంది విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లా స్థాయి క్వార్టర్ ఫైనల్స్‌కు ఎంపికైనట్లు పేర్కొన్నారు. 1 నుంచి 10వ తరగతి విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి, ఏకాగ్రత, ఖచ్చితత్వం, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. విద్యార్థుల తరగతుల ఆధారంగా నాలుగు కేటగిరీల్లో పోటీలు నిర్వహించగా.. కేటగిరీ-1లో ఆరు గురు, కేటగిరీ-2లో తొమ్మిది మంది, కేటగిరీ-3లో పది మంది, కేటగిరీ-4లో ఐదుగురు విద్యార్థులు తదుపరి దశకు అర్హత సాధించారు. జిల్లా స్థాయి క్వార్టర్ ఫైనల్స్‌లో పాల్గొనే విద్యార్థులు పాఠశాల యూనిఫామ్, గుర్తింపు కార్డుతో హాజరుకానున్నారు. ఈ సందర్భంగా 30 మంది విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు అభినందించి, తదుపరి దశ పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

సంక్షేమం, అభివృద్ధికి ప్రజల మద్దతు.. పార్నపల్లెలో కూటమి ప్రచారం

సింహాద్రిపురం జడ్పీటీసీ మారెడ్డి భరత్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల:

లింగాల మండలంలోని పార్నపల్లె గ్రామంలో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి యమ్మనూరు సరళా దేవి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహిం చిన సింహాద్రిపురం జడ్పీటీసీ సభ్యుడు మారెడ్డి భరత్ రెడ్డి, జొన్నలగడ్డ ధనుంజయ నాయుడు (పార్నపల్లె ధన), పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి, లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు యమ్మనూరు విశ్వనాథ రెడ్డి, లింగాల మండల సింగిల్ విండో అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు తెలియజేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలను కలిసి కూటమి జడ్పీటీసీ అభ్యర్థి యమ్మనూరు సరళ దేవికి మద్దతు తెలిపి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

పులివెందుల ప్రాంతాభివృద్ధే మా ధ్యేయం

- బీటెక్ రవి, మారెడ్డి లతా రెడ్డి

పులివెందుల జడ్పీటీసీ అభ్యర్థి బొంగాని భారతి యాదవ్ కు మద్దతుగా ప్రచారం



ప్రజాభూమి, పులివెందుల:

పులివెందుల మండల జడ్పీటీసీ అభ్యర్థి బొంగాని భారతి యాదవ్ కు మద్దతుగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి.ఈ ప్రాంతంలోని ఎర్రబల్లె చెరువుకు నీటి అవసరం అత్యంత కీలకమని, కుప్పం ప్రాంతానికి వెళ్లే నీటిని గేట్లు ఎత్తి డైవర్ట్ చేసి ఎర్రబల్లె చెరువు నింపే బాధ్యతను తాము తీసుకున్నా మని తెలిపారు.ఎలక్షన్లు వస్తుంటాయి, పోతుంటాయి కానీ ప్రాంత అభివృద్ధి, చెరువులు నిండడం మరియు ప్రజల సంక్షేమం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎంతగా విన్నవించుకున్నా పట్టించుకోలేదని, కానీ ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో కూటమి నాయకుల సహకారంతో చెరువులు నింపేందుకు మరియు ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. స్థానిక రైతులు, ప్రజలు పార్టీల కంటే ప్రాంత అభివృద్ధి కోసం తమకు సహకరించాలని కోరుతూ, రాబోయే రోజుల్లోనూ ఈ ప్రాంతం కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పులివెందుల మండల అధ్యక్షుడు మర్తల జగన్మోహన్ రెడ్డి, ఈ కొత్తపల్లె ఎంపీటీసీ పుష్పనాథ రెడ్డి, పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి, యోగానంద రెడ్డి, బాబు రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో కూటమి అభ్యర్థుల తరపున విస్తృత ప్రచారం

చిన్నకొత్తపల్లి, గంగపేరూరు, ఇబ్రహీంపేట గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టిన అతికారి కృష్ణ

చివరి రోజు ప్రచారన్ని హోరెత్తించిన రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త



ప్రజాభూమి, ఒంటిమిట్ట : ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో చివరి రోజు ప్రచారంలో భాగంగా ఒంటిమిట్ట మండలంలో కూటమి అభ్యర్థుల తరపున రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని చిన్నకొత్తపల్లి, గంగపేరూరు, ఇబ్రహీంపేట తదితర గ్రామాల్లో పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి కోనేటి హరి వెంకటరమణ, జడ్పీటీసీ అభ్యర్థి కదిరి విజయమ్మలను పరిచయం చేస్తూ వారి తరపున ఓట్లు అభ్యర్థించారు. ఎంపీటీసీ అభ్యర్థి కోనేటి హరి వెంకటరమణకు గాజు గ్లాసు గుర్తుపై, జడ్పీటీసీ అభ్యర్థి కదిరి విజయమ్మకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి మద్దతు తెలపాలని ప్రజలను కోరారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని వివరిస్తూ, ప్రజలు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నవంబర్ 5న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని గోమాత మృతి



ప్రజాభూమి, సిద్ధవటం: ద్విచక్ర వాహనం ఢీకొనడంతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గోశాలకు చెందిన గోమాత మృతి చెందింది. ఈ ఘటన ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం రాత్రి చోటుచేసుకుంది. మొహద్దీన్ సాహెబ్ పల్లెలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గోశాలకు చెందిన గోమాతలు ప్రతిరోజూ కొండ ప్రాంతానికి మేతకు వెళ్లి తిరిగి గోశాలకు చేరుకుంటుంటాయి. ఈ క్రమంలో ఒక గోమాత కనిపించకపోవడంతో గోశాల నిర్వాహకులు సోమవారం రాత్రి వెతుకుతుండగా, మాధవరం హైవేపై ప్రమాదానికి గురై మృతి చెందినట్లు స్థానికులు సమాచారం అందించారు. భాకరాపేట నుంచి ద్విచక్ర వాహనంపై అతివేగంగా వస్తున్న మహేష్ అనే యువకుడు గోమాతను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు గోశాల ట్రస్ట్ అధినేత లక్ష్మీ నరసింహ స్వామి తెలిపారు. మృతి చెందిన గోమాతకు హిందూ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి, సిద్ధవటం మండలంలోని ఆవుల మారెమ్మ గుట్టపై దహన సంస్కారాలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

హృదయపేటలో వీధి దీపాలు వెలిగించిన స్వామిరంగారెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

బద్వేలు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామపంచాయతీ హృదయపేట గ్రామంలో వీధిదీపాలు వెలగక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన టీడీపీ నాయకులు కొత్తపల్లి స్వామిరంగారెడ్డి తక్షణమేకొత్తదీపాలు తెప్పించి వెలుగులు నింపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు సగిలి బాలుడు, సగిలి ఓబులేష్, కల్లూరి మస్తాన్ రెడ్డి, పోకల రమణయ్య, బాలయ్య, ప్రాన్సిస్, క్రిష్టయ్య పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-వరినారాల వరిశుభ్రతతోనే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు-డాక్టర్ శ్రీవిద్య



ప్రజాభూమి, సిద్ధవటం: తుఫాన్ ప్రభావం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య సూచించారు. మంగళవారం మాధవరం-1 గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ, గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల చుట్టూ, పూల మొక్కల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా పేరుకుపోయిన పేడ దిబ్బలను తొలగించి దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలతో బాధపడేవారు నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని కోరారు. ముఖ్యంగా వర్షాలు, తుఫాన్ల సమయంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాల్లో మనీ రిక్వెస్టులకు.. స్పందించవద్దు..

ప్రజలను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



ప్రజాభూమి ప్రతినిధి,కడప : సామాజిక మాధ్యమాల్లో జిల్లా కలెక్టర్ వారి పేరుతో.. పేక్ అకౌంట్ల ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నట్లు.. తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి తప్పుదు మెసేజీలకు ఎవరూ స్పందించవద్దని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మంగళవారం ఒక ప్రకటన ద్వారా ప్రజలను హెచ్చరించారు. తాజాగా.. తన పేరుతో వాట్సాప్ బిజినెస్ అకౌంట్ ద్వారా.. డబ్బులు అడుగుతున్నట్లు కూడా తమ దృష్టికి వచ్చిందని.. ఇలాంటి ఫేక్ అకౌంట్ల రిక్వెస్టులకు ఎవరూ కూడా స్పందించ వద్దని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలను హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మెసేజీలు ఎవరికైనా వస్తే.. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలియజేయాలని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై జిల్లా సైబర్ పోలీసు యంత్రాంగం ప్రత్యేక నిఘా ఉంచిందని.. నేరాలకు పాల్పడే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 04 నవంబరు 2026

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు బత్తలవల్లం విద్యార్థిని షాహిన్ ఎంపిక

ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్-14 జట్టులో చోటు.. పాడేరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం



ప్రజా భూమి ప్రతినిధి: వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సి హెచ్. షాహిన్ వాలీబాల్ క్రీడలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. పాఠశాల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించిన షాహిన్, ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపికల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్-14 వాలీబాల్ జట్టులో స్థానం సంపాదించింది. ఈ నెల 11వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో షాహిన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనుంది.గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకే కాకుండా గ్రామానికి కూడా గర్వకారణంగా నిలిచింది. విద్యార్థినిలోని క్రీడా ప్రతిభను గుర్తించి నిరంతరం శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయుడు బి. కుమార్ కృషి అభినందనీయమని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతోనే క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన షాహిన్‌ను, శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయుడు బి. కుమార్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయసుధతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు. రానున్న రాష్ట్రస్థాయి పోటీల్లోనూ షాహిన్ ప్రతిభ కనబరిచి పతకం సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు

రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం..!



ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి :

చంద్రగిరి మండలం, బందారుపల్లి, రంగం పేట గ్రామాలలో మోహన్ బాబు విశ్వవిద్యాలయానికి చెందిన ఎంబీ స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో, బయోటెక్నాలజీ విభాగం సహకారంతో మంగళవారం రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. వేమారెడ్డి హేమలత మాట్లాడుతూ, రుతుక్రమం ప్రారంభమైన ఐదవ రోజున స్వీయ రొమ్ము పరీక్ష చేసుకోవాలని, అసాధారణ మార్పులు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామీణ మహిళల్లో వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. షణ్ముగం, బి. అశ్విని తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలపురంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార జోరు

మణి నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం.. ఓటర్లను కలుస్తూ మద్దతు కోరుతున్న పార్టీ శ్రేణులు



ప్రజా భూమి ప్రతినిధి: బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని వేణుగోపాలపురం పంచాయతీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మణి నాయుడు ఆధ్వర్యంలో ఎంపీటీసీ అభ్యర్థి పిడుగు రాణెమ్మ. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. పంచాయతీలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మండలాధ్యక్షుడు మణి నాయుడు నాయకత్వంలో స్థానిక నాయకులు బొమ్మినేని మునిరత్నం నాయుడు బొమ్మినేని రమేష్ నాయుడు పిడుగు కేశవులు కార్యకర్తలు కలిసికట్టుగా ప్రచారాన్ని కొనసాగిస్తుండటంతో వేణుగోపాలపురం పంచాయతీలో ఎన్నికల సందడి నెలకొంది. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఓటరును కలవడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.

జనసేన స్థానిక సంస్థల ఎన్నికలు ప్రచారం జోరు

చిటత్తూరు ఎంపీటీసీ సెగ్మెంట్ లో జనసేనకు బ్రహ్మరథం: దండి నరేంద్ర
– స్థానికుడైన యానాది మణి అభ్యర్థిత్వాన్ని మనస్ఫూర్తిగా స్వాగతించిన ప్రజలు

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు



శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, చిటత్తూరు ఎంపీటీసీ సెగ్మెంట్ లోని చిటత్తూరు, కారకొల్ల, దొంగలముడూరు శివనాథపాలెం లో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం విస్తృతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థి యానాది మణి"ని గాజు గ్లాసు గుర్తుపై, తెలుగుదేశం పార్టీ బలపరిచిన జడ్పీటీసీ అభ్యర్థి మునిరాజా నాయుడు"ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రతి కుటుంబాన్ని కోరడం జరిగింది. స్థానికుడైన యానాది మణి అభ్యర్థిత్వాన్ని మాస్ఫూర్తిగా స్వాగతించిన ప్రజలు. ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శ్రీ కాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు మరియు చిటత్తూరు ఎంపీటీసీ సెగ్మెంట్లోని ప్రజలందరికీ జనసేన తరపున నా హృదయపూర్వక ధన్యవాదాలు. సమిష్టిగా పనిచేద్దాం -- మన జనసేన ఎంపీటీసీ మరియు టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపిద్దాం అని జనసేన నాయకులు, శ్రీ కాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త దండి నరేంద్ర పిలుపునిచ్చారు.

ఓట్ల లెక్కింపు కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చేపట్టిన భద్రతా ఏర్పాట్లలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, మరియు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరులోని పివికేఎన్ ప్రభుత్వ కళాశాల, పలమనేరులోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ గదులు, స్ట్రాంగ్ రూమ్ పరిసరాలు, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపిఎస్ మాట్లాడుతూ... ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరపున అన్ని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసి, పోలీసు అధికారులు, సిబ్బందితో నిరంతరం బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలను సీసీ కెమెరాల నిఘాలో ఉంచడంతో పాటు, కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.

కౌంటింగ్ కేంద్రాల వద్దకు అనుమతి ఉన్న వ్యక్తులను మాత్రమే అనుమతించాలని, ట్రాఫిక్ నియంత్రణ మరియు మళ్లింపు చర్యలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో అమలులో ఉన్న 144 సెక్షన్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒకచోట గుమిగూడరాదని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐఎస్ఐ మాట్లాడుతూ... ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, నిష్పక్షపాతంగా మరియు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

కౌంటింగ్ విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, ఇతర సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి దశను నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి ఏజెంట్లు ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని, ఎన్నికల ఫలితాల అనంతరం కూడా సంయమనం పాటించి జిల్లాలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు సహకరించాలని కోరారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తయ్యేలా పోలీస్ మరియు ఎన్నికల యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నాయని, ప్రజలు, రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

రోగి భద్రతలో అనస్థీషియా వైద్యుల పాత్ర కీలకం

-అపోలో యూనివర్సిటీలో ఘనంగా అనెస్కేర్--2026 వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి,చిత్తూరు,



ది అపోలో యూనివర్సిటీలో మంగళవారం అనస్థీషియా దినోత్సవం -- అనెస్కేర్--2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. డివిజన్ ఆఫ్ అలైడ్ హెల్త్ సైన్సెస్, అనస్థీషియా అండ్ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలను ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనివర్సిటీ రిజిస్ట్రార్ అనిల్ కుమార్ ఎన్. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 'నిద్రలోనూ భద్రతే ప్రధానం' అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ వేడుకల్లో అనస్థీషియా వైద్య రంగంలో రోగి భద్రత, అత్యవసర వైద్య సేవలు, ఆధునిక వైద్య విధానాల ప్రాధాన్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన నిపుణుల ఉపన్యాసాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్, చిత్తూరు అనస్థీషియాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. సురేఖ 'ఆపరేషన్ థియేటర్ వెలుపల అనస్థీషియా సేవలు' అనే అంశంపై ప్రసంగించారు. అదే విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిల్ బాబు స్వర్ణ 'క్లిష్టమైన శ్వాసమార్గ నిర్వహణ విధానం' అనే అంశంపై ఉపన్యసించారు. ఈ సందర్భంగా అనస్థీషియా వైద్య సేవల్లో ఎదురయ్యే క్లిష్ట పరిస్థితులను గుర్తించడం, వాటిని సమర్థంగా నిర్వహించడంపై నిపుణులు వివరించారు. అనంతరం నిర్వహించిన 'టాలెంట్ అరేనా'లో విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో తమ ప్రతిభను చాటుకున్నారు. కార్యక్రమంలో అతిథి వక్తలు డాక్టర్ జి. సురేఖ, డాక్టర్ అనిల్ బాబు స్వర్ణలకు వారి విలువైన సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ రమేష్ ఎస్.వి., స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ రామయ్య ఇటుమల్ల, అలైడ్ హెల్త్ సైన్సెస్ హెచ్ఓడీ (ఇన్‌ఛార్జ్) డాక్టర్ చంద్రశేఖర్ ప్రియాంక పాల్గొన్నారు. కార్యక్రమ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రీతి.వి, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అనిత.జి, సమీర్ అహ్మద్ మీర్ వ్యవహరించారు. వర్క్‌షాప్ ఫెసిలిటేటర్‌గా స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌కు చెందిన ఈఎంటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సుభాశ్రీ.కె. వ్యవహరించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నాయుడుపేటలో తీవ్ర ఉద్రిక్తత.. కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసులకు, వైఎస్సార్‌సీపీ శ్రేణులకు మధ్య తీవ్ర తోపులాట

మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య అరెస్ట్ నేపథ్యంలో భగ్గుమన్న నిరసనలు -- అడ్డగించిన పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం.

ఖాకీల ఏకపక్ష వైఖరికి నిదర్శనంగా మారిన ఘర్షణ వాతావరణం -- దద్దరిల్లిన నాయుడుపేట కౌంటింగ్ ప్రాంతం.

ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న పోలీసుల తీరును ఖండించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, శ్రేణులు.



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు ఎన్నికల కౌంటింగ్ ఉద్రిక్తతలకు దారితీసింది. ఫలితాల వెల్లడి సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. తొలుత జరిగిన ఓట్ల లెక్కింపులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించినట్లు అధికారికంగా తేలింది. అయితే, దీనిపై ప్రతిపక్ష టీడీపీ అభ్యర్థి రీకౌంటింగ్ కోరడంతో అధికారులు మళ్లీ ఓట్లను లెక్కించారు.

ఆరు ఓట్ల తేడాతో ఫలితం తారుమారు

పునఃసమీక్ష అనంతరం టీడీపీ అభ్యర్థి కేవలం ఆరు ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు ప్రకటించడంపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు తీవ్ర ఆశ్చర్యం, అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ లెక్కింపు ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, నిబంధనల ప్రకారం మరోసారి పారదర్శకంగా రీకౌంటింగ్ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత – మాజీ ఎమ్మెల్యే అరెస్ట్

ఈ వివాదం ముదిరిన తరుణంలో, పరిస్థితిని సమీక్షించేందుకు మరియు అధికారులతో మాట్లాడేందుకు కౌంటింగ్ కేంద్రం వద్దకు వెళ్తున్న సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. ఆయనను బలవంతంగా అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడంతో మున్సిపాలిటీ కార్యాలయం మరియు కౌంటింగ్ కేంద్రం వద్ద ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఘటనతో స్థానిక రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేగింది.

వరల్డ్ కరాటే ఛాంపియన్ షిప్- 2026

కోరమంగళ ఇండోర్ స్టేడియం ఎంజీఎం విద్యార్థి కే ప్రియదర్శిని మొదటి బహుమతి బంగారు పతకం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

బెంగళూరు లో అక్టోబర్ 30 నుండి నవంబర్ 1 వరకు జరిగిన అండర్ -7 లో శ్రీకాళహస్తి యం జి ఎం స్కూల్ రెండవ తరగతి విద్యార్థిని కె.ప్రియదర్శిని కరాటి లో మొదటి బహుమతి బంగారం పతకం సాధించింది. అలాగే కుమి టెలో మూడవ బహుమతి కాంస్య పతకం సాధించింది. ఎంజిఎం ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య మాట్లాడుతూ ఎంజిఎం ఇన్స్టిట్యూషన్స్ చదువులతో పాటు క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఈ సందర్భంగా క్రీడలలో ఇంకా ముందుకు వెళ్లాలని విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. ఈ పోటీల్లో కజకిస్థాన్, రష్యా మరెన్నో దేశాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య , హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు మరియు తల్లి దండ్రులు పాల్గొన్నారు.



సీపీఎం అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత ప్రజలదే



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు

పాత వీరాపురం ప్రాదేశిక నియోజకవర్గం నుండి ఎంపీటీసీ గా పోటీ చేస్తున్న సీపీఎం పార్టీ అభ్యర్థి చల్లా నరళ ను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలదేనని, మండల సమగ్రాభివృద్ధి కొరకు పోరాడుతూ ప్రజానీకానికి, రైతాంగానికి అండగా వున్న సీపీఎం పార్టీని ఆదరించాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అంగేరి వుల్లయ్య పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం పాతవీరాపురంలో అభ్యర్థితో కలిసి సీపీఎం నాయకులు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏ మాత్రం పూర్తి అధికారం లేనప్పుడే ప్రజల పక్షాన నిలబడి ప్రజా గొంతుకగా నిలిచిన కమ్యూనిస్టు పార్టీలకు ఆయా స్థానిక సంస్థలలో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తారని అన్నారు. నవంబర్ 5న జరిగే ఎంపీటీసీ ఎన్నికల్లో వరుస నంబర్ 2లో వున్న సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటు వేసి తమ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఎం నాయకులు గురవయ్య, రంగయ్య, కరిముల్లా, వెంకటేశ్వరరావు, వెంకటాద్రి, బోనువల్లి ఎంపీటీసీ చాముండేశ్వరి మరియు స్థానికులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
బుధవారం 04 నవంబరు 2026

జడ్పీటీసీ, ఎంపీటీసీఎన్నికల ర్యాలీలో భారీగా పాల్గొన్న కూటమిపార్టీనాయకులు.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట పట్టణంలో హోరెత్తిన కూటమి జడ్పీటీసీ అభ్యర్థి తేజోవతి ఎన్నికల ప్రచారంలో భాగంగా,పద్మ పిక్చర్ ప్యాలెస్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీఘనంగా నిర్వహించారు.

కూటమి అభ్యర్థులుగా ఎన్నికల బరిలో జడ్పిటిసి జి.పాల్యం తేజోవతి, ఎంపీటీసీ అభ్యర్థి బీడీ బాలాజీ విజయాన్ని ఆకాంక్షిస్తూ కూటమి నాయకులు రేణిగుంట వ్యాపారస్తులు, ప్రజలు, వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి రిషితా రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, జడ్పీటీసీ అభ్యర్థి తేజోవతి, మరియు రేణిగుంట మండల కూటమి నేతలు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

పద్మ హాల్ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ రేణిగుంట పట్టణంలోని పద్మ పిక్చర్ ప్యాలెస్ వద్ద నుండి ప్రారంభమైన ఎన్నికల ప్రచార ర్యాలీ, ఉత్సాహభరితమైన నినాదాల నడుమ కొనసాగింది. జిఎం స్ట్రీట్, బుగ్గ వీధి, రేణిగుంట బస్టాండు కూడలి నుంచి బజారు వీధి, మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ప్రచారం సాగింది. ప్రచార మార్గమంతటా స్థానిక ప్రజలు, వ్యాపారులు, మహిళలు కూటమి నాయకులకు, అభ్యర్థి తేజోవతికి పూలవర్షంతో ఘన స్వాగతం





పలుకుతూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కూటమినాయకులు ఇంటింటికి, ప్రతి దుకాణానికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ, కూటమి అభ్యర్థికి తేజ ఉతికి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప వ్యవధిలోనే ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి ఫలాలను, యువతకు ఉద్యోగాలు , వృద్ధాప్య పెన్షన్లు, అమ్మ ఒడి తదితర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసిందని తెలిపారు. "గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలు మరింత అభివృద్ధి సాధించాలన్నా, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందాలన్నా స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థుల గెలుపు ఎంతో అవసరమన్నారు. రేణిగుంట మండల అభివృద్ధి కోసం కమలం గుర్తుపై ఓటు వేసి, మన అభ్యర్థి తేజోవతిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు" కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ మాట్లాడుతూ, కేంద్రం మరియు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాల సహకారంతో రేణిగుంట మండలాన్ని ఆదర్శమండలంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న అభ్యర్థి తేజోవతికి ఓటర్లు తమ అమూల్యమైన ఓటును వేసి అఖండ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల మరియు రేణిగుంట పట్టణ కూటమి నాయకులు భారీ ఎత్తున పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు.

బొజ్జల సుధీర్ రెడ్డి పిలుపు.. "జడ్పీటీసీ అభ్యర్థి రావిళ్ళ మునిరాజా నాయుడు ఎంపీటీసీ అభ్యర్థుల విజయం కోసం కదిలిన పసుపు సైన్యం

రావిళ్ళ మునిరాజా నాయుడు గెలుపు ఖాయం.. కూటమి చేసిన అభివృద్ధే శ్రీరామరక్ష!

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

అభివృద్ధికి జైకొట్టిన తొట్టంబేడు.. నవంబర్ 5న సైకిల్ గుర్తుపై ఓటేసి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపిద్దాం! స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో కూటమి ఘనవిజయమే లక్ష్యంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం సరికొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సమర్థవంతమైన నాయకత్వంలో, జడ్పీటీసీ కూటమి అభ్యర్థి రావిళ్ళ మునిరాజా నాయుడు తో పాటు మండలంలోని ఎంపీటీసీ అభ్యర్థుల అందరి భారీ మెజార్టీ విజయమే ధ్యేయంగా తొట్టంబేడు మండలంలో వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలతో కలిసి చేపట్టిన భారీ బైక్ ర్యాలీ అత్యంత వైభవంగా జరిగింది. ఈ భారీ బైక్ ర్యాలీ ఎగువ సాంబయ్యపాలెం గ్రామం నుండి అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. అక్కడి నుండి బయలుదేరిన వేలాది బైక్‌ల సైన్యం దిగువ సాంబయ్యపాలెం, తొట్టంబేడు



ప్రధాన గ్రామం, పాతూరు, బసవయ్యపాలెం, జ్ఞానంబ కండిగ, కొత్త కండిగ మీదుగా కదలివెళ్లింది. ర్యాలీ సాగిన దారిపొడవునా కూటమి కార్యకర్తల ఈలలు, కేరింతలు, "జై తెలుగుదేశం – జై బొజ్జల సుధీర్ రెడ్డి" నినాదాలతో తొట్టంబేడు మండలం మారుమోగిపోయింది. ర్యాలీ సాగిన ప్రతి గ్రామంలోనూ స్థానిక ప్రజలు, వృద్ధులు, మహిళలు, యువత కూటమి నాయకులకు, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి హారతులు పడుతూ, పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ హయాం లో జరిగిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమ జీవితాల్లో వెలుగులు నింపాయని, అందుకే ఈ స్థానిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకే మా ఓటు అని గ్రామస్థులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితా రెడ్డి స్థానిక నాయకులు మాట్లాడుతూ, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అహరహం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాబోయే నవంబర్ 5వ తేదీన జరగనున్న ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థి రావిళ్ళ మునిరాజా నాయుడుని, అలాగే కూటమి తరఫున పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపుతో మండలంలో అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని స్పష్టం చేశారు. కూటమి శ్రేణుల ఐక్యత, ప్రజల నుండి లభిస్తున్న అపూర్వ ఆదరణ చూస్తుంటే ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు చూపుతున్న అభిమానం పట్ల మండల నాయకులు, కూటమి శ్రేణులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.

బొజ్జల రిషితా రెడ్డి ఎన్నికల సమరశంఖం.. జడ్పీటీసీ అభ్యర్థి రావిళ్ళ మునిరాజా నాయుడు గెలుపే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పసుపు జోరు!

సైకిల్ గుర్తుపై ఓటేసి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపిద్దాం

-ఇంటింటి ప్రచారంలో బొజ్జల రిషితా రెడ్డి ఘన పిలుపు!

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో కూటమి ఘనవిజయమే లక్ష్యంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం సరికొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఎన్నికల రణరంగాన్ని హోరెత్తించారు. జడ్పీటీసీ కూటమి అభ్యర్థి రావిళ్ళ మునిరాజా నాయుడు భారీ మెజార్టీ విజయమే ధ్యేయంగా, అలాగే ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా బొజ్జల రిషితా రెడ్డి పొయ్య కొత్తూరు, పొయ్య, కురవకానేరి, లింగమునాయుడుపల్లి, గుమ్మడిగుంట గ్రామాలతో పాటు ఆయా గ్రామాల ఎస్టీ మరియు ఎస్సీ కాలనీల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను ఆత్మీయంగా అభ్యర్థించారు. ఈ ప్రచారంలో



భాగంగా ప్రతి గ్రామంలోనూ, కాలనీల్లోనూ ప్రజలు మరియు మహిళలు బొజ్జల రిషితా రెడ్డికి, కూటమి నాయకులకు హారతులు పడుతూ, పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి, వెలుగులు నింపాయని, అందుకే ఈ స్థానిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకే మా ఓటు అని గ్రామస్థులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితా రెడ్డి స్థానిక నాయకులు మాట్లాడుతూ, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అహరహం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాబోయే నవంబర్ 5వ తేదీన జరగనున్న ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థి రావిళ్ళ మునిరాజా నాయుడుని, అలాగే కూటమి తరఫున పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపుతో మండలంలో అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని స్పష్టం చేశారు. కూటమి శ్రేణుల ఐక్యత, ప్రజల నుండి లభిస్తున్న అపూర్వ ఆదరణ చూస్తుంటే ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు చూపుతున్న అభిమానం పట్ల మండల నాయకులు, కూటమి శ్రేణులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తొట్టంబేడు మండలం జడ్పీటీసీ అభ్యర్థి ఉన్నం వాసుదేవ నాయుడు ప్రచారం జోరు

ఎంపీటీసీ అభ్యర్థులు రేవతి,తుపాకుల చెంచయ్య, కౌసల్య,కౌగిలి సుబ్రహ్మణ్యం, సి రజినీ

ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రార్థన

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కాసరం, గట్టిపూడి, రాంబట్లపల్లి, రాంబట్లపల్లి ఎస్సీ కాలనీ , పిల్లమేడు, పిల్లమేడు ఎస్సీ కాలనీ, గ్రామంలో మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె కాటంరెడ్డి పవిత్ర రెడ్డి మాజీ ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఒక మంచి మనసున్న నాయకుడు వాసుదేవ నాయుడు గారిని జడ్పిటిసి అభ్యర్థిగా అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుతున్నట్లు తెలిపారు. అలాగే జగనన్న ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ



పథకాల ద్వారా పేద ప్రజలకు అండగా ఉన్నారని కానీ నేడు రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదని అన్నారు. గడపగడపలో ప్రజలు ఎన్నో సమస్యలు తెలుపుతున్నారని వాళ్ళ బాధను అన్నింటిని ఓటు రూపంలో చూపించబోతున్నారు అన్నారు. జడ్పిటిసి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని మరోసారి కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి, రాఘవులు, ప్రసాద్, గౌస్ బాషా, శ్రీనివాసులు రెడ్డి, పావయ్య, రఘునాథ రెడ్డి ,శంకరయ్య, గురుమూర్తి ,జి శంకరయ్య, భూ చక్రం,బాబూజీ ,మోహన్ ,చెంచురామిరెడ్డి, సుబ్రహ్మణ్యం ,చెంచయ్య, చంద్ర, చెంచు రెడ్డి, వెంకటేష్, సుధాకర్ నాయుడు, హరిబాబు, మల్లీ నాయుడు ,మహాదేవరెడ్డి, బాలసుబ్రమణ్యం, బాబు, అక్కులయ్య ,వెంకటరత్నం, జగదీష్, రామయ్య ,బాబు, వెంకటసుబ్బయ్య, రాము, భాస్కర్, మనీ, జగదీష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల మున్సిపల్ పోరులో వైకాపాకు మూడు వార్డులే దక్కాయి.. మిగిలిన చోట కూటమి జోరు

ప్రజలు మా వెంటే ఉన్నారు.. సజావుగా ఎన్నికలు జరిగి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్న వైకాపా నేతలు

ప్రజాభూమి, పులివెందుల:

పులివెందుల పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ రేపాయి. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో ఈ ఎన్నికలపై అందరి దృష్టి పడింది. అయితే ఫలితాల్లో వైకాపా కేవలం మూడు వార్డులతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.మొత్తం 40 వార్డులకుగాను 20 వార్డులు ఏకగ్రీవం కావడంతో మిగిలిన 20 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించారు. 20 వార్డుల్లో పోటీ హోరాహోరీగా సాగింది. చివరకు 17 వార్డుల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించగా, కేవలం 3 వార్డుల్లో మాత్రమే వైకాపా అభ్యర్థులు గెలుపొందారు.పట్టణంలోని భాకరాపురం 15వ వార్డులో మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్ టీడీపీ అభ్యర్థి పెద్దింటి శివపై 357 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ వార్డులో మొదటి నుంచి వరప్రసాద్ కు మంచి ఆదరణ కనిపించింది.21వ వార్డులో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి టీడీపీ అభ్యర్థి ఆర్. అంకిరెడ్డిపై 346 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తనకు అండగా నిలిచిన ప్రతి ఓటరుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పట్టణంలోని 6వ వార్డులో పార్నపల్లి ఝాన్సీ టీడీపీ అభ్యర్థి బాలుడుపై 456 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు.ఎన్నికల్లో ఇదే అత్యధిక మెజార్టీగా నిలిచింది. ఈ సందర్భంగా విజయం సాధించిన ముగ్గురు వైకాపా అభ్యర్థులు మాట్లాడుతూ వార్డులో ప్రజలు తమపై నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పులివెందుల పట్టణంలో సజావుగా ఓట్లు జరిగి ఉంటే మొత్తం వైకాపానే కైవసం చేసుకునేదని, ప్రజలు వైకాపా వైపే ఉన్నారని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో వార్డుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

పులివెందుల ప్రజలు మార్పు కోరుకున్నారు.. అందుకే నన్ను భారీ మెజార్టీతో గెలిపించారు

పులివెందుల ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటా

- చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీతా కుమారి

40 ఏళ్ల పులివెందుల చరిత్రను తిరగరాశాం.. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం



ప్రజాభూమి, పులివెందుల:

పులివెందుల మున్సిపాలిటీ ప్రజలు మార్పు కోరుకొని తనను ఘన విజయంతో గెలిపించారని చైర్మన్ అభ్యర్థి గీతా కుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ బీటెక్ రవి ఆధ్వర్యంలో 40 ఏళ్ల పులివెందుల చరిత్రను తిరగరాయడం జరిగిందన్నారు. అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు తనపై నమ్మకంతో సైకిల్ గుర్తుకు ఓటు వేసినందుకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై, కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ ఘన విజయం ప్రజలదేనని, వారికి ఎప్పటికీ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని గీతా కుమారి పేర్కొన్నారు.

పుత్తేరి నుంచి ఎన్టీఆర్ నగర్ వరకు సైకిల్ ప్రభంజనం!

బి.ఎన్. కండ్రిగ మండలంలో మొదటి బూత్ నుంచి చివరి బూత్ వరకు టీడీపీ ఎన్నికల ప్రచార హోరు

తెలుగుదేశం పార్టీ తరపున నిలబడిన జడ్పిటిసి ఎంపీటీసీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన

ప్రజా భూమి ప్రతినిధి: బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది



మండలంలోని మొదటి బూత్ పుత్తేరి నుంచి చివరి బూత్ ఎన్టీఆర్ నగర్ వరకు సైకిల్ గుర్తు ప్రచారంతో టీడీపీ శ్రేణులు ఉత్సాహంగా ముందుకు సాగాయి. తలారి వెట్టు, వేణుగోపాలపురం, నెలవాయి తదితర గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు ఎం. సుధాకర్ నాయుడు, రవి నాయుడు, తుమ్మల రాజేందర్ నాయుడు, కల్లి వెట్టు భాస్కర్ రెడ్డి, తదితర ముఖ్య నాయకులు ప్రచార కార్యక్రమానికి నాయకత్వం వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ సైకిల్ గుర్తును విస్తృతంగా ప్రచారం చేశారు. నాయకులు, కార్యకర్తల సమిష్టి భాగస్వామ్యంతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. మొదటి బూత్ నుంచి చివరి బూత్ వరకు ఒకే నినాదం.. సైకిల్ గుర్తుకు ప్రచారం అన్నట్టుగా పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ముందుకు సాగాయి. కూటమి ప్రభుత్వానికి మద్దతుగా విజయ సంకేతాలు మోగిస్తూ, జై తెలుగుదేశం.. జై చంద్రబాబు అంటూ చేసిన నినాదాలు ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండలవ్యాప్తంగా వివిధ గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 10

బుధవారం 4 నవంబరు 2026

స్థానిక ఎన్నికల నేపథ్యంలో అడ్డతీగలలో వైన్ షాపులు బంద్

48 గంటల పాటు మద్యం విక్రయాలపై నిషేధం

అక్రమ విక్రయాలు, రవాణాపై కఠిన చర్యలు



ప్రజా భూమి ప్రతినిధి-అడ్డతీగల

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రమైన అడ్డతీగలలో మద్యం దుకాణాలు సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి పూర్తిగా మూతపడ్డాయి. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు మద్యం విక్రయాలపై నిషేధం విధించారు.ఎన్నికల నియమావళి ప్రకారం నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి నవంబర్ 5వ తేదీ సాయంత్రం 5 వరకు 48 గంటల పాటు మద్యం అమ్మకాలు నిలిపివేయనున్నారు. ఈ మేరకు వైన్ షాపులను మూసివేశారు.

నిషేధ సమయంలో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయించినా, నిల్వ చేసినా లేదా రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు నిబంధనలను పాటించాలని సూచించారు.

కూటమిపై చెక్కుచెదరని నమ్మకానికి నిదర్శనం ఈ విజయం

-మంత్రి కందుల దుర్గేష్

ప్రజాభూమి ప్రతినిధి-నిడదవోలు

నిడదవోలు మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను సాధారణ ఎన్నికలను మించిన ఘన విజయంతో ఆశీర్వదించిన రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి నిడదవోలు పట్టణ ప్రజానీకానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గత రెండున్నరేళ్ల కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి, సమర్థవంతమైన పాలనకు ఈ విజయం ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "నిడదవోలు పట్టణంలో మొత్తం 32 వార్డులకు గానూ 28 స్థానాల్లో కూటమి విజయం సాధించడం అభినందనీయం. జనసేన 14, టీడీపీ 13, బీజేపీ 1 స్థానంలో బంపర్ మెజార్టీతో గెలుపొందాయి. ఎలాంటి అడ్డంకులు లేకుండా అభ్యర్థుల ఎంపిక నుండి విజయం వరకు జనసేన, టీడీపీ, బీజేపీ నాయకత్వాలు చక్కని సయోధ్యతో పనిచేశాయి. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, బీజేపీ నాయకత్వం, నేను కలిసి వేసిన వ్యూహం ఈ రోజు సత్ఫలితాలను ఇచ్చింది.""మనోబలమే ఆస్తిగా, ఎటువంటి ఆర్థిక బలం, ఆర్భాటం లేని ఒక దళిత యువతి మురాల జ్యోతి... చర్చిపేట వీధుల్లో పుట్టి పెరిగి ఈ రోజు మున్సిపల్ చైర్ పర్సన్ స్థాయికి ఎదగడం నిడదవోలు చరిత్రలోనే అత్యంత గర్వకారణమైన క్షణం. 'సామాన్యులకు రాజ్యాధికారం కల్పించి ఉన్నత స్థానాల్లో కూర్చోబెట్టాలి' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పదే పదే చెప్పే మాటలను ఈ రోజు మేము నిజం చేసి చూపించాం. ఒక విద్యావంతురాలు, సామాన్య కుటుంబంలో పుట్టిన అమ్మాయి ప్రజా ప్రతినిధిగా ఎదగడాన్ని నిష్పక్షపాతంగా సమాజానికి చూపించిన మీడియా రంగానికి నా ప్రత్యేక ధన్యవాదాలు." అని మంత్రి దుర్గేష్ భావోద్వేగంతో తెలిపారు."ఇది అనుభవం, ఉత్సాహవంతమైన యువత కలగలిసిన అద్భుతమైన టీమ్. మహిళలు సరైన ఆలోచనలు చేస్తే ఒక ఇల్లు ఎంత అద్భుతంగా తీర్చిదిద్దబడుతుందో, విజయం సాధించిన మన మహిళా కౌన్సిలర్లు తమ వార్డులను కూడా అలాగే తీర్చిదిద్దుతారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ మహిళా శక్తితో త్వరలోనే 'నవ నిడదవోలు' రూపుదిద్దుకుంటుంది." అని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు."భారీ మెజార్టీ సాధించిన డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, బయ్యా రామలక్ష్మీలతో పాటు విజయం సాధించిన ప్రతి అభ్యర్థికి నా ప్రత్యేక అభినందనలు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలు చేయడం లేదు.. గెలిచామనే అహంకారాన్ని ఎవరూ తలకెక్కించుకోకూడదు. ప్రజాసేవే పరమావధిగా పనిచేయాలి. స్థానిక శాసనసభ్యుడిగా, కౌన్సిల్ ఎక్స్-అఫీషియో మెంబర్‌గా నేను కూడా ప్రతి అడుగులో భాగస్వామినై నిడదవోలును ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ అండతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాను." అని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ గెలిచిన విజేతలకు దిశానిర్దేశం చేశారు.

కౌంటింగ్‌లోనూ ప్రజాస్వామ్యం అపహాస్యం

వైఎస్సార్‌సీపీ నాయకులు ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధుల బృందం-తాడేపల్లి/నంద్యాల/కుప్పం:

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందని వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నామినేషన్ల ప్రక్రియ మొదలుకుని పోలింగ్ మరియు కౌంటింగ్ వరకు ప్రతి దశలోనూ అధికార పార్టీ అక్రమాలకు, దౌర్జన్యాలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. ప్రతిపక్ష అభ్యర్థులను, ఏజెంట్లను పోలీసుల సహకారంతో అడ్డుకుంటూ రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కుప్పంతో పాటు నందికొట్కూరులోనూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ అధికార బలంతో ఫలితాలను తారుమారు చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల తీర్పును అడ్డుకోవడానికి ఎటువంటి ప్రయత్నాలు చేసినా వాటిని తిప్పికొడతామని హెచ్చరించారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా ప్రజల మనసులో వైఎస్ జగన్ గారిపై ఉన్న ఆదరణను ఎవరూ చెరపలేరని స్పష్టం చేసారు.

స్థానిక ఎన్నికలతో చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడు : వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం ఏ స్థాయికి దిగజారిందో ఈ మున్సిపల్ ఎన్నికలే ప్రత్యక్ష నిదర్శనం. నేషనల్ మీడియా సైతం ఆంధ్ర ప్రదేశ్‌ను సౌత్ బీహార్‌తో పోలుస్తోందంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎంత దారుణమైన పరిస్థితుల్లో ఉందో అర్థం చేసుకోవాలి. ఎస్సీ నియామకం నుంచి నామినేషన్లు, స్క్రూటినీ, విత్‌డ్రాయల్స్, పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలోనూ చంద్రబాబు తన అధికార బలంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ప్రతి పక్ష అభ్యర్థుల నామినేషన్ పత్రాలను చించేయడం, అర్హతలు ఉన్నా అకారణంగా డిస్‌క్వాలిఫై చేయడం, అక్రమ కేసులతో అభ్యర్థులను పోటీ నుంచి తప్పించడం చంద్రబాబు మార్కు ఎన్నికల విధానంగా మారింది. పోలింగ్‌కు ముందే ఏజెంట్లను బెదిరించి, పోలీస్ స్టేషన్లకు తరలించి, టీడీపీ గూండాలతో దాడులు చేయించి పోలింగ్ బూత్‌లలో ప్రతిపక్ష ఏజెంట్లు లేకుండా చేశారు. ఓటర్లు ఓటు వేయడానికి రాకుండా పోలీసుల ద్వారా భయభ్రాంతులకు గురిచేయడం, బూత్ క్యాప్చరింగ్‌కు పాల్పడటం, పోలింగ్ ముగిసిన తర్వాత కూడా ఏజెంట్లను కొట్టి బయటకు పంపించడం దారుణం. పోలింగ్ శాతం తక్కువగా ఉన్న చోట్ల అకస్మాత్తుగా శాతాలను పెంచడం, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అక్రమాలకు పాల్పడటం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. కుప్పంలో వైఎస్సార్‌సీపీకి మూడు వార్డుల్లో అధిక్యం రావడంతో అభ్యర్థులను, కౌంటింగ్ ఏజెంట్లను బయటకు లాగి పంపించడం, కళ్యాణదుర్గం లోనూ ఇదే తరహా దౌర్జన్యాలకు పాల్పడ్డారు. చంద్రబాబు ప్రజాస్వామ్యానికి ఇచ్చే గౌరవం ఇదేనా? ఈరోజు కౌంటింగ్‌లోనూ ఏజెంట్లను బయటకు పంపించడం, అభ్యర్థులను లోపలికి రానివ్వకపోవడం, పలు కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం వంటి అక్రమాలు జరుగుతున్నాయి. పలమనేరు మున్సిపాలిటీలో రెండో రౌండ్‌లో వైఎస్సార్‌సీపీ చైర్మన్ అభ్యర్థికి 856 ఓట్ల ఆధిక్యం వచ్చినా ఫలితాన్ని ప్రకటించకుండా అధికారులను, పోలీసులను పంపించేసి బెదిరింపులకు దిగడం దేనికి సంకేతం? రాజకీయంగా ప్రజల మధ్య పోరాడే ధైర్యం లేక వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో గెలవాలనుకుంటున్న చంద్రబాబుకు చివరకు మిగిలేది ప్రజాస్వామ్య హంతకుడు అనే పేరే. ప్రజలకు స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు, అభ్యర్థులకు పోటీ చేసే హక్కు కల్పించాలి. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తుంది.

ప్రజల తీర్పును అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోం - వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి - కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియాతో మాట్లాడిన బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

నందికొట్కూరులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు 22 వార్డుల్లో గెలుపొందారు. ఇప్పటికే 22 మంది అభ్యర్థులకు డిక్లరేషన్ ఫారాలు ఇచ్చిన అధికారులు, మరో అభ్యర్థి గెలిచినా అతనికి డిక్లరేషన్ ఫారం ఇవ్వకుండా హోల్డ్‌లో పెట్టడం దుర్మార్గం. వైఎస్సార్‌సీపీ చైర్మన్ అభ్యర్థికి రెండు రౌండ్లు పూర్తయ్యేసరికి 1,200కు పైగా ఓట్ల మెజారిటీ వచ్చినప్పటికీ టీడీపీ నాయకులు రీకౌంటింగ్ పేరుతో అడ్డంకులు సృష్టించి, గంటల తరబడి కౌంటింగ్ నిలిపివేయడం వెనుక ఉద్దేశం ఏమిటి? కౌంటింగ్ కేంద్రంలోకి బయట వ్యక్తులు గోడలు దూకి చొరబడుతుంటే పోలీసులు వారిని అడ్డుకోవాలి కానీ, మమ్మల్ని చుట్టుముట్టి నిర్బంధిస్తే ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడగలుగుతారు? ప్రశాంతంగా జరిగిన ఎన్నికల వాతావరణాన్ని కావాలనే టీడీపీ నాయకులు చెడగొడుతున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగాం, ప్రజలను ఒప్పించుకుని ఎన్నికల్లో పోటీ చేశాం. ఇప్పుడు కూడా ప్రజల తీర్పును గౌరవించాల్సిన బాధ్యత టీడీపీకి లేదా? కలెక్టర్, ఎస్పీ, డీఐజీ వెంటనే జోక్యం చేసుకుని కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలి. ప్రజల తీర్పును అడ్డుకోవడానికి ఎవరైనా ప్రయత్నిస్తే మేము చూస్తూ ఊరుకోం. పదిమంది లాఠీ దెబ్బలైనా, రెండు తుపాకీ తూటాలైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా వచ్చాం. గెలిచిన అభ్యర్థులకు వెంటనే డిక్లరేషన్ ఫారాలు అందించి, చైర్మన్ అభ్యర్థి గెలుపును అధికారికంగా ప్రకటించాలి. ప్రజల తీర్పును గౌరవించకుండా అధికార బలంతో ఎన్నికల ఫలితాలను మార్చాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.

ముఖ్యమంత్రి నియోజకవర్గం కుప్పంలోనూ ప్రజాస్వామ్యం ఖూనీ - ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్

ముఖ్యమంత్రి నియోజకవర్గం కుప్పంలోనే పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. చంద్రబాబు తన రెండేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని చూపించి, ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగి గెలిచే ప్రయత్నం టీడీపీ నాయకులు చేయలేదు. ప్రజల మద్దతు లేదనే భయంతో నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ప్రతి దశలోనూ అడ్డంకులు సృష్టించారు. నామినేషన్ల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి స్క్రూటినీ, విత్‌డ్రాయల్స్ వరకు మా అభ్యర్థులను బెదిరించి, భయపెట్టి, దుర్భాషలాడి పోటీ నుంచి తప్పించే ప్రయత్నం చేశారు. ఇన్ని అడ్డంకులు ఎదురైనా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ధైర్యంగా ఎన్నికల్లో పోటీ చేసి చివరి ఘట్టమైన కౌంటింగ్ వరకు నిలబడ్డారు. కుప్పం మున్సిపాలిటీలో మొదటి రౌండ్‌లోనే 1, 2, 3, 5, 7, 8, 9, 12వ వార్డులతో సహా పలు వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఆధిక్యంలోకి రావడంతో టీడీపీ నాయకులు అరాచకాలకు తెరతీశారు. ప్రజలు వేసిన ఓట్లకు న్యాయం జరగకుండా కౌంటింగ్ ప్రక్రియను అడ్డుకున్నారు. కుప్పం కోసం ప్రత్యేకంగా ఎస్పీని నియమించామని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ ఎస్పీ కళ్ల ముందే రాజ్యాంగం ఖూనీ అవుతుంటే, లా అండ్ ఆర్డర్ మాత్రమే మా బాధ్యత, మిగతా విషయాలు ఆర్వో చూసుకుంటారనడం బాధ్యతారాహిత్యం. ప్రజల హక్కులను కాపాడటం పోలీసుల బాధ్యత కాదా?

అభివృద్ధిని చూపించి ఓటడిగే ధైర్యం లేక...

ఎన్నికల కమిషనర్ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత మరిచి టీడీపీకి అనుకూలంగా వ్యవహరించాడు. కౌంటింగ్ కేంద్రంలోకి వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి ఒక్క ఏజెంట్‌కే అనుమతిచ్చి, టీడీపీ అభ్యర్థికి ఇద్దరు ఏజెంట్లతో పాటు అభ్యర్థిని అనుమతించాడు. కలెక్టర్‌కు ఫోన్ చేసి మా అభ్యర్థులను బయటకు లాగి వేస్తున్నారని ఫిర్యాదు చేసినా స్పందన లేదు. కుప్పంలో చంద్రబాబు చేసిన అభివృద్ధి, రెండేళ్ల పాలన గురించి చెప్పుకుని ఓట్లు అడిగే ధైర్యం టీడీపీ నాయకులకు లేదు. ప్రజలు తమను ఆదరించలేదనే భయంతోనే ఇన్ని అరాచకాలు సృష్టించారు.

32కి 32 వార్డులు గెలిచామని ప్రకటించుకున్నా ప్రజలు ఆ ఫలితాలను నమ్మే పరిస్థితి లేదు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా వైఎస్ జగన్ గారిపై కుప్పం ప్రజల్లో ఉన్న ఆదరణను నిరూపించగలిగాం. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగి ఉంటే మొత్తం 19 వార్డుల్లోనూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులే గెలిచేవారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు, కౌంటింగ్ కేంద్రంలో ధైర్యంగా నిలబడిన ప్రతి ఏజెంట్‌కు పార్టీ తరఫున సెల్యూట్ చేస్తున్నాం. ఈరోజు ప్రజాస్వామ్యాన్ని అడ్డుకున్నవారికి రాబోయే సాధారణ ఎన్నికల్లో ప్రజలే తగిన విధంగా సమాధానం చెబుతారని వైసిపి నేతలు ఆరోపిస్తున్నారు.

నవంబర్ 4న ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవు

- విద్యార్థుల భద్రత దృష్ట్యా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ నిర్ణయం
- ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు వర్తింపు



ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

మురసు తుఫాన్ తీరం దాటిన అనంతరం ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని నవంబర్ 4వ తేదీ బుధవారం జిల్లావ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు.ఈ మేరకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు వర్తిస్తుందని స్పష్టం చేశారు. సంబంధిత యాజమాన్యాలు, అధికారులు ఈ ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థులు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు పంపవద్దని సూచించారు. వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలు, కాలువలు, చెరువులు, నీటి ప్రవాహాలు ఉన్న ప్రాంతాల వద్దకు పిల్లలు వెళ్లకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం జారీ చేసే సూచనలు, ఆదేశాలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనించాలని, అధికారులకు సహకరిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

రాజమౌమ్మంగిలో రసవత్తరంగా ఎన్నికల పోరు.. ఓటరు తీర్పు ఎటువైపు?

- అధికార కూటమి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చ
- గత జగన్ ప్రభుత్వ పథకాలను గుర్తుచేస్తున్న వైసీపీ
- ప్రజా సమస్యలపై పోరాటాలతో బరిలో సీపీఎం
- అనుభవం గెలుస్తుందా.. యువ నాయకత్వానికి అవకాశం దక్కుతుందా?

ప్రజాభూమి ప్రతినిధి-రాజమౌమ్మంగి

పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని రాజమౌమ్మంగి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల పోరు ఆసక్తికరంగా సాగుతోంది. నవంబర్ 5న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు గ్రామాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఒకవైపు, గత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అమలైన పథకాలు మరోవైపు ఎన్నికల చర్చలో నిలుస్తున్నాయి. ఇదే సమయంలో ప్రజా సమస్యలపై పోరాటాలను ముందుకు తెస్తూ సీపీఎం కూడా ఎన్నికల బరిలో నిలిచింది.

అధికార కూటమికి అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అంశాలు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ఈ ఎన్నికల్లో ప్రధాన చర్చనీయాంశాలుగా మారాయి. ఎన్టీఆర్ భరోసా కింద పెంచిన పింఛన్లు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్ల వంటి కార్యక్రమాలను కూటమి నాయకులు ప్రజల ముందుకు తీసుకెళ్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులు ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరా అన్న అంశాన్ని కూడా ఓటర్లు పరిశీలించనున్నారు. ప్రభుత్వ పథకాలు తమకు ఎంతవరకు అందుతున్నాయి, గ్రామాల్లో ఇంకా ఏ సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందన్న దానిపై ప్రజల అభిప్రాయాలు కీలకం కానున్నాయి.



గత జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వైసీపీ ఆశలు

గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అమలైన అమ్మఒడి, వైఎస్సార్ రైతు భరోసా, చేయూత, ఆసరా, విద్యాదీవెన, ఆరోగ్యశ్రీ, గ్రామ సచివాలయ వ్యవస్థ వంటి కార్యక్రమాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారంలో గుర్తుచేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, రైతులు, విద్యార్థులు, పేద కుటుంబాలకు అందించిన సంక్షేమ సహాయాన్ని ప్రస్తావిస్తున్నారు.అయితే గత ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో ఇప్పటికీ ఎలాంటి అభిప్రాయం ఉంది? అప్పటి సంక్షేమ కార్యక్రమాలు ప్రస్తుత స్థానిక ఎన్నికల్లో ఎంతవరకు ప్రాధాన్యం పొందుతాయి? అన్నది చర్చనీయాంశంగా మారింది. గత పాలనతో పాటు ప్రస్తుత ప్రభుత్వ పనితీరును కూడా ఓటర్లు బేరీజు వేసుకునే అవకాశం ఉంది.





ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా సీపీఎం

ప్రధాన పార్టీలకు భిన్నంగా సీపీఎం ప్రజా సమస్యలపై సాగించిన పోరాటాలను ప్రచారంలో ప్రస్తావిస్తోంది. గిరిజనుల హక్కులు, భూములు, ఉపాధి, రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి సమస్యల పరిష్కారానికి ప్రజలతో కలిసి పనిచేయాలనే విధానాన్ని ముందుకు తెస్తోంది. రాజమౌమ్మంగి మండలంలో గిరిజన సంఘాల కార్యకలాపాలు, ప్రజా సమస్యలపై చేపట్టిన ఆందోళనలు కూడా ఎన్నికల చర్చలో భాగమవుతున్నాయి. సంక్షేమ పథకాలతో పాటు తమ సమస్యలను నిరం తరం అధికారుల దృష్టికి తీసుకెళ్లే నాయకత్వం అవసరమని భావించే ఓటర్లకు సీపీఎం ఏ విధంగా తన విధానాలను వివరిస్తుందనేది ఆసక్తికరం.

రాజకీయ అనుభవమా.. కొత్త నాయకత్వమా?

ఈ ఎన్నికల్లో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకులతో పాటు తొలిసారిగా పోటీ చేస్తున్న యువ అభ్యర్థులు కూడా బరిలో ఉన్నారు. అనుభవజ్ఞులైన నాయకుల గత సేవలు, ప్రజలతో సంబంధాలు ఒక అంశమైతే, యువ అభ్యర్థుల ఆలోచనలు, గ్రామాభివృద్ధిపై వారి ప్రణాళికలు మరో అంశంగా నిలుస్తున్నాయి. ఎన్నికల్లో గెలుపోటములను స్వీకరించే తీరు కూడా కొత్తగా రాజకీయాల్లోకి వస్తున్న నాయకులకు ముఖ్యమైన అనుభవం కానుంది.

పార్టీలకతీతంగా స్థానిక సమస్యలపై దృష్టి

రాజమౌమ్మంగి మండలంలోని అనేక గ్రామాల్లో రహదారులు, తాగునీరు, వైద్య సదుపాయాలు, ఉపాధి వంటి సమస్యలు ప్రజల దైనందిన జీవితాలతో ముడిపడి ఉన్నాయి. ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థి పోటీ చేసినా ప్రజలకు అందుబాటులో ఉండటం, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారం కోసం కృషి చేయడం స్థానిక ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత. ఈ అంశాలపై అభ్యర్థులు ఇచ్చే హామీలు, వారి గత పనితీరు కూడా ఓటర్ల పరిశీలనలో ఉండనున్నాయి.

నవంబర్ 5న ప్రజల తీర్పు

ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంటున్న వేళ రాజమౌమ్మంగి మండలంలో రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. తెలుగుదేశం కూటమి ప్రస్తుత పాలనను, వైఎస్సార్ కాంగ్రెస్ గత సంక్షేమ కార్యక్రమాలను, సీపీఎం ప్రజా సమస్యలపై పోరాటాలను ప్రధానంగా ప్రస్తావిస్తున్నాయి. అయితే ప్రచారంలో వినిపించే మాటలకంటే ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పులు, గ్రామాల అభివృద్ధి, అభ్యర్థుల పనితీరును ఓటర్లు ఎలా అంచనా వేస్తారనేదే కీలకం.నవంబర్ 5న పోలింగ్ జరగనుండగా, 7న ఓట్ల లెక్కింపుతో ప్రజల నిర్ణయం వెల్లడికానుంది. అప్పటివరకు రాజమౌమ్మంగి రాజకీయ పోరుపై ఉత్కంఠ కొనసాగనుంది.

ప్రజాభూమి
పోలవరం
11
బుధవారం 4 నవంబరు 2026

వానను లెక్కచేయకుండా వైఎస్సార్‌సీపీ ప్రచార జోరు!

- సీతంపేటలో జోరువానలోనే బంధం విజయలక్ష్మి, సొదే చిరంజీవి ప్రచారం
- నిర్వాసితుల కాలనీల్లోనూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని విస్తృత ప్రచారం





నిర్వాసితుల కాలనీలో విస్తృత ప్రచారం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా కొనసాగుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు వానను సైతం లెక్కచేయకుండా గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం సీతంపేట గ్రామంలో జోరుగా వర్షం కురుస్తున్నప్పటికీ వైఎస్సార్‌సీపీ బలపరిచిన జడ్పీటీసీ అభ్యర్థిని బంధం విజయలక్ష్మి, ఎంపీటీసీ అభ్యర్థి సొదే చిరంజీవి ప్రచారం నిర్వహించారు. వర్షాన్ని లెక్కచేయకుండా గ్రామంలోని ప్రజలను కలుసుకుంటూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జడ్పీటీసీ అభ్యర్థిని బంధం విజయలక్ష్మిని, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఇదే క్రమంలో వి.ఆర్.పురం మండలం జీడిగుప్ప ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలోని పోల వరం నిర్వాసితులు నివాసం ఉంటున్న ఎటపా క మండలం కన్నాయిగూడెం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని ములకపల్లి గ్రామస్తులను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారం నిర్వహించారు. ములకపల్లి గ్రామా నికి చెందిన నిర్వాసితులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలప రిచిన ఎంపీటీసీ అభ్యర్థిని కథల అనసూర్యతో



పాటు వి.ఆర్.పురం మండల జడ్పీటీసీ అభ్యర్థిని బంధం విజయలక్ష్మికి మద్దతుగా నిలవాలని కోరారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపైనే వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుం దని నాయకులు ప్రజలకు వివరించారు. తమ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని హామీ ఇచ్చారు.

టేకులూరులో ముఖ్య కార్యకర్తలతో భేటీ

మరోవైపు కుందులూరు పంచాయతీ పరిధిలో

ని టేకులూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య కార్యకర్తలతో జడ్పీటీసీ అభ్యర్థిని బంధం విజయలక్ష్మి సమావేశమయ్యారు. ఎన్నికల ప్రచార సరళి, గ్రామాల్లో పార్టీకి ఉన్న మద్దతు, ఓటర్లను కలిసే విధానం తదితర అంశాలపై కార్యకర్తలతో చర్చించారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేలా కృషి చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ అభ్య ర్థుల ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పం దన లభిస్తోందని నాయకులు తెలిపారు. సీతం పేటలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిర్వ హించిన ప్రచారం, నిర్వాసితుల ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో సాగిన ప్రచారంతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. కార్యక్రమాల్లో వి.ఆర్.పురం మండల వైఎస్సార్‌సీపీ నాయకు లు, ములకపల్లి గ్రామ వైఎస్సార్‌సీపీ కార్యకర్త లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయభాస్కర్‌కు మద్దతుగా రాజవొమ్మంగిలో టీడీపీ భారీ ర్యాలీ

- ఎమ్మెల్యే శిరీషాదేవి పాల్గొనడంతో ఎన్నికల ప్రచారంలో సందడి
- సీనియర్ నాయకుల నుంచి యువ కార్యకర్తల వరకు ఒకే వేదికపై





ప్రజాభూమి ప్రతినిధి-రాజవొమ్మంగి

పోలింగ్‌కు సమయం దగ్గరపడుతోంది. గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ఊపందుకుం టోంది. ఈ తరుణంలో రాజవొమ్మంగి మం డలంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీ రాజకీయ వర్గాల దృష్టిని ఆకర్షించింది. జడ్పీటీసీ అభ్యర్థి మిరి యాల విజయభాస్కర్‌కు మద్దతుగా వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ద్విచక్ర వాహనాల ర్యాలీతో మండల కేంద్రంలో ఎన్నికల సందడి నెలకొం ది.ఎన్నికల బరిలో అభ్యర్థి ఒకరే ఉన్నప్పటికీ ఆయన తరఫున జరిగే ప్రచారంలో పార్టీ నాయకత్వం, కార్యకర్తల భాగస్వామ్యం కీలకంగా ఉంటుంది. రాజవొమ్మంగిలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకు ల నుంచి యువ కార్యకర్తల వరకు పాల్గొనడం ప్రత్యేకంగా కనిపించింది. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి స్వయంగా ర్యాలీలో పాల్గొనడంతో కార్యక్రమానికి రాజ కీయ ప్రాధాన్యం ఏర్పడింది.జడ్పీటీసీ స్థానం కేవలం ఎన్నికల పోటీకి మాత్రమే పరిమితం కాదు. గ్రామాల అవసరాలను జిల్లా పరిషత్ స్థాయికి తీసుకెళ్లడం, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించడం, ప్రజలకు అందుబాటులో ఉండడం వంటి బాధ్యతలు ఈ పదవితో ముడిపడి ఉంటాయి. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల రాజకీయ అనుభవంతో పాటు ప్రజల సమస్యలపై వారికి ఉన్న అవగాహన కూడా చర్చకు వస్తోంది.నవంబర్ 5న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో రాజ వొమ్మంగి మండలంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో విజయభాస్కర్‌కు మద్దతుగా నిర్వహించిన భారీ ర్యాలీ తెలుగుదేశం పార్టీ ఎన్నికల కార్యక్రమాల్లో ప్రత్యేకంగా నిలిచింది. ప్రచారంలో కనిపించిన ఉత్సాహం ఓటర్ల తీర్పులో ఎంతవరకు ప్రతిబింబిస్తుందనేది ఫలితాలతో తేలనుంది.

ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, జడ్పీటీసీ అభ్యర్థి మిరియాల విజయభాస్కర్, మండల టీడీపీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, సీనియర్ నాయకుడు దంతులూరి శివరామచంద్ర రాజు, గణజాల తాతారావు, ముప్పన కేశవతో పాటు పలువురు కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లెపల్లెకు విస్తరిస్తున్న సిపిఎం ఎన్నికల ప్రచారం

- లోతా రామారావుకు మద్దతుగా ప్రచారంలో పాల్గొంటున్న మహిళలు, యువత
- 15 బృందాలతో గ్రామాల్లో విస్తృత ప్రచారం
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమంటున్న సిపిఎం, ఆదివాసీ జేఏసీ నాయకులు





ప్రజాభూమి ప్రతినిధి-రాజవొమ్మంగి

రాజవొమ్మంగి మండలంలో జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. సిపిఎం అభ్యర్థి లోతా రామారావుకు మద్దతుగా ఆ పార్టీ నాయ కులు, ఆదివాసీ జేఏసీ ప్రతినిధులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. మహిళలు, యువత సైతం ప్రచార కార్యక్రమాల్లో భాగస్వా ములు కావడంతో పల్లెల్లో ఎన్నికల సందడి నెలకొంది. ప్రజా సమస్యలపై సుదీర్ఘకాలంగా పోరాటాలు చేస్తున్న లోతా రామారావుకు పార్టీలకు అతీతంగా మద్దతు లభిస్తోందని సిపిఎం నాయకులు చెబుతున్నారు.సోమవారం సిపిఎం రాష్ట్ర నాయకుడు వి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుమారు 15 ప్రచార బృందాలు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటిం చాయి. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ జడ్పీటీసీ అభ్యర్థి లోతా రామారావుతో పాటు ఆదివాసీ జేఏసీ బలపరిచిన ఎంపీటీసీ స్వతం త్ర అభ్యర్థులకు మద్దతు కోరారు. ఈ సంద ర్భంగా పలువురు గ్రామస్తులు తమ ప్రాంతా ల్లో నెలకొన్న సమస్యలను ప్రచార బృందాల దృష్టికి తీసుకువచ్చారు.

ప్రజల మధ్యే ఉండే నాయకత్వానికి ప్రాధాన్యం

ఎన్నికల సమయంలో ఇచ్చే హామీల కంటే ప్రజలకు అవసరమైనప్పుడు అండగా నిలిచే నాయకత్వమే ముఖ్యమని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. గిరిజనుల హక్కులు, రైతుల సమ స్యలు, కార్మికుల సంక్షేమం, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం లోతా రామారావు అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న నాయకులకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం లభిస్తే గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రచారంలో పాల్గొన్న లోతా రామారావు, ఆది వాసీ జేఏసీ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థులు శివాజీ, సుజాత, బి. రామకృష్ణ, కె. శ్రీను, కౌసల్య మాట్లాడుతూ ప్రజలు తమకు అవకాశం కల్పిస్తే గ్రామాల అభివృద్ధికి చిత్తశు ద్ధితో పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలతోనే ప్రజలతో సంబంధాలు ముగిసిపోకుండా నిరంతరం అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.సిపిఎం రాష్ట్ర నాయకులు వి. వెంకటేశ్వర్లు, జి. రామన్న, కె. ప్రసన్నకుమార్, రవి, ఆదివాసీ జేఏసీ నాయకులు వంతు బాలకృష్ణ, జి. లోవప్రసాద్, కె. సూరిబాబు, పి. సత్యనారాయణ, కె. రాజు, కె. గంగరాజు, కె. ప్రవీణ్, రమణ తదితరులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పట్టించుకునే నాయకులను ఎన్నుకోవాలని కోరారు.

బరదనాంపల్లిలో శివాజీ రాజు ప్రచారం ముమ్మరం

ఎన్నికల బరిలో సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం

గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి మద్దతు కోరుతున్న టీడీపీ అభ్యర్థి

ప్రజాభూమి ప్రతినిధి-రాజవొమ్మంగి



రాజవొమ్మంగి మండలం బరదనాంపల్లి ఎంపీటీసీ స్థానంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న దంతులూరి శివరా మచంద్రరాజు (శివాజీ రాజు) తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంతో ఎన్నికల బరిలో నిలిచారు. ఎన్టీఆర్ హయాంలో తెలుగుదేశం పార్టీలో ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రయాణం నేటికీ అదే పార్టీలో కొనసాగుతోంది.పార్టీ ఆవిర్భావ కాలం నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న శివాజీ రాజు ఈ ఎన్నికల్లో తనకున్న పరిచయాలను, పార్టీ శ్రేణుల సహకారాన్ని వినియోగించుకుంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు.

స్థానిక సమస్యలే ప్రధాన అంశాలుగా ప్రచారం

గ్రామాల్లో మౌలిక వసతులు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తూ శివాజీ రాజు ప్రచారం సాగిస్తున్నారు. స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధుల పాత్ర, గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం వంటి అంశాలు ఈ ఎన్నికల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.నవంబర్ 5న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో బరదనాంపల్లి ఎంపీటీసీ స్థానంలో పోటీ ఆసక్తికరంగా మారింది. సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్న శివాజీ రాజు అనుభవానికి ఓటర్లు ఎంతవరకు ప్రాధాన్యం ఇస్తారనేది ఎన్నికల ఫలితంతో తేలనుంది.

స్థానిక ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలకు సీలు

రంపచోడవరం ఎక్సైజ్ పరిధిలో 10 దుకాణాలు, ఒక బార్ మూసివేత

5వ తేదీ సాయంత్రం వరకు మద్యం విక్రయాలు నిలిపివేత





ప్రజాభూమి ప్రతినిధి-రాజవొమ్మంగి

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలవరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 10 మద్యం దుకాణాలు, ఒక టీడీ-1 బార్‌ను మంగళవారం సాయం త్రం 5 గంటలకు సీలు వేసినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాం తంగా జరిగేందుకు మద్యం విక్రయాలపై ఆంక్షలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 5వ తేదీ సాయంత్రం వరకు మద్యం దుకాణాలు మూసివేసి ఉంటాయని వెల్లడించారు. ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం 5వ తేదీ సాయంత్రం దుకాణాలను తిరిగి తెరవనున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు.

ఎన్నికల నేపథ్యంలో నేటి నుంచి 144 సెక్షన్ అమలు

-ఎన్నికల ప్రశాంత నిర్వహణకు ప్రజలు సహకరించాలి : సీఐ గజేంద్ర కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-అడ్డతీగల



రేపు జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో నేటి నుంచి మండలంలో 144 సెక్షన్ అమల్లోకి వస్తుందని అడ్డతీగల సీఐ గజేంద్ర కుమార్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నం దున నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒకచోట గుమిగూ డరాదని, ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని స్పష్టం చేశారు.ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నవంబర్ 5న కార్మికులకు వేతనంతో కూడిన సెలవు

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం

పోలవరం జిల్లాలో నవంబర్ 5వ తేదీన నిర్వహించనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సంబంధిత ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నెగోషి యబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం-1881, ఆంధ్రప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం-1988 నిబంధనల మేరకు పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కంపెనీలు, దుకాణాలు, వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు వేతనంతో కూడిన సెలవు వర్తిస్తుందని స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కునేందుకు వీలుగా సంబంధిత సంస్థల యాజమాన్యాలు చట్ట ప్రకారం వేతనంతో కూడిన సెలవును అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగులు, కార్మికులు ఓటు హక్కు వినియోగించుకునేలా యాజమాన్యాలు సహకరించాలని కోరారు.

రేషన్ కార్డుదారులకు ఆధార్ లింక్డ్ మొబైల్ నంబర్, ఈ-కేవైసీ పేరుతో రేషన్ నిలిపివేయరాదు

-జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం



రేషన్ కార్డుదారులు తమ ఆధార్ నంబరుకు అనుసంధానమైన మొబైల్ నంబర్ల వివరాలు ఇవ్వ లేదని, ఈ-కేవైసీ చేయించు కోలేదనే కారణాలతో కొంతమంది రేషన్ డీలర్లు వారికి రేషన్ సరుకులు పంపిణీ చేయడం లేదనే విషయం రాష్ట్ర, జిల్లా యం త్రాంగం దృష్టికి వచ్చిందని పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ తెలిపారు.ఈ మేరకు మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ వివరాలు ఇవ్వలేదని లేదా ఈ-కేవైసీ పూర్తి చేయలేదనే కారణాలతో రేషన్ సరుకుల పంపిణీ నిలిపివేయా లని పౌర సరఫరాల శాఖ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని స్పష్టం చేశారు.కావున జిల్లాలోని రేషన్ కార్డుదారులందరికీ యథావిధిగా రేషన్ సరుకులు పంపిణీ చేయాలని, పై కారణాలను చూపిం చి రేషన్ నిరాకరించడానికి వీలులేదని రేషన్ డీలర్లకు స్పష్టం చేశారు.ఎవరైనా రేషన్ డీలర్లు ఈ కారణాలను చూపిస్తూ రేషన్ సరుకులు పంపిణీ చేయడానికి నిరాకరిస్తే, బాధితులు వెంటనే 1967 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ కోరారు.

పోలింగ్‌కు 48 గంటల ముందు ప్రచారానికి బ్రేక్!

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో పోలీసుల ఆంక్షలు

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

శాంతియుత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి: జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి



ప్రజాభూమి ప్రతినిధి-రాజవొమ్మంగి

స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచారంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. నవంబర్ 5న జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పురస్కరించుకుని పోలింగ్‌కు 48 గంటల ముందే ప్రచార కార్యక్రమాలను నిలిపివేయాలని పోలవరం జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి సూచించారు. ఎన్నికల నిబంధనలను ప్రతి రాజకీయ పార్టీ, అభ్యర్థి తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.పోలింగ్‌కు ముందు నిషేధిత సమయంలో మైకులు, లౌడ్‌స్పీకర్ల ద్వారా ప్రచారం నిర్వహించడం, ర్యాలీలు, బహిరంగ సభలు, రోడ్‌షోలు చేపట్టడం, ఓటర్లను ప్రభావితం చేసేలా ఊరేగింపులు నిర్వహించడం నిషేధమని తెలిపారు. కుల, మత, ప్రాంతాల పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేయరాదని హెచ్చరించారు.

నిబంధనల అమలుపై పోలీసుల నిఘా

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని జిద్దంగి పోలీసులు కోరారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందించేందుకు అత్యవసర నంబర్ 112

ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలి

అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు యంత్రాలు, పరికరాలు సిద్ధంగా ఉంచాలి... జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,ఎ.కొండూరు/ ఇబ్రహీంపట్నం:

ఎన్టీఆర్ జిల్లాలో విపత్తు నిర్వహణ చర్యలను పటిష్టంగా అమలు చేయడంతో పాటు, అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు రక్షణ, సహాయక చర్యలు చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. విపత్తు నిర్వహణ ఎస్‌ఓపీ నిబంధనల మేరకు



ఏ.కొండూరు మండలంలో చేపట్టిన ముందస్తు రక్షణ, సహాయక చర్యల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఇందులో భాగంగా కంభంపాడు లోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన విపత్తు నిర్వహణ పరికరాలు, అత్యవసర సహాయక సామగ్రిని అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలను ఆలస్యం లేకుండా చేపట్టేందుకు ప్రొక్లెయిన్లు, ట్రాక్టర్లు, తాళ్లు (రోప్‌లు), పవర్ సా మెషిన్లు తదితర పరికరాలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు అవసరమైన ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను కూడా ముందు గానే సిద్ధంగా ఉంచారు.

మండలంలోని ఏ ప్రాంతంలోనైనా అత్యవసర పరిస్థితి లేదా విపత్తు ఏర్పడినప్పుడు ఒకే కేంద్రం నుంచి అవసరమైన యంత్రాలు, పరికరాలు, సామగ్రిని తక్షణమే తరలించి సహాయక, పునరుద్ధరణ చర్యలు వేగవంతంగా చేపట్టేలా సమగ్ర ఏర్పాట్లు చేసి నట్లు అధికారులు వివరించారు.ఈ సందర్భంలో ఏ.కొండూరు తహసిల్దార్ వై.నాగమణి, సంబంధిత విద్యుత్ శాఖ ఏఈతో పాటు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది వున్నారు.

నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం

టీడీపీ నుంచి 34 మంది, జనసేన నుంచి 13 మంది, బీజేపీ నుంచి ఒకరు.. స్వతంత్రులుగా ముగ్గురు, వైఎస్సార్‌సీపీ నుంచి తొమ్మిది మంది గెలుపు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంః

మచిలీపట్నం నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించారు. తెలుగుదేశం పార్టీ తరఫున 34 మంది, జనసేన పార్టీ తరఫున 13 మంది, భారతీయ జనతా పార్టీ తరఫున ఒకరు కార్పొరేటర్లుగా ఎన్నికయ్యారు. బీజేపీ తరఫున 31వ డివిజన్‌లో పోటీ చేసిన పంతం వెంకట మహాలక్ష్మి విజయం సాధించి నగరపాలక సంస్థలో ఆ పార్టీ నుంచి ఏకైక కార్పొరేటర్‌గా నిలిచారు. మరోవైపు మూడు డివిజన్లలో స్వతంత్ర అభ్యర్థులు, తొమ్మిది డివిజన్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు.

మొత్తం 60 డివిజన్లకు జరిగిన ఎన్ని కల్లో అన్ని పార్టీల అభ్యర్థులు తమ విజయాన్ని నమోదు చేసుకున్నారు.విజయం సాధించిన అభ్య ర్థుల వివరాలు డివిజన్ల వారీగా ఇలా ఉన్నాయి. 1వ డివిజన్‌లో వంపుగడల గీత్ చరణ్ (జనసేన), 2వ డివిజన్‌లో ఈవన మణిబాబు (జనసేన), 3వ డివిజన్‌లో శొంఠి కృష్ణ ప్రసాద్ (టీడీపీ), 4వ డివిజన్‌లో చిన్నం సువర్ణ కుమారి (టీడీపీ), 5వ డివిజన్‌లో గబ్బిట బాల లక్ష్మి ప్రసన్న (జనసేన), 6వ డివిజన్‌లో రామగని అనంత లక్ష్మి (టీడీపీ), 7వ డివిజన్‌లో ఇమడబత్తులు జ్యోత్స్న (టీడీపీ), 8వ డివిజన్‌లో పినిశెట్టి నాగ ఛాయాదేవి (జనసేన), 9వ డివిజన్‌లో శాయన శేషుకుమారి (జనసేన), 10వ డివిజన్‌లో కొట్టె అంకా వెంకట్రావ్ (జనసేన), 11వ డివిజన్‌లో తిరుమలశెట్టి నాగరాజు (జనసేన), 12వ డివిజన్‌లో కర్రి హేమలత (జనసేన), 13వ డివిజన్‌లో గూడవల్లి నవీన మంజు (వైఎస్సార్‌సీపీ), 14వ డివిజన్‌లో కట్టా లక్ష్మీ తులసి (టీడీపీ), 15వ డివిజన్‌లో కాగిత జవహర్ బున్ని (వైఎస్సార్‌సీపీ), 16వ డివిజన్‌లో హాసీం బేగ్ (టీడీపీ), 17వ డివిజన్‌లో దింటకుర్తి సుధాకర్ (టీడీపీ), 18వ డివిజన్‌లో సమతా కీర్తి (టీడీపీ), 19వ డివిజన్‌లో బైరెడ్డి బాల త్రిపుర సుందరి (వైఎస్సార్‌సీపీ), 20వ డివిజన్‌లో లోగిశెట్టి భార్గవి (టీడీపీ), 21వ డివిజన్‌లో పిట్టా సౌమ్యశ్రీ (జనసేన), 22వ డివిజన్‌లో దేవరపల్లి అనిత (టీడీపీ), 23వ డివిజన్‌లో బచ్చుల కల్పన (టీడీపీ), 24వ డివిజన్‌లో వాటపల్లి రమేష్ (టీడీపీ), 25వ డివిజన్‌లో మేకా జ్యోతి (టీడీపీ), 26వ డివిజన్‌లో కుంభ రవి కిరణ్ (టీడీపీ), 27వ డివిజన్‌లో సోమా వేదవతి (టీడీపీ), 28వ డివిజన్‌లో గుణ్ణం పద్మ (టీడీపీ), 29వ డివిజన్‌లో గొరిపర్తి నిఖిత (టీడీపీ), 30వ డివిజన్‌లో మాసబత్తుల నేతాజీ పవన్ కుమార్ (టీడీపీ), 31వ డివిజన్‌లో పంతం వెంకట మహాలక్ష్మి (బీజేపీ), 32వ డివిజన్‌లో బొడ్డు నాగలక్ష్మి (టీడీపీ), 33వ డివిజన్‌లో లకనం మేరీ మణి (టీడీపీ), 34వ డివిజన్‌లో సాదిక్ హామీన్ (ఆరీఫ్) (టీడీపీ), 35వ డివిజన్‌లో మహమ్మద్ ఇలియాస్ పాషా (టీడీపీ), 36వ డివిజన్‌లో గుణ్ణం నాగ వెంకట శ్రీనివాసరావు (జనసేన), 37వ డివిజన్‌లో కారుమూరి సీతామహాలక్ష్మి (వైఎస్సార్‌సీపీ), 38వ డివిజన్‌లో మిర్యాల లక్ష్మీ భాస్కరరావు (వైఎస్సార్‌సీపీ), 39వ డివిజన్‌లో ఉడుముల మల్లేశ్వరి (జనసేన), 40వ డివిజన్‌లో నారగని నాగ శివ రామ కృష్ణ ప్రసాద్ (టీడీపీ), 41వ డివిజన్‌లో షేక్ ఫిరోజ్ మన్వర్ (స్వతంత్ర), 42వ డివిజన్‌లో సల్మా అబ్బాస్ (వైఎస్సార్‌సీపీ), 43వ డివిజన్‌లో ఇర్ఫాన్నిసా (టీడీపీ), 44వ డివిజన్‌లో జవ్వాది అనురాధ (స్వతంత్ర), 45వ డివిజన్‌లో మాచవరపు రాంప్రసాద్ (వైఎస్సార్‌సీపీ), 46వ డివిజన్‌లో కట్టా అంజి బాబు (టీడీపీ), 47వ డివిజన్‌లో అన్నం శ్రీ ఆనంద్ (టీడీపీ), 48వ డివిజన్‌లో జొన్నలగడ్డ వెంకటేశ్వర రావు (టీడీపీ), 49వ డివిజన్‌లో కిలాని జయ (టీడీపీ), 50వ డివిజన్‌లో చిలి చక్రపాణి (వైఎస్సార్‌సీపీ), 51వ డివిజన్‌లో గుంజా రాంబాబు (టీడీపీ), 52వ డివిజన్‌లో ఉకంటి రాంబాబు (టీడీపీ), 53వ డివిజన్‌లో కాశీ బత్తుల రాధాకృష్ణ (స్వతంత్ర), 54వ డివిజన్‌లో మంచాల ఉష కుమారి (టీడీపీ), 55వ డివిజన్‌లో పల్లపుల విమల గాయత్రి (టీడీపీ), 56వ డివిజన్‌లో గండికోట కృష్ణా కుమారి (టీడీపీ), 57వ డివిజన్‌లో కాదీ నవ్య (వైఎస్సార్‌సీపీ), 58వ డివిజన్‌లో వడ్డి చిరంజీవి (జనసేన), 59వ డివిజన్‌లో పటమట నాగ లక్ష్మి (టీడీపీ), 60వ డివిజన్‌లో వలే సీతామహాలక్ష్మి (జనసేన) విజయం సాధించారు. ఈ ఫలితాలతో నగరపాలక సంస్థలో వివిధ పార్టీలకు ప్రాతినిధ్యం లభించగా, ఎన్నికైన కార్పొరేటర్లతో నగర పాలనలో కొత్త సమీకరణాలు ఏర్పడనున్నాయి.

జోరు వానలో అవనిగడ్డ ఏడ్లలంక జగనన్న కాలనీ నందు జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ అభ్యర్థులతో కలసి

ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి





ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా అవనిగడ్డ మండలం, అవనిగడ్డ పథిలోని ఏడ్లలంక జగనన్న కాలనీ నందు అవనిగడ్డ మండలం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిని అవనిగడ్డ మాజీ జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ(లచ్చి) సతీమణి శ్రీమతి చింతలపూడి శ్రీలక్ష్మి ని మరి యు అవనిగడ్డ 5,6వ సెగ్మెంట్ల ఎంపీటీసీ అభ్యర్థులు చింతల పూడి బాల భాస్కర రావు(బాలు), గాజుల జయ గోపాల్(గోపి) ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారంలో ప్రచారంలో పాల్గొని ప్రతి గడపకు వెళ్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండలం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల్లోని పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

31వ డివిజన్ బీజేపీ అభ్యర్థిని పంతం వెంకట మహాలక్ష్మి విజయం



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంః

మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్డీఏ బలపరిచిన 31 వ. డివిజన్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పంత వెంకట గజేంద్ర రావు సతీమణి పంతం వెంకట మహాలక్ష్మి 300 పైగా ఓట్లతో విజయం సాధించారు.

ఈ సందర్భంగా ఆమె తన విజయం కోసం పనిచేసిన అందరికీ అభినందనలు తెలియజేశారు.

చెల్లని చెక్కు కేసులో లైబ్రేరియన్‌కు జరిమానా, జైలు శిక్ష

కృష్ణా జిల్లా 9వ అదనపు జిల్లా జడ్జి తీర్పు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంః

మొవ్వ మండలం చిన్న ముతేవి ప్రభుత్వ గ్రంథాలయ అధికారిగా పనిచేస్తున్న నిందితుడు అనుమకొండ సత్యనారాయణకు పదివేల రూపాయలు జరిమానా నాలుగు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కింద కోర్టు ఇచ్చిన తీర్పును నిర్ధారిస్తూ నిందితుడు అనుకొండ సత్యనారాయణ మూడు వారాలలోపు దిగువ కోర్టులో లొంగిపోవాలని ఆదేశిస్తూ కృష్ణా జిల్లా 9వ అదనపు జిల్లా జడ్జి టి. రాజా వెంకటాద్రి తీర్పు చెప్పారు. మచిలీపట్నం కు చెందిన కూనపురెడ్డి బాల బాలాజీ వద్ద చినుముత్తేవిలో లైబ్రేరియన్ గా పనిచేస్తున్న అనుమకొండ సత్యనారాయణ 2017 జూన్ 1వ తేదీన 4 లక్షల రూపాయలు అప్పు చేశాడు. అప్పు తీర్మానం నిమిత్తం 2018 ఆగస్టు ఒకటో తారీఖున కూ నపురెడ్డి బాల బాలాజీ కి 4 లక్షలు చెక్కు ఇచ్చాడు. అయితే అనుమకొండ సత్యనారాయణ బ్యాంకు ఖాతాలో తగిన బ్యాలెన్స్ లేదని చెక్కు తిరిగి వచ్చింది. ఖాతాలో తగిన సొమ్ము లేకుండా చెక్కు ఇచ్చి తనను మోసగించిన అనుమకొండ సత్యనారాయణ పై చర్య తీసుకోవాల్సిందిగా గతంలో బాల బాలాజీ కోర్టులో కేసు దాఖలు చేశాడు. కేసు విచారణ అనంతరం నిందితుడు అనుముకొండ సత్యనారాయణ పై నేరం రుజువైందని 10,000 జరిమానాగా చెల్లించాలని ఫిర్యాదిదారుడికి 4 లక్షల రూపాయలు నష్టపరిహారంగా మూడు నెలల లోపు చెల్లించాలని లేకపోతే మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాలని దిగువ కోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ అనుమకొండ సత్యనారాయణ తొమిది అదనపు జిల్లా కోర్టులో అపీలు చేశాడు. అపిల్ లో కూడా ఉభయపక్షాల వాద ప్రతి వాదనలు విన్న పిదప దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును నిర్ధారిస్తూ నిందితుడు 10,000 రూపాయలు జరిమాన మరియు నాలుగు లక్షల నష్టపరిహారం చెల్లించాలని, మూడు వారాల లోపు దిగువ కోర్టులో సరెండర్ కావాలని ఆదేశిస్తూ న్యాయ మూర్తి రాజా వెంకటాద్రి తీర్పు చెప్పారు..ఫిర్యాదుదారుడు తరపున లంకిశెట్టి బాలాజీ, కమ్మిలి విజయ్ కుమార్, లంకిశెట్టి సాయి పణి సంతోష్, చిన్నంశెట్టి ఆశా నాగ మౌనిక న్యాయవాదులుగా వ్యవహరించారు.

మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన 53వ డివిజన్ కార్పొరేటర్ గౌడిపేరు సుధీర్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ (VMC) స్థానిక సంస్థల ఎన్నికల్లో 53వ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా ఘన విజయం సాధించిన గౌడిపేరు సుధీర్ కుమార్ నేడు బ్రాహ్మణ వీధిలోని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావుని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తన గెలుపునకు సహకరించినందుకు, అండగా నిలిచినందుకు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు నూతన కార్పొరేటర్ గౌడిపేరు సుధీర్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. డివిజన్ ప్రజల సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.డివిజన్ అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం ఉంటుందని, ప్రజా విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని వెలంపల్లి శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడూరు మండలంలో కూటమి అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

ముద్దినేని చంద్రరావు, బొలిశెట్టి అరుణశ్రీకి మద్దతుగా ఓటర్లను అభ్యర్థించిన నాయకులు



దివిసీమ కోడూరు, ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని కోడూరు మండలంలో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కోడూరు-2 సెగ్మెంట్ నుంచి పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి ముద్దినేని చంద్రరావు, జెడ్పీటీసీ అభ్యర్థి బొలిశెట్టి అరుణశ్రీ విజయాన్ని కాంక్షిస్తూ ఓటర్లను కలిసి మద్దతు కోరారు.కోడూరు-2 సెగ్మెంట్‌లో ముద్దినేని చంద్రరావుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జెడ్పీటీసీ అభ్యర్థి బొలిశెట్టి అరుణశ్రీని కూడా సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా పెద్ది భాస్కరరావు, కాసులు, పెద్ది బాబురావు, కాగిత రామారావు, గంగా ప్రసాద్, ఇంకోలు సత్యనారాయణ తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థులకు ప్రజల మద్దతు కూడగట్టేందుకు విస్తృతంగా ప్రచారం చేస్తూ, ఓటర్లను కలిసి తమ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు.

మచిలీపట్నంలో కూటమి విజయకేతనం.. ప్రజల నమ్మకానికి ఘన విజయం: బొడ్డు నాని

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి



మచిలీపట్నం మున్సిపల్ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ, కూటమి కార్పొరేటర్ అభ్యర్థులు ఘనవి జయం సాధించడం పట్ల బొడ్డు నాని హర్షం వ్యక్తం చేశారు. విజేతలందరికీ, మేయర్ అభ్యర్థి అబ్దుల్ ఆబిదా హసీమ్ బేగ్‌కు హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ఈ విజ యం ప్రజల నమ్మకానికి, పార్టీ నాయకుల కృషికి, కార్యకర్తల అహర్నిశల శ్రమకు దక్కిన ఘనమైన విజయమని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర నాయకత్వం, మార్గదర్శకత్వం, మచిలీపట్నం అభివృద్ధిపై ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ కూటమి శ్రేణులకు స్ఫూర్తినిచ్చాయని తెలిపారు.ప్రజలు అందించిన విజయంతో బాధ్యత మరింత పెరిగిందని, ప్రతి వార్డును అభివృద్ధి బాటలో నడిపిస్తూ మచిలీపట్నాన్ని రాష్ట్రంలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. కూటమి విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు, తమ అమూల్యమైన ఓట్లతో ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.మచిలీపట్నం గెలిచింది.. కూటమి గెలిచింది.. అభివృద్ధి గెలిచింది! అని బొడ్డు నాని పేర్కొన్నారు. జై తెలుగుదేశం, జై కూటమి అంటూ విజేతలకు మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

మచిలీపట్నం నగరపాలక సంస్థలో కూటమి హవా

60 డివిజన్లలో 48 స్థానాలు కైవసం...టీడీపీ 34, జనసేన 13, బీజేపీ ఒకటి.. వైఎస్సార్‌సీపీకి 9, స్వతంత్రులకు 3 స్థానాలు

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:

మచిలీపట్నం నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్య ర్థులు మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. మొత్తం 60 డివిజన్లకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 34 స్థానాల్లో, జనసేన పార్టీ 13 స్థానాల్లో, భారతీయ జనతా పార్టీ ఒక స్థానంలో విజయం సాధించాయి. దీంతో కూటమి పార్టీలకు కలిపి 48 స్థానాలు దక్కాయి. మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తొమ్మిది స్థానాల్లో, స్వతంత్ర అభ్యర్థులు మూడు స్థానాల్లో విజయం సాధించారు.బీజేపీ తరఫున 31వ డివిజన్‌లో పోటీ చేసిన పంతం వెంకట మహాలక్ష్మి విజయం సాధించి నగరపాలక సంస్థలో ఆ పార్టీ నుంచి ఏకైక కార్పొరేటర్‌గా నిలిచారు. ఎన్నికల ఫలితాలతో నగరపాలక సంస్థలో వివిధ పార్టీలకు ప్రాతినిధ్యం లభించగా, కూటమి స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించింది.డివిజన్ల వారీగా విజేతల వివరాలు

1 నుంచి 10వ డివిజన్ వరకు:1వ డివిజన్‌లో వంపుగడల గీత్ చరణ్ (జనసేన), 2వ డివిజన్‌లో ఈవన మణిబాబు (జనసేన), 3వ డివిజన్‌లో శొంఠి కృష్ణ ప్రసాద్ (టీడీపీ), 4వ డివిజన్‌లో చిన్నం సువర్ణ కుమారి (టీడీపీ), 5వ డివిజన్‌లో గబ్బిట బాల లక్ష్మి ప్రసన్న (జనసేన), 6వ డివిజన్‌లో రామగని అనంత లక్ష్మి (టీడీపీ), 7వ డివిజన్‌లో ఇమడబత్తులు జ్యోత్స్న (టీడీపీ), 8వ డివిజన్‌లో పినిశెట్టి నాగ ఛాయాదేవి (జనసేన), 9వ డివిజన్‌లో శాయన శేషుకుమారి (జనసేన), 10వ డివిజన్‌లో కొట్టె అంకా వెంకట్రావ్ (జనసేన) విజయం సాధించారు.11 నుంచి 20వ డివిజన్ వరకు:11వ డివిజన్‌లో తిరుమలశెట్టి నాగరాజు (జనసేన), 12వ డివిజన్‌లో కర్రి హేమలత (జనసేన), 13వ డివిజన్‌లో గూడవల్లి నవీన మంజు (వైఎస్సార్‌సీపీ), 14వ డివిజన్‌లో కట్టా లక్ష్మీ తులసి (టీడీపీ), 15వ డివిజన్‌లో కాగిత జవహర్ బున్ని (వైఎస్సార్‌సీపీ), 16వ డివిజన్‌లో హాసీం బేగ్ (టీడీపీ), 17వ డివిజన్‌లో దింటకుర్తి సుధాకర్ (టీడీపీ), 18వ డివిజన్‌లో సమతా కీర్తి (టీడీపీ), 19వ డివిజన్‌లో బైరెడ్డి బాల త్రిపుర సుందరి (వైఎస్సార్‌సీపీ), 20వ డివిజన్‌లో లోగిశెట్టి భార్గవి (టీడీపీ) గెలుపొందారు.21 నుంచి 30వ డివిజన్ వరకు:21వ డివిజన్‌లో పిట్టా సౌమ్యశ్రీ (జనసేన), 22వ డివిజన్‌లో దేవరపల్లి అనిత (టీడీపీ), 23వ డివిజన్‌లో బచ్చుల కల్పన (టీడీపీ), 24వ డివిజన్‌లో వాటపల్లి రమేష్ (టీడీపీ), 25వ డివిజన్‌లో మేకా జ్యోతి (టీడీపీ), 26వ డివిజన్‌లో కుంభ రవి కిరణ్ (టీడీపీ), 27వ డివిజన్‌లో సోమా వేదవతి (టీడీపీ), 28వ డివిజన్‌లో గుణ్ణం పద్మ (టీడీపీ), 29వ డివిజన్‌లో గొరిపర్తి నిఖిత (టీడీపీ), 30వ డివిజన్‌లో మాసబత్తుల నేతాజీ పవన్ కుమార్ (టీడీపీ) విజయం సాధించారు.31 నుంచి 40వ డివిజన్ వరకు:31వ డివిజన్‌లో పంతం వెంకట మహాలక్ష్మి (బీజేపీ), 32వ డివిజన్‌లో బొడ్డు నాగలక్ష్మి (టీడీపీ), 33వ డివిజన్‌లో లకనం మేరీ మణి (టీడీపీ), 34వ డివిజన్‌లో సాదిక్ హామీన్ (ఆరీఫ్) (టీడీపీ), 35వ డివిజన్‌లో మహమ్మద్ ఇలియాస్ పాషా (టీడీపీ), 36వ డివిజన్‌లో గుణ్ణం నాగ వెంకట శ్రీనివాసరావు (జనసేన), 37వ డివిజన్‌లో కారుమూరి సీతామహాలక్ష్మి (వైఎస్సార్‌సీపీ), 38వ డివిజన్‌లో మిర్యాల లక్ష్మీ భాస్కరరావు (వైఎస్సార్‌సీపీ), 39వ డివిజన్‌లో ఉడుముల మల్లేశ్వరి (జనసేన), 40వ డివిజన్‌లో నారగని నాగ శివ రామ కృష్ణ ప్రసాద్ (టీడీపీ) ఎన్నికయ్యారు.41 నుంచి 50వ డివిజన్ వరకు:41వ డివిజన్‌లో షేక్ ఫిరోజ్ మన్వర్ (స్వతంత్ర), 42వ డివిజన్‌లో సల్మా అబ్బాస్ (వైఎస్సార్‌సీపీ), 43వ డివిజన్‌లో ఇర్ఫాన్నిసా (టీడీపీ), 44వ డివిజన్‌లో జవ్వాది అనురాధ (స్వతంత్ర), 45వ డివిజన్‌లో మాచవరపు రాంప్రసాద్ (వైఎస్సార్‌సీపీ), 46వ డివిజన్‌లో కట్టా అంజి బాబు (టీడీపీ), 47వ డివిజన్‌లో అన్నం శ్రీ ఆనంద్ (టీడీపీ), 48వ డివిజన్‌లో జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు (టీడీపీ), 49వ డివిజన్‌లో కిలాని జయ (టీడీపీ), 50వ డివిజన్‌లో చిలి చక్రపాణి (వైఎస్సార్‌సీపీ) విజయం సాధించారు.51 నుంచి 60వ డివిజన్ వరకు:51వ డివిజన్‌లో గుంజా రాంబాబు (టీడీపీ), 52వ డివిజన్‌లో ఉకంటి రాంబాబు (టీడీపీ), 53వ డివిజన్‌లో కాశీ బత్తుల రాధాకృష్ణ (స్వతంత్ర), 54వ డివిజన్‌లో మంచాల ఉష కుమారి (టీడీపీ), 55వ డివిజన్‌లో పల్లపుల విమల గాయత్రి (టీడీపీ), 56వ డివిజన్‌లో గండికోట కృష్ణా కుమారి (టీడీపీ), 57వ డివిజన్‌లో కాదీ నవ్య (వైఎస్సార్‌సీపీ), 58వ డివిజన్‌లో వడ్డి చిరంజీవి (జనసేన), 59వ డివిజన్‌లో పటమట నాగలక్ష్మి (టీడీపీ), 60వ డివిజన్‌లో వలే సీతామహాలక్ష్మి (జనసేన) గెలుపొందారు.నగరపాలక సంస్థ ఎన్నికల ఫలితాల్లో కూటమి ఆధిక్యం స్పష్టంగా కనిపించింది. ఎన్నికైన కార్పొరేటర్లతో నగరపాలక సంస్థలో కొత్త పాలక సమీకరణాలు ఏర్పడనున్నాయి. నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం కానుంది.

మచిలీపట్నం మేయర్‌గా అబ్దుల్ అబీదా ఘన విజయం



32,473 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపు.. కూటమి శ్రేణుల్లో వెల్లివిరిసిన ఆనందోత్సాహాలు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం

మచిలీపట్నం నగరపాలక సంస్థకు జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థి అబ్దుల్ అబీదా ఘన విజయం సాధించి మేయర్ పదవిని అధిరోహించారు. మేయర్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆమె తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లంక జ్యోతిపై 32,473 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. అబ్దుల్ అబీదాకు మొత్తం 62, 678 ఓట్లు పోలవగా, లంక జ్యోతికి 30,205 ఓట్లు లభించాయి. ఈ విజయంతో మచిలీ పట్నం నగరపాలక సంస్థ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకుంది.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ రెహమున్నీసాకు 565 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి అత్తర్ జమీన్ బేగంకు 187 ఓట్లు, మరో స్వతంత్ర అభ్యర్థి షేక్ ఫాజితున్నిసాకు 672 ఓట్లు పోలయ్యాయి. అదేవిధంగా నోటాకు 725 ఓట్లు నమోదయ్యాయి. ప్రత్య ర్థులపై స్పష్టమైన ఆధిక్యంతో అబ్దుల్ అబీదా విజయం సాధించడం కూటమి శ్రేణుల్లో ఉత్సా హాన్ని నింపింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే కూటమి నాయకులు, కార్య కర్తలు ఆనం దోత్సాహాలు వ్యక్తం చేస్తూ సంబ రాలు జరుపుకు న్నారు. మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా విజ యంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకు లు, కార్యకర్తలు ఒకరికొకరు అభినందనలు తెలు పు కున్నారు. భారీ మెజారిటీతో విజయం సాధిం చడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచా రంలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు ఈ విజయాన్ని సమిష్టి కృషి ఫలితంగా అభివర్ణించారు. నగరం లోని పలు ప్రాంతాల్లో కూటమి శ్రేణులు ఉత్సా హంగా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ మచిలీ పట్నం నగర ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. నగరంలో మౌలిక వసతుల కల్పన, పారి శుధ్యం, తాగు నీరు, రహదారుల అభివృ ద్ధితో పాటు ప్రజలకు అవసరమైన సౌకర్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని వెల్లడించారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

బుధవారం 4 నవంబర్ 2026

ఎడతెరిపి లేని వర్షం.. జలమయమైన తాళ్లపూడి





• లోతట్టు ప్రాంతాల్లో నీటి ముంపు.. ప్రజలకు తప్పని ఇబ్బందులు

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి:

తుఫాను ప్రభావంతో తాళ్లపూడి మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమై డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. తాళ్లపూడి ప్రధాన రహదారిపై ఐదు ముఖ్య ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. స్వల్ప వర్షానికే ఆర్‌అండ్‌బీ రహదారులు చెరువులను తలపించడం పరిపాటిగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధులు సైతం నీటితో నిండిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని స్థానికులు కోరుతున్నారు.



కత్తిపూడిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఇంటింటా ఎన్నికల ప్రచారం

ప్రజాభూమి, ప్రత్తిపాడు

శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న 'చెప్పాము -- చేస్తున్నాం' కార్యక్రమంలో భాగంగా గౌరవ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంఖవరం మండల జడ్పీటీసీ అభ్యర్థి కంచిబోయిన వెంకటరమణ (శ్రీను), గ్రామ ఎంపీటీసీ అభ్యర్థులు గాబు పావని, కొయ్యా భవాని రమణ, ఆలపు సత్యనారాయణలకు మద్దతుగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిశారు. కూటమి అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ, వారి విజయానికి సహకరించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఇంటింటా ప్రచారం ద్వారా అభ్యర్థులకు మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రచారానికి తెర..

ప్రలోభాలకు ఎర!

• చివరి రోజు హోరాహోరీ ప్రచారం.. రాత్రివేళ ఓటర్లతో మంతనాలు



ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

స్థానిక సంస్థల ఎన్నికలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. పోలింగ్‌కు సమయం దగ్గరపడటంతో అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తించారు. మంగళవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచార గడువు ముగియడంతో మైకులు మూగబోయాయి. తుఫాను ప్రభావంతో వర్షాలు కురవడంతో ప్రచారానికి కొంత ఆటంకం ఏర్పడింది. చివరి రోజు అభ్యర్థులు, నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు. పగటిపూట ప్రచారం నిర్వహిస్తూనే రాత్రివేళ వివిధ వర్గాల ప్రజలతో సమావేశమయ్యారు. మహిళా సంఘాలు, కాలనీ సంఘాలు, స్థానికులతో భేటీ అయి తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గెలిస్తే చేపట్టే అభివృద్ధి పనులపై హామీలు గుప్పించారు. ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు సాధించేందుకు ప్రధాన పార్టీల నాయకులు వ్యూహాలు రచిస్తున్నారు. ప్రచార గడువు ముగిసిన అనంతరం ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రలోభాలకు తెరతీస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రాత్రివేళ విందులు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రచార గడువు ముగిసిన తర్వాత సభలు, ఊరేగింపులు, సమావేశాలు, రాజకీయ ప్రచార సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్‌లపై ఎన్నికల సంఘం నిషేధం విధించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు, పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు.

కార్యకర్తల కష్టానికి, ప్రజల నమ్మకానికి దక్కిన గుర్తింపు ఈ విజయం

• జగన్ మోహన్ రెడ్డి చేసిన విధ్వంస పాలనను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదు

• ఈవీఎంలైనా, బ్యాలెట్ పేపర్లయినా ప్రజల తీర్పు మాత్రం కూటమి వైపే ఉంటుందని తేలిపోయింది

• సూపర్ సిక్స్ హామీల అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0 పథకాలే విజయానికి బాటలు వేశాయి

• టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



ప్రజాభూమి ప్రతినిధి అమరావతి

రాష్ట్రంలోని 92 పురపాలక సంస్థల్లో ఎన్డీయే కూటమికి 93 నుంచి 95 శాతం స్థానాల్లో చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టి, కూటమి ప్రభుత్వంపై తమ అచంచలమైన విశ్వాసాన్ని చాటుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకం, కూటమి కార్యకర్తల అహర్నిశల శ్రమ వెరసి ఈ అపూర్వ విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమం, వేగవంతంగా సాగుతున్న అభివృద్ధి, అందిస్తున్న పారదర్శక సుపరిపాలన, కాపాడుతున్న సామాజిక న్యాయానికి ప్రజలు తమ ఓటు ద్వారా సంపూర్ణ ఆమోదముద్ర వేశారు. పరిపాలనా దక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంపై, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిబద్ధతపై, యువ నేత నారా లోకేష్ దార్శనికతపై, అలాగే రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై ప్రజలకున్న తిరుగులేని విశ్వాసానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష తార్కాణం. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల మధ్య ఉన్న పటిష్టమైన ఐక్యతకు, రాష్ట్ర ప్రగతికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ సహకారానికి ప్రజలు ముక్తకంఠంతో జై కొట్టారు. కూటమి ప్రభుత్వ విధానాలకు బ్రహ్మరథం పట్టారు. పార్టీల జెండాలను భుజాన మోసి, గెలుపు కోసం అలుపెరగక పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. అలాగే ప్రజల ఆశీస్సులతో ఘన విజయం సాధించిన అభ్యర్థులందరికీ నా ప్రత్యేక శుభాకాంక్షలు. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని మరింత ప్రగతిపథంలో నడిపించేందుకు నిరంతరం శ్రమిస్తాం.

జగన్ విధ్వంస పాలనను ప్రజలు ఇంకా మర్చిపోలేదు

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏ విధంగానైతే కూటమికి జనం బ్రహ్మరథం పట్టారో, ఇప్పుడు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేశారని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాగించిన ఐదేళ్ల విధ్వంస పాలనను ప్రజలు ఇంకా మర్చిపోలేదనడానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష నిదర్శనమని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వైసీపీ చేసిన విధ్వంసకర పాలన పట్ల ప్రజల్లో ఉన్న ఆగ్రహం ఏమాత్రం తగ్గలేదు. ఇప్పటికైనా ఆ 'గొడ్డలి పార్టీ' వారు తమ తప్పుడు ప్రచారాలు, విష ప్రచారాలు మానుకోవాలి. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ, ఎక్కడో ఏదో జరిగిపోయిందంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా అనేక ఫేక్ ప్రచారాలు చేశారు. ఎన్నికలు జరగకుండా అడ్డుకోవాలని దాదాపు 62 పిటిషన్లు కోర్టుల్లో వేసి అడ్డంకులు సృష్టించారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టాలని వైసీపీ నాయకులు చూశారు కానీ, ప్రజలు చాలా విజ్ఞులు. ఎవరు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు? ఎవరు దుష్ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు? అనే పూర్తి స్పష్టత, అవగాహన ప్రజలకు ఉంది కాబట్టే వైసీపీని మరోసారి చిత్తుచిత్తుగా ఓడించారు. ఈ ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరిగినా కూటమి పార్టీలకే ప్రజలు పట్టం కట్టారు. దీన్నిబట్టి ఈవీఎంలు అయినా, బ్యాలెట్ పేపర్ అయినా ప్రజల నమ్మకం కూటమిపైనే ఉందని నిరూపితమైంది. అటు పులివెందుల, ఇటు పుంగనూరు వంటి ప్రాంతాల్లో వైసీపీ నాయకులు కావాలని సృష్టించిన ఘర్షణలు, అరాచకాలు తప్ప.. రాష్ట్రవ్యాప్తంగా మిగతా అన్ని చోట్లా ఎన్నికలు అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి. వైసీపీ చేస్తున్న చిల్లర రాజకీయాలను ప్రజలందరూ గమనిస్తున్నారు. ఈ అద్భుత విజయం క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించిన కూటమి కార్యకర్తల కష్టానికి దక్కిన ఫలితం. పార్టీల జెండాలు మోసి పోరాడిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు, సెల్యూట్. అలాగే గెలుపొందిన అభ్యర్థులందరికీ నా ప్రత్యేక శుభాకాంక్షలు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన, సామాజిక న్యాయానికి ప్రజలు ఓటు ద్వారా జై కొట్టారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల వల్ల రోజురోజుకీ ప్రజల్లో ఆదరణ, విశ్వాసం మరింత పెరుగుతున్నాయి. ఇంతటి ఘన విజయాన్ని కట్టబెట్టడం ద్వారా మాపై ప్రజలు ఉంచిన బాధ్యత మరింత పెరిగింది. ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాం. ఈ అఖండ విజయానికి కారణం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన, సామాజిక న్యాయం.

జగన్ విధ్వంసానికి ఓటుతో ప్రజలు సమాధానం చెప్పారు

• కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాభూమి ప్రతినిధి, మంగళగిరి:

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సాధించిన ఘన విజయంపై కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అందించిన స్వచ్ఛమైన సేవ, సంక్షేమం, అభివృద్ధే ఈ విజయానికి బలమైన పునాది అని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి, మద్దతుకు ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని పేర్కొన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈరోజు వెలువడిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వంపై ప్రజలకున్న అచంచలమైన విశ్వాసానికి ప్రతీక. ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాలన్న స్పష్టమైన అభివృద్ధి ప్రణాళిక, చిత్తశుద్ధితో కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ కలసికట్టుగా చేస్తున్న నిరంతర కృషికి ప్రజలిచ్చిన అద్భుతమైన ఆశీర్వాదం ఇది. కూటమి ప్రభుత్వంలో ఆకలితో ఏ ఒక్క పేదవాడూ పస్తులుండకూడదని తిరిగి ప్రారంభించిన అన్న క్యాంటీన్లు.. గతంలో ధ్వంసమైపోయిన రహదారులను యుద్ధప్రాతిపదికన బాగుచేసి గుంతలు పూడ్చిన విధానం.. దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధులు, వికలాంగులకు గౌరవప్రదంగా ,000,6000 పెన్షన్ అందిస్తూ ఇచ్చిన కొండంత భరోసా..

పిల్లల చదువుల కోసం భారం కాకూడదని తీసుకొచ్చిన 'తల్లికి వందనం'.. పేదింటి మహిళల కష్టాలను తీరుస్తూ ఉచిత సిలిండర్లు అందిస్తున్న 'దీపం పథకం'.. అన్నదాతను ఆదుకోవడానికి సమయానికి పెట్టుబడి సాయం అందించే 'అన్నదాత సుఖీభవ'.. గత రెండున్నర ఏళ్ల కాలంలోనే సుమారు ?1,50,000 కోట్ల సంక్షేమాన్ని నేరుగా ప్రజలకు అందించి ప్రభుత్వం ప్రతి ఇంటా నిలిచింది. సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు చేపట్టిన భారీ పనులు ప్రజల కళ్లముందే కనిపిస్తున్నాయి. అమరావతిని ఏకైక రాజధానిగా ప్రపంచస్థాయిలో నిర్మిస్తున్న తీరు, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్న వేగం, లక్షలాది నిరుద్యోగ యువత కలలను నిజం చేస్తూ చేపట్టిన మెగా డీఎస్సీ.. ప్రజల్లో కొండంత ఆశలు నింపాయి. అదేవిధంగా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా.. ఉత్తరాంధ్ర ప్రజల కలలకు రెక్కలు తొడుగుతూ, కోస్తా తీరప్రాంత అభివృద్ధికి కొత్త బాటలు వేస్తూ, 'రాయలసీమ రైజింగ్' పేరుతో వెనుకబడిన ప్రాంతాలకు పారిశ్రామిక జవజీవాలు అందిస్తున్నాం. యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ గారు అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రానికి తెస్తున్న భారీ పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగాల కల్పన యువతకు పెద్ద భరోసాగా నిలిచాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 'డబుల్ ఇంజిన్' సమన్వయం, నాయకుల సమిష్టి బాధ్యత, అన్నిటికీ మించి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న తీరే ఈ చారిత్రాత్మక విజయానికి కారణం. కూటమి ప్రభుత్వంపై సంపూర్ణ విశ్వాసంతో ఇంతటి భారీ విజయాన్ని అందించిన ప్రతి ఒక్క ఓటరు మహాశయుడికి, క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలకు, నాయకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

అరాచక పాలనకు, ప్రజాస్వామ్య పాలనకు తేడా ఇదే

గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు, నేటి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో జరిగిన ఎన్నికలకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. నాటి బెదిరింపులు, అక్రమాల పాలనను తిరస్కరించి, చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన పాలనకు ప్రజలు 90 శాతానికి పైగా స్థానాల్లో అఖండ విజయాన్ని కట్టబెట్టారని ఆయన పేర్కొన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన దాదాపు ఏడాదిన్నర కాలంలోనే వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాలున్న విద్యాసంస్థలకు

బుధ, గురువారాల్లో సెలవు

• పోలింగ్ రోజున ఉద్యోగులు, కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించిన కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాభూమి ప్రతినిధి, ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలో సాధారణ మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వెట్రిసెల్వి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాలుగా వినియోగిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు, ఇతర భవనాలకు బుధ, గురువారాల్లో స్థానిక సెలవు ప్రకటించారు. గురువారం పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు సెలవు వర్తిస్తుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, దుకాణాలు, వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ రోజైన గురువారం వేతనంతో కూడిన సెలవు కల్పించాలని ఆదేశించారు. భారీ వర్షాలు, ఎన్నికల విధులకు పాఠశాల బస్సుల వినియోగం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు బుధ, గురువారాల్లో సెలవు ప్రకటించారు. ఈ ఆదేశాలను ఉద్యోగులు, సంస్థల యాజమాన్యాలు పాటిస్తూ ఎన్నికల నిర్వహణకు సహకరించాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

అన్నదేవరపేటలో కూటమి అభ్యర్థి జోరుగా ప్రచారం



ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి: స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో తాళ్లపూడి మండలం అన్నదేవరపేటలో కూటమి నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జనసేన పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి చెవ్వూరి రాము నాయకులతో కలిసి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో జనసేన కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి టీవీ రామారావు, టీడీపీ నాయకులు అల్లూరి విక్రమాదిత్య, కోటారు వెంకట్రావు, యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర, గణపతి, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నాడు ఈవీఎంలను తప్పుబట్టావు

• నేడు బ్యాలెట్‌నూ తప్పుబడతావా జగన్?

• కూటమి 2024 ఎన్నికల్లో 93% విజయం, నేడు స్థానిక ఎన్నికల్లో 100% విజయాన్ని సాధించాం

• 2019లో 151 సీట్లు గెలిచినప్పుడు లేని సందేహాలు.. 2024లో కూటమి గెలవగానే ఎందుకొచ్చాయి?

• ఎన్నికలను హైజాక్ చేశారంటున్న జగన్.. నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు చేసిన విమర్శలకు ఆధారాలు చూపాలి!

• పులివెందుల ఫలితాలపై ఏం చెబుతావు జగన్?

• చొక్కా మడతపెట్టి ఇచ్చే సంకేతాలేంటి?.. మాజీ ముఖ్యమంత్రి హోదాలో బాధ్యతాయుతంగా వ్యవహరించవా?

• మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

నాడు ఈవీఎంలపై నిందలు వేసి బ్యాలెట్ విధానాన్ని కోరిన జగన్ మోహన్ రెడ్డి, నేడు బ్యాలెట్ పద్ధతిలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి విజయం సాధించడంతో ఎన్నికల నిర్వహణను తప్పుబట్టడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం 93% విజయాన్ని నమోదు చేస్తే, నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% విజయం సాధించడం జగన్‌కు మింగుడుపడటం లేదని, అందుకనే సిగ్గులేకుండా కూటమి ప్రభుత్వంపై దిగజారుడు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. 2019లో వైసీపీ 151 అసెంబ్లీ స్థానాలు గెలిచినప్పుడు ఈవీఎంలపై రాని అనుమానాలు, 2024లో కూటమి 164 స్థానాలు గెలవగానే ఎందుకు వచ్చాయని నిలదీశారు. ఈవీఎంలపై సందేహాలు వ్యక్తం చేసిన జగన్, ఇప్పుడు బ్యాలెట్ ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయంటూ ఎన్నికల సంఘం, పోలీసులపై నిందలు వేస్తున్నారని విమర్శించారు. ఓటమికి కారణాలు విశ్లేషించుకోకుండా ఎన్నికల వ్యవస్థలను తప్పుబట్టడం మానుకోవాలని హితవు పలికారు. నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ఎన్నికలను హైజాక్ చేశారంటున్న జగన్, తన వ్యాఖ్యలకు ఆధారాలు బయటపెట్టాలని మంత్రి సవాల్ చేశారు. నామినేషన్లను ఎవరు అడ్డుకున్నారు? పోలింగ్ ఏజెంట్లను ఎక్కడ బయటకు పంపించారు? ఓటింగ్ శాతాన్ని ఏ కేంద్రంలో మార్చారు? కౌంటింగ్‌లో ఎక్కడ అక్రమాలు జరిగాయి? అంటూ సూటిగా ప్రశ్నించారు. నిర్దిష్ట ఆధారాలుంటే ఎన్నికల సంఘానికి సమర్పించి విచారణ కోరాలని, ఆధారాలు లేకుండా వ్యవస్థలపై విమర్శలు చేయడం సరికాదన్నారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలోనూ కూటమి విజయం సాధించడంపై మంత్రి స్పందిస్తూ, ఈ ఫలితాలు జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయని వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రిగా ఉండి చొక్కా మడతపెట్టి 'ఎవరొస్తారో రండి' అంటూ మాట్లాడటం ద్వారా ప్రజలకు ఏం సంకేతాలు ఇచ్చారని ప్రశ్నించారు. రాజకీయాల్లో రౌడీయిజం, బెదిరింపులు, ప్రత్యర్థులపై దాడులకు తావులేదని, అధికారులు, పోలీసులు, ఎన్నికల సంఘాన్ని గౌరవించడం ప్రతి నాయకుడి బాధ్యతని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజాసేవ, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల్లో ఆదరణ లభిస్తోందని మంత్రి పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలు, ప్రజాసమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జగన్ ఇకనైనా తన రాజకీయ వైఖరి మార్చుకుని ప్రజల సంక్షేమంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజల విశ్వాసం పొందాలంటే బెదిరింపులు కాదని, బాధ్యతాయుతమైన రాజకీయాలు అవసరమని స్పష్టం చేశారు.

ప్రజాభూమి

జనరల్ 14

బుధవారం 4 నవంబర్ 2026



జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తం

- ప్రజలు భయాందోళనలకు గురికావద్దు: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ
- కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ నిరంతర పర్యవేక్షణ
- పూర్తిగా అదుపులోనే బుడమేరు ప్రవాహం.. సోషల్ మీడియా పుకార్లను నమ్మవద్దు
- కొండచరియలు విరిగిపడే ప్రాంతాల ప్రజల సురక్షిత తరలింపు
- అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్ నెంబర్: 91549 70454

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

మురసు తుపాను ప్రభావంతో జిల్లాలో కురుస్తున్న వర్షాలు, వరద పరిస్థితులపై జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రం నుండి గత రెండు రోజులుగా నిరంతరాయంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ క్షేత్రస్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రజల రక్షణే ప్రథమ ప్రాధాన్యతగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. బుడమేరు వద్ద పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని, నీటి ప్రవాహం సాధారణంగానే సాగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. బుడమేరు విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సోషల్ మీడియాలో వచ్చే అసత్య, భయాందోళనకర వార్తలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే జిల్లా యంత్రాంగమే అధికారికంగా ముందుగా తెలియజేస్తుందని తెలిపారు. విజయవాడ నగరంలోని కొండచరియలు (ల్యాండ్‌స్లైడ్స్) విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల ప్రజలను ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించారు. కొండ ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల ప్రజలు ఇళ్లను ఖాళీ చేయాల్సిన అవసరం లేదు. కాన్పు తేదీలు దగ్గరపడిన గర్భిణులు, వృద్ధుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, వారిని ముందుజాగ్రత్తగా తరలించాలని సెక్టార్ అధికారులను ఆదేశించారు. ఎగువ ప్రాంతాలైన విస్సన్నపేట తదితర ప్రాంతాల నుంచి వచ్చే వరద ప్రవాహంపై, క్లౌడ్‌బరస్ట్ ముప్పు ఉన్న మండలాల్లో ప్రత్యేక నిఘా ఉంచారు. ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో బాధితులకు అవసరమైన తాగునీరు, పౌష్టికాహారం, నిరంతర విద్యుత్, పారిశుద్ధ్య ఏర్పాట్లను పక్కాగా సిద్ధం చేశారు. పూర్తిస్థాయి మందులతో అందుబాటులో ఉన్నాయి. నగరంలో రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా పారిశుధ్య బృందాలు నిరంతరం చర్యలు చేపడుతున్నాయి. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జిల్లాలో ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆందోళనకర పరిస్థితులు లేవు. విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాలలు, కళాశాలలకు ముందుజాగ్రత్తగా సెలవు ప్రకటించారు. ప్రజలకు విజ్ఞప్తి అత్యవసర హెల్ప్‌లైన్ ప్రజలు అనవసరంగా రోడ్లపైకి రావద్దని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కలెక్టర్ సూచించారు. అనధికారిక, ధృవీకరించని వార్తలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయవద్దు. జిల్లా యంత్రాంగం విడుదల చేసే సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలి. అత్యవసర సహాయం లేదా సమాచారం కోసం జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 91549 70454 ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

పోలింగ్‌కు సిద్ధమైన తాళ్లపూడి పటిష్ట ఏర్పాట్లు

- 54 పోలింగ్ కేంద్రాలు..
- 389 మంది సిబ్బంది నియామకం



ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

తాళ్లపూడి మండలంలో ఈ నెల 5న జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి జయ వరలక్ష్మి తెలిపారు. పోలింగ్ సామగ్రి పంపిణీకి వేగేశ్వరపురం హైస్కూల్‌లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మండలాన్ని ఎనిమిది రూట్లు, రెండు జోన్లుగా విభజించారు. మొదటి జోన్‌కు వ్యవసాయ అధికారి రుచిత, రెండో జోన్‌కు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనిల్‌ను నియమించారు. మండలంలో 54 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, మొత్తం 389 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో ఒక పోలింగ్ అధికారి, ఏపీవో, నలుగురు ఓపీవోలు విధులు నిర్వహించనున్నారు. మండలంలోని 15 ఎంపీటీసీ స్థానాలకు గాను తాడిపూడి స్థానం ఏకగ్రీవం కాగా, మిగిలిన 14 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 41,882 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సులను కొవ్వూరులోని దీప్తి స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించనున్నారు. ఈ నెల 7న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆర్వో తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రచారాన్ని 3వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు ముగించాలని, ఎన్నికల సంఘం ఆదేశాలు, పోలీసు నిబంధనలు పాటించాలని అభ్యర్థులకు సూచించారు.

అరగంటలోనే ఎన్ఆర్ఐల పోగొట్టుకున్న బ్యాగ్ గుర్తింపు.. సురక్షితంగా అప్పగింత

- విజయవాడ పోలీసుల వేగవంతమైన స్పందనకు అమెరికన్ల ప్రశంసలు
- కమాండ్ కంట్రోల్ సిబ్బంది ప్రతిభకు సీపీ అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ప్రజల రక్షణకు, అత్యవసర సహాయానికి ఎప్పుడూ ముందుంటారనే తమ నిబద్ధతను మరోసారి నిరూపించారు. ఈ క్రమంలో ఈ రోజు ఉదయం లెమన్ ట్రీ హోటల్ వద్ద నలుగురు అమెరికన్ సిటిజన్లు టాక్సీ ఎక్కి నక్కల రోడ్డులో దిగే సమయంలో వారి ముఖ్యమైన సామాగ్రి ఉన్న బ్యాగును మర్చిపోయారు. ఆ బ్యాగులో వారికి సంబంధించిన నాలుగు వీసాలు, నాలుగు పాస్‌పోర్ట్‌లతో పాటు, ఇటీవల వివాహం చేసుకున్న నూతన దంపతులు మైఖేల్ జాన్సన్ మరియు ప్రత్యూష దంపతులకు వివాహ బహుమతిగా వచ్చిన బంగారు ఆభరణాలు, కొంత నగదు, పెళ్లి కానుకలు ఉన్నాయి. మరియు వారు అమెరికా ప్రయాణించాలి. ఈ సమయంలో వెంటనే వారు పోలీస్ వారిని సంప్రదించినారు. వెంటనే నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్పెక్టర్ ఎం.వి.దుర్గారావు వారి సిబ్బందితో కలిసి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వారు ఎక్కిన కారుని గుర్తించి ఆ కారు డ్రైవర్‌తో చాకచక్యంగా మాట్లాడి వెనక్కి రప్పించి, బ్యాగును సురక్షితంగా స్వాధీనం చేసుకుని అందులో ఉన్న పాస్‌పోర్ట్‌లు, వీసాలు, గోల్డ్ ఆర్నమెంట్స్, క్యాష్ మరియు ఇతర కానుకలను ఎలాంటి నష్టం జరగకుండా (ఇంటాక్ట్‌గా) నూతన దంపతులకు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా అమెరికన్ సిటిజన్లు విజయవాడ పోలీసులు ఇంత స్పీడ్‌గా తమ సమస్యను సినిమా స్టైల్‌లో పరిష్కరించిన తీరును ప్రత్యేకంగా అభినందించారు. అమెరికా పోలీసులు కూడా ఇంత స్పీడ్ గా స్పందించరని విజయవాడ సిటీ పోలీసుల పనితీరును, వేగవంతమైన స్పందనను కొనియాడారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అతి తక్కువ వ్యవధిలో చాకచక్యంగా అమెరికన్ సిటిజన్లు పోగొట్టుకున్న బ్యాగ్ ను వారి విలువైన వస్తువులను వారికి సురక్షితంగా అందించిన ఇన్స్పెక్టర్ ఎం.వి.దుర్గారావుని వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించినారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు పకడ్బందీగా

- డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల్లో సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి
- వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం



ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియ ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సజావుగా జరిగేలా ప్రతి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇండోర్ సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. వీలైనంత వరకు పాఠశాలల్లోని తరగతి గదులను వినియోగించుకుంటూ, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ప్రత్యేకంగా ఒక్కో తరగతి గదిని కేటాయించాలని సూచించారు. దీనివల్ల పోలింగ్ సామగ్రి పంపిణీలో స్పష్టత, క్రమబద్ధత ఉంటుందని పేర్కొన్నారు.

మండలాల వారీగా సెక్టోరియల్ అధికారుల నియామకం

ప్రతి మండల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను కొన్ని సెక్టోరియల్ అధికారులుగా విభజించి, ప్రతి సెక్టోరియల్ అధికారికి ఈఓఆర్డీలు, డిప్యూటీ ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులు, ఎంఈఓలు, మండల ఇంజినీరింగ్ అధికారులకు అప్పగించాలని సూచించారు. సంబంధిత అధికారులు తమకు కేటాయించిన సెక్టోరియల్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

పోలింగ్ సిబ్బందికి ఆహారం, రవాణా సౌకర్యాలు

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో భోజన ఏర్పాట్ల కోసం ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, తద్వారా సిబ్బంది వేచి ఉండే సమయాన్ని తగ్గించి త్వరితగతిన భోజన సదుపాయం కల్పించాలన్నారు. వర్ష సూచనలను దృష్టిలో ఉంచుకుని బస్సులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు అత్యంత సమీపంలోకి వచ్చేలా రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

రిసెప్షన్ కేంద్రాల్లోనూ పటిష్ట ఏర్పాట్లు

పోలింగ్ అనంతరం ఎన్నికల సామగ్రితో తిరిగి వచ్చే సిబ్బందికి రిసెప్షన్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ సామగ్రిని జాబితా ప్రకారం అప్పగించే విధంగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, సామగ్రి స్వీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి సిబ్బందిని త్వరగా పంపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారికి సరిపడా భోజనం, టీ, స్నాక్స్ అందుబాటులో ఉంచాలన్నారు.

ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాట్లు

ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ రోజున వెబ్‌కాస్టింగ్ నిర్వహణ బాధ్యత ఎంపీడీవోలకు అప్పగించిన నేపథ్యంలో, ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు తప్పనిసరిగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకోసం ఇంజినీరింగ్ విద్యార్థులను ముందుగానే గుర్తించి, వారికి అవసరమైన ల్యాప్‌టాప్‌లను సమకూర్చాలన్నారు. జిల్లా స్థాయి నుంచి అందించే వెబ్‌కెమెరాలను వినియోగించి వెబ్‌కాస్టింగ్ నిర్వహించేలా వారికి తగిన సూచనలు, శిక్షణ ఇవ్వాలని తెలిపారు. వెబ్‌కాస్టింగ్‌కు సంబంధించిన రికార్డింగ్‌ను పెన్‌డ్రైవ్‌లో భద్రపరిచి, తిరిగి రిటర్నింగ్ అధికారికి అందించే విధంగా స్పష్టమైన విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు.


వర్ష సూచనల నేపథ్యంలో ముందస్తు తనిఖీలు

ప్రస్తుతం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో జరుగుతున్న ఏర్పాట్లను వర్ష సూచనల నేపథ్యంలో అధికారులు ముందుగానే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. వర్షపు నీరు చేరకుండా, పోలింగ్ సామగ్రి తడవకుండా, సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని కేంద్రాల్లో ఏర్పాట్లను ముందస్తుగా సమీక్షించి, ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు, ఆర్వోలు, ఏఆర్వోలు, మండల స్థాయి అధికారులు, డీఎల్‌డీవోలు, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

మురుసు తుఫాన్ ప్రభావం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కొండ ప్రాంతాల ప్రజలు, పశువుల కాపరులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి
- సాయంత్రం 4.30 గంటల వరకు 39.6 మి.మీ. వర్షపాతం నమోదు
- తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి






మురుసు తుఫాన్ ప్రభావంతో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో ఆగిరిపల్లి మండలం లో జనజీవనం స్తంభించింది. నిత్యం వాహనాలు, ప్రజల రాకపోకలతో రద్దీగా ఉండే ఆగిరిపల్లి ప్రధాన రహదారులు వర్షం కారణంగా నిర్మానుష్యంగా మారాయి. మంగళ వారం ఉదయం నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు మండలంలో 39.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో నివసించే వారు, పశువుల కాపరులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి ప్రవహించే ప్రమాదం ఉన్నందున వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని హెచ్చరించారు. పశువులను మేత కోసం బయటకు తీసుకెళ్లకుండా, వాగులు, వంకల సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సమయంలో ఎత్తైన చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఆశ్రయం పొంద రాదని, బహిరంగ ప్రదేశాలకు దూరంగా సురక్షిత ప్రాం తాల్లో ఉండాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ రెవెన్యూ అధికారుల సూచనలు పాటించాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తహసీల్దార్ కోరారు.

జగన్ కంచుకోటను బద్దలు కొట్టిన బీటెక్ రవి

- పులివెందుల రాజకీయ చరిత్ర తిరగరాత
- దశాబ్దాల వైఎస్ కుటుంబ ఆధిపత్యానికి సవాల్.. మున్సిపాలిటీలో టీడీపీ విజయంతో సరికొత్త రాజకీయ శకం

ప్రజాభూమి, పులివెందుల



1978 నుంచి పులివెందుల రాజకీయాల్లో వైఎస్ కుటుంబ ఆధిపత్యం కొనసాగుతూ వచ్చింది. వార్డు మెంబర్ స్థాయి నుంచి ఎమ్మెల్యే, ఎంపీ, ముఖ్యమంత్రి పదవుల వరకు వైఎస్ కుటుంబ రాజకీయ ప్రస్థానం సాగింది. వైఎస్సార్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా, జగన్ ముఖ్యమంత్రిగా పులివెందుల రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. స్థానిక సంస్థల పదవుల నుంచి రాష్ట్ర స్థాయి రాజకీయాల వరకు వైఎస్ కుటుంబ ప్రభావం కొనసాగింది.అలాంటి రాజకీయ కంచుకోటలో ఇప్పుడు సరికొత్త రాజకీయ అధ్యాయం ప్రారంభమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో.. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ పులివెందుల రాజకీయాల్లో చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. పులివెందుల మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం ఈ రాజకీయ పరిణామాల్లో అత్యంత కీలక ఘట్టంగా నిలిచింది. దశాబ్దాలుగా వైఎస్ కుటుంబానికి కంచుకోటగా పేరొందిన పులివెందుల లో మున్సిపల్ స్థాయిలో టీడీపీ జెండా ఎగరడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పులివెందులలో ఎన్నడూ లేని విధంగా స్థానిక సంస్థల పదవులు కూటమి ఖాతాలో చేరడం రాజకీయంగా అత్యంత కీలక పరిణామం. మున్సిపాలిటీలో టీడీపీ విజయం, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సాధించిన విజయాలు పులివెందుల రాజకీయ సమీకరణాలను మార్చే సంకేతాలుగా నిలిచాయి.వైఎస్ కుటుంబ ఆధిపత్యం కొనసాగిన ప్రాంతాల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికవడం, పులివెందుల మున్సిపాలిటీలో టీడీపీ విజయం సాధించడం తెలుగుదేశం పార్టీకి కొత్త బలాన్ని చేకూర్చాయి.ఈ పరిణామాల వెనుక పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి నాయకత్వం, పార్టీ శ్రేణుల సమన్వయం, కూటమి నేతల ఐక్యత కీలకంగా నిలిచాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనా దిశానిర్దేశం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ రాజకీయ మార్గదర్శకత్వంతో పులివెందులలో కూటమి తన బలాన్ని చాటుకుంది.వైఎస్ కుటుంబానికి రాజకీయంగా తిరుగులేని ఆధిపత్యం ఉన్న పులివెందులలో తెలుగుదేశం పార్టీకి ఇంతటి స్థాయిలో స్థానిక సంస్థల పదవులు దక్కడం సాధారణ విషయం కాదు. ముఖ్యంగా పులివెందుల మున్సిపాలిటీలో టీడీపీ విజయం సాధించడం రాజకీయంగా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఇది కేవలం స్థానిక సంస్థల విజయం మాత్రమే కాదు.. దశాబ్దాల రాజకీయ ఆధిపత్యానికి సవాల్ విసిరిన కూటమి రాజకీయ బలానికి నిదర్శనం. బీటెక్ రవి నాయకత్వ పటిమకు, టీడీపీ శ్రేణుల కష్టానికి ప్రతిఫలంగా ఈ విజయాలు నిలుస్తున్నాయి. ఒకప్పుడు వైఎస్ కుటుంబం కనుసన్నల్లోనే సాగిన స్థానిక రాజకీయాల్లో ఇప్పుడు కూటమి తనదైన ముద్ర వేస్తోంది. పులివెందుల మున్సిపాలిటీలో టీడీపీ విజయం, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సాధించిన విజయాలు పులివెందుల రాజకీయాల్లో మారుతున్న పరిస్థితులకు అద్దం పడుతున్నాయి.